




www.voodayam.com

Estd :1999

# వుదయం

శుక్రవారం, నవంబర్ 14 , 2025 | గుంటూరు | సంపుటి : 12 | సంచిక : 271 | వెల : రూ. 3.00 | పేజీలు : 12

VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal







## యువత వచ్చిన అవకాశాలను
# అందిపుచ్చుకోవాలి

- ఏపీ, దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి
- ఆంధ్రప్రదేశ్ ను కాలిఫోర్నియా ఆఫ్ ఈస్ట్ గా తీర్చిదిద్దుతాం
- యువత భాగస్వామ్యంతోనే భారతదేశం నెం.1 ఎకానమీగా రూపుదిద్దుకుంటుంది
- విశాఖపట్నానికి యువతే బ్రాండ్ అంబాసిడర్లు
- ఐటీ కంపెనీలకు భూమి పూజ అనంతరం ఉద్యోగులతో మంత్రి నారా లోకేష్



విశాఖపట్నం ,నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): ప్రపంచం మొత్తం ఏపీ వైపు చూస్తోందని.. వచ్చిన అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. విశాఖపట్నం ఐటీ హిల్స్ లో పలు ఐటీ కంపెనీలకు భూమి పూజ అనంతరం అక్కడి ఐటీ ఉద్యోగులతో లోకేష్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి లోకేష్ ప్రసంగిస్తూ.. అందరూ విశాఖ వైపు చూస్తున్నారు. వచ్చిన అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలి. ఏపీ, ఇండియా గర్వపడే విధంగా చేయాలి. ఏపీని కాల్నిఫోర్నియా ఆఫ్ ఈస్ట్ గా తీర్చిదిద్దుతాం. ఈ ప్రయాణంలో మీరందరూ భాగస్వామ్యం కావాలి. హైదరాబాద్ ఈ స్థాయికి రావడానికి 35 ఏళ్ల సమయం పడితే విశాఖ అభివృద్ధికి పదేళ్లు చాలు. మేం అందరం చాలా కష్టపడుతున్నాం. చాలా మంది రాజకీయ నాయకులకు ఒక్క అవకాశమే వస్తుంది. మాకు విశాఖ, అమరావతిని అభివృద్ధి చేసేందుకు రెండు అవకాశాలు లభించాయి. మున్ముందు విశాఖకు అనేక కంపెనీలు తరలివస్తాయి.

**యువత భాగస్వామ్యంతోనే భారతదేశం నెం.1 ఎకానమీగా రూపుదిద్దుకుంటుంది**యువత రాష్ట్రంతో పాటు దేశం గర్వపడే విధంగా చేయాలి. ప్రపంచం వికసిత్ భారత్ కోసం పీఎం నరేంద్ర మోదీ గారు విశేషంగా కృషిచేస్తున్నారు. మోదీ గారి నేతృత్వంలో ప్రపంచంలో ఇండియా నెం.1 ఎకానమీగా రూపుదిద్దుకుంటుంది. దానికి కారణం మీ లాంటి యువతే. విశాఖను ఐటీ కేంద్రగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోంది. వచ్చే పదిహేనేళ్లు మనవే. మన లక్ష్యాన్ని సాధించాలంటే, మనం నమ్ముతున్న అభివృద్ధిని నిజం చేయాలంటే, భారతదేశం నెం.1 ఎకానమీగా ఎదగాలంటే మనలో ప్రతి ఒక్కరికీ ఆ కసి ఉండాలి. ప్రతి ఒక్కరం ఎంతో కష్టపడి పనిచేయాలి. ఆంధ్రప్రదేశ్ కు, భారతదేశానికి గర్వకారణంగా నిలవాలి. అందరూ విశాఖపట్నం బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలి. మీలో ప్రతి ఒక్కరూ మీ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించాలి. ఇక్కడికి వచ్చే తెలుగు ప్రజలు, భారతీయులు.... ఈ అద్భుతమైన కొత్త కంపెనీల్లో పనిచేయబోతున్న వారందరినీ ఆత్మీయంగా స్వాగతించాలి. విశాఖపట్నం పరిశుభ్రంగా, పచ్చగా ఉండాలి. మన నగరం దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా నిలవాలి. దానికోసం మన వంతు కృషి చేయాలన్నారు.




## సీఎం చంద్రబాబు సమక్షంలో..
## ఏపీ-సింగపూర్ మధ్య కీలక ఒప్పందాలు

విశాఖపట్నం ,నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): సీఐఐ భాగస్వామ్య సదస్సు లో ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ హోంశాఖ మంత్రి షణ్ముగం సమక్షంలో ఏపీ, సింగపూర్ ప్రభుత్వాల మధ్య ఒప్పందం జరిగింది. అర్బన్ గవర్నెన్స్, రియల్ టైమ్, డిజిటల్ గవర్నెన్స్ ట్రాన్స్ఫర్మేషన్, సుస్థిరాభివృద్ధి అంశాలపై సింగపూర్ విదేశీ వ్యవహారాలు, ట్రేడ్ ఇండస్ట్రీ మంత్రి గాన్ సో హాంగ్- మంత్రి నారా లోకేశ్ ఎంఓయూలు మార్చుకున్నారు.విజయవాడ- సింగపూర్ మధ్య విమాన సర్వీసు నడపాలని సమావేశంలో నిర్ణయించారు. మధ్యలో కొన్ని సమస్యలు ఏర్పడినా సింగపూర్తో కలిసి మళ్లీ రాష్ట్ర పునర్నిర్మాణం ప్రారంభించామని చంద్రబాబు తెలిపారు. సింగపూర్ కంపెనీల ఇన్నోవేటివ్ ప్రాజెక్టులకు ఏపీ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. సింగపూర్- ఏపీ మధ్య బలమైన బంధం ఉందని ఆ దేశ హోం మంత్రి షణ్ముగం తెలిపారు. అభివృద్ధిలో పరస్పర భాగస్వామ్యం అత్యంత కీలకమన్నారు. ఏపీ -సింగపూర్ మధ్య కుదిరిన ఎంఓయూ ఓ అద్భుతమైన ప్రయాణానికి నాందిగా లోకేశ్ అభివర్ణించారు. విజయవాడ- సింగపూర్ మధ్య వారంలో 3 రోజుల పాటు విమాన సర్వీసులు నడుస్తాయని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటించారు.

# బీహార్‌లో మళ్లీ ఎన్డీయే


- ♦ ఫలించని మహాగట్ బంధన్ వ్యూహాలు
- ♦ ఎన్డీయే 133 స్థానాలు, ఎంజీబీ 34 చోట్ల విజయం



బిహార్ : అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి విజయదుందుభి మోగించింది. భారీ విజయం దక్కించుకుంది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను మించి అధికార కూటమి హవా చూపించగా విపక్ష కూటమి మహాగఠ్‌బంధన్ చతికిలపడిపోయింది. చివరకు మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ ఇద్దరు కుమారులు కూడా వెనుకబడ్డారు. ఫలితాల సరళి ప్రకారం.. ఎన్డీయే 133 స్థానాల్లో ఆధిక్యంలో నిలవగా, 66 చోట్ల విజయం దక్కించుకుంది. విపక్ష మహాగఠ్‌బంధన్ 34 నియోజకవర్గాల్లో ముందంజలో ఉండి, 5 స్థానాల్లో గెలిచింది. కాంగ్రెస్ ఒక స్థానంలో ఖాతా తెరిచింది. 1951 తర్వాత రాష్ట్ర చరిత్రలోనే ఈసారి అత్యధికంగా దాదాపు 67.13 శాతం పోలింగ్ నమోదైంది. అదే రికార్డు ఎన్డీయే కూటమి సొంతమైంది. గత ఎన్నికల్లో మహాగట్ బంధన్ 110 స్థానాల్లో విజయం సాధించగా.. ప్రస్తుతం 30కి దగ్గరే ఆగిపోయింది. ఇక ఎన్నికల వ్యూహకర్త, జన్‌సురాజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిశోర్ ఈ ఎన్నికల్లో 'ఎక్స్' ఫ్యాక్టర్‌గా మారతారని అంచనాలు ఉండగా.. తాజా ఫలితాల్లో ఏమాత్రం ప్రభావం చూపించలేకపోయారు. కాగా.. విపక్షాల ముఖ్యమంత్రి అభ్యర్థి, ఆర్జేడీ నేత తేజస్వీయాదవ్ రాఘోపూర్ నుంచి పోటీలో ఉన్నారు. తొలుత ఆధిక్యంలో కొనసాగిన ఆయన.. ప్రస్తుతం వెనకబడ్డారు.

తమ కుటుంబం కంచుకోట అయిన రాఘోపూర్‌లో ఆయనకు అడ్డు ఉండదని భావించారు. కానీ ఇప్పుడు ఆ అంచనాలు తలకిందులయ్యేలా కనిపిస్తున్నాయి. 2015 నుంచి అక్కడినుంచే పోటీ చేస్తోన్న ఆయనకు ఈసారి భాజపా అభ్యర్థి సతీశ్‌కుమార్ గట్టి పోటీ ఇచ్చారు.

## దేశానికి గేట్‌వేలా
## ఆంధ్రప్రదేశ్ మారుతోంది



అమరావతి ,నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): దేశానికి గేట్‌వేలా ఆంధ్రప్రదేశ్ మారుతోందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పెట్టుబడిదారుల లక్ష్యంగా ఏపీ ఎదుగుతోందని తెలిపారు. వైజాగ్‌లో జరుగుతున్న సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సదస్సుకు చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పాలనపై దేశ ప్రజలకు విశ్వాసం ఉందని.. 2047లోగా భారత్ నంబర్‌వన్ ఎకానమీ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు, వనరులు, సాంకేతికతను సమర్థంగా వాడుకుంటే ఇండియాకు తిరుగు ఉండదని అన్నారు. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసే పరిస్థితి వచ్చిందని తెలిపారు. పేదరికం, అసమానతలు రూపుమాపేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.గ్రీన్ ఎనర్జీ వినియోగం, స్వచ్ఛాంధ్ర దిశగా వేగంగా అడుగులు వేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ఎక్కడికి వెళ్లినా ఐటీలో మనవాళ్లే ముందుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రానికి స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీ, క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ వస్తున్నాయని తెలిపారు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీలో మన రాష్ట్రమే ముందుందని అన్నారు. వైజాగ్‌ను సురక్షితమైన నగరంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేశారు. దేశానికి గేట్ వేలా ఏపీ మారుతోందని తెలిపారు. పెట్టుబడిదారుల లక్ష్యంగా ఏపీ ఎదుగుతోందని.. రాష్ట్రానికి అనేక కంపెనీలు వచ్చి పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. అరకు కాఫీని అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తున్నామని స్పష్టం చేశారు.

# త్వరలో ఏపీలో డ్రోన్ ట్యాక్సీలు

విశాఖపట్నం: ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తీర్చిదిద్దుతున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. త్వరలో రాష్ట్రంలో డ్రోన్ ట్యాక్సీలు అభివృద్ధి చేస్తామన్నారు. డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు కేంద్రం సాయం అందించాలన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస్‌వర్మ, మంత్రులు టీజీ భరత్, జనార్దన్‌రెడ్డి హాజరయ్యారు. ఐటీ భవిష్యత్ అవకాశాలను సీఎం అందిపుచ్చుకున్నారని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కితాబిచ్చారు. డ్రోన్లు, స్పేస్, క్వాంటం, ఏఐలోనూ సీఎం ముందంజలో ఉన్నారని చెప్పారు. దేశంలో తొలిసారి డ్రోన్, స్పేస్ సిటీల ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు."కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాల్లో డ్రోన్ సిటీ నిర్మాణం కాబోతోంది. డ్రోన్ సిటీలో టెస్టింగ్- సర్టిఫికేషన్ సెంటర్లు, 25 వేల మందికి శిక్షణ ఇచ్చేలా వసతులు కల్పిస్తాం. డ్రోన్ సిటీ ఏర్పాటుతో 40 వేలకు పైగా ఉద్యోగావకాశాలు వస్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా 50 సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రాలు ఏర్పాటు చేయబోతున్నాం. సత్యసాయి, తిరుపతి జిల్లాల్లో దేశంలో తొలిసారి స్పేస్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. స్పేస్ సిటీతో అంతరిక్ష రంగంలో పరిశ్రమల భాగస్వామ్యం పెంపే లక్ష్యం. దీని వల్ల పదేళ్లలో రూ.25వేల కోట్ల మేర పెట్టుబడులు వస్తాయి. 35 వేల మందికి ఉపాధి లభిస్తుంది. స్పేస్ పాలసీలో భాగంగా స్పేస్ టెక్ ఫండ్ కింద రూ.100 కోట్లు కేటాయిస్తున్నాం. డ్రోన్, స్పేస్ సిటీలతో భారత వైమానిక- అంతరిక్ష రంగాల్లో కొత్త శకం ఆరంభం కాబోతోంది.



స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల సాధనకు డ్రోన్, స్పేస్ సిటీలు కీలకం. స్పేస్ సిటీకి సంబంధించి బ్లూ స్పేస్,
ఎథర్నల్ ఎక్స్‌ప్లోరేషన్ గిల్డ్, అల్గోబోటిక్స్, సెన్సెల్మేజ్, అకిన్ అనలిటిక్స్ సొల్యూషన్, ఏర్‌స్పేస్ ఇండస్ట్రీస్‌తో ఎంవోయూలు కుదిరాయి" అని గోయల్ పేర్కొన్నారు.

## ఎన్డీయే, మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసం మరోమారు రుజువైంది



అమరావతి ,నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): బిహార్ ఎన్నికల్లో విజయంతో ఎన్డీయే, నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసం మరోమారు రుజువైందని జనసేన అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. భారత దేశ సమగ్రాభివృద్ధి, సుస్థిర పాలన మోదీతోనే సాధ్యమని దేశ ప్రజలు విశ్వసిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇంతటి విజయానికి కారకులైన నరేంద్ర మోదీకి అభినందనలు తెలిపారు. బిహార్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్న నీతీశ్ కుమార్ పట్ల ఆ రాష్ట్ర వాసులకు ఉన్న అభిమానం చెక్కు చెదరలేదన్నారు. బిహార్‌లో విద్య, వైద్య ప్రమాణాలను మెరుగుపరచి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుకువెళ్లారని కితాబిచ్చారు. ఈ విజయానికి కృషి చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా , బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, భాజపా జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాకు అభినందనలు తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఉప ఎన్నికలో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కి శుభాకాంక్షలు చెప్పారు. ఉప ఎన్నికలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

వుదయం



# బాలల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**– ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్**



నెల్లూరు ,నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): బాలల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హేనా సుజన్ పేర్కొన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో డి.కె.డబ్ల్యూ కాలేజీ నుండి కె.వి.ఆర్ పెట్రోల్ బంక్ వరకు బాలలతో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హేనా సుజన్ మాట్లాడుతూ, నవంబర్ 14న నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, వారికి మంచి విద్య, పోషణ, రక్షణ, మానసిక ఆరోగ్యం వంటి అన్ని అంశాల్లో సమగ్ర సహాయం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఆమె చెప్పారు. బాల బాలికలందరూ సురక్షితమైన, ప్రేమతో నిండిన వాతావరణంలో పెరిగేలా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యతగా ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో డి.ఎం.అండ్.హెచ్.ఓ సుజాత, జిల్లా కార్మిక శాఖ అధికారి విజయకుమార్, జిల్లా బాలల సంరక్షణ అధికారి సురేష్, ఏ.హెచ్.టి.యు సిఐ కృష్ణారెడ్డి, డీకే డబ్ల్యూ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణారెడ్డి , నెల్లూరు అర్బన్ సిడిపిఓ అరుణ, డీకే డబ్ల్యూ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు , విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కళ నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి

**–కలెక్టర్ నాగరాణి**




ఆకివీడు ,నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): పేదవాడి సొంత ఇంటి కల నిజం చేసే దిశగా కూటమిప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పీఎంఏవై గృహప్రవేశాలు లో భాగంగా మండలం లోని తాళ్లకోడు 74 ఎకరాల లేఅవుట్ లో గృహప్రవేశాల కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహప్రవేశాలు చేసి వారికి నూతన వస్త్రాలను అందించారు అనంతరం విలేకరులతో ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా జిల్లాలో ఆరువేల ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. వాటిలో ఇప్పటికే 600 పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిందని వాటిని గృహప్రవేశం చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. అనంతరం లబ్దిదారులకు ఇల్లుమంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి. పిచ్చయ్య, డిఈ పి.శివరామరాజు, ఏఈలు కె.నాగేంద్ర, ఎమ్.ఎస్ అభితేజ్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ కె. శ్రీనివాసరావు, కుప్పనపూడి గ్రామ సర్పంచ్ ముత్యాల అనురాధ, ఆకివీడు ఎక్స్ ఏఎంసీ చైర్మన్ మోటుపల్లి ప్రసాద్, ఉండి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ జుత్తుగ నాగరాజు, ఎంపీపీ కటారి జయలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ బొల్లా వెంకట్రావు, కోపల సాయిబాబా,గంధం ఉమా, టిడిపి నాయకులు మద్దిశెట్టి త్రిమూర్తులు, బిజెపి నాయకులు కట్ రెడ్డి ఏడుకొండలు, కూటమి నాయకులు జన్ను గోపిరాజు, బండి కొండ, వెలగపల్లి అప్పులు,, అల్లాడి బాలాజీ శాఖ డిఈ, ఏఈలు, కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం



వి ఆర్ పురం, నవంబర్ 14 వ్రుదయం ప్రతినిధి): వి ఆర్ పురం మండలంలో ఉన్న అబ్దుల్ కలాం స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ యం.డి.సాదత్ మాట్లాడుతూ భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కు పిల్లలు అంటే చాలా ఇష్టం అందుకే ఆయన పుట్టిన రోజుని మనదేశంలో చిల్డ్రన్ డే గా జరుపుకుంటున్నామని వీలు ఉన్నప్పుడల్లా పిల్లలతో గడపడానికి ఆయన ప్రాధాన్యం ఇచ్చేవారని చిన్న పిల్లల కల్మషం లేని మనసు వారి ఆలోచనలు నెహ్రూ గారికి ఎంతో నచ్చేవని అందుకే ఆయనకు పిల్లలతో కలిసి ఉ ండడం అంటే చాలా ఇష్ట పడేవారని ఆయన తన ప్రతీ పుట్టిన రోజుని కూడా పిల్లలతో కలిసి చేసుకునేవారని పిల్లలు అందరూ కూడా జవహర్ లాల్ నెహ్రూ ని "చాచా" అని పిలిచేవారని పిల్లలపై ఆయన ఉ న్న అపారమైన ప్రేమతో ఆయన పుట్టిన రోజును బాలల దినోత్సవంగా ప్రకటించార ని నెహ్రూ "పిల్లలే దేశ భవిష్యత్తు" అన్నారని అందుకే మనం బాగా చదవాలి, మంచి లక్ష్యాలు పెట్టుకోవాలి, సమాజానికి ఉ పయోగపడే పౌరులుగా ఎదగాలని ఈ రోజు కేవలం ఆటలు, వినోదం మాత్రమే కాదు, మన భవిష్యత్తు కోసం సంకల్పం చేయాల్సిన రోజుగా చూడాలని మన కలలు పెద్దగా ఉండాలి, ఈ బాలల దినోత్సవం సందర్భంగా మంచి విద్య, మంచి విలువలు, మంచి ఆచరణతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మాదిరెడ్డి రామలక్ష్మి ,ఉపాధ్యాయులు రమ్య , లహరి, మీనాకుమారి ,అశ్విని, సుధారాణి, దుర్గాభవాని విద్యార్థులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో కావలి ఎమ్మెల్యే కావ్య ఆశీస్సులు



నెల్లూరు, నవంబర్ 14 వ్రుదయం ప్రతినిధి): కావలి టిడిపి సీనియర్ నాయకుడు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ధనలక్ష్మి ల కుమారుడు గౌతమ్ వివాహ మహోత్సవం గురువారం రాత్రి నెల్లూరులోని కస్తూరి దేవి గార్డెన్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. కుటుంబ సభ్యులు, బంధువులు, రాజకీయ నాయకులు, స్నేహితులు, పలువురు ప్రముఖులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ప్రత్యేకంగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. గౌతమ్ దంపతుల దాంపత్య జీవితం ప్రేమ, ఆనందం, పరస్పర అవగాహనతో నిండిపోవాలని, వారి జీవిత ప్రయాణం శుభఫలితాలను అందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి అభినందనలుఎమ్మెల్యే కృష్ణారెడ్డి తెలిపారు. గుత్తికొండ కిషోర్ బాబు సేవామూర్తి, పట్టణ అభివృద్ధి పట్ల ఆయన కృషి ప్రశంసనీయం అని పేర్కొన్నారు. నాయకుల కుటుంబాల సంతోషాల్లో భాగస్వామ్యం అవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

# గోమాంసం ఎక్సపోర్ట్స్ పై సీబీఐ విచారణ చేయించాలి

**–వైసీపీ ఆర్టీఐ రాష్ట్ర కార్యదర్శి బడుగు బాలాజీ**



విశాఖపట్నం ,నవంబర్ 14 వ్రుదయం ప్రతినిధి): విశాఖపట్నం లో ఒక గోడౌన్లో దొరికిన గోమాంసం నిల్వలపై సీబీఐ విచారణ జరిపించాలని వైసీపీ ఆర్టీఐ రాష్ట్ర కార్యదర్శి బడుగు బాలాజీ ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీబీఐ విచారణ చేయించమని కేంద్ర హెూంశాఖకి లేఖరాయాలని కోరారు సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విశాఖపట్నం, తణుకు లో బయటపడిన గోమాంసం ఎక్సపోర్ట్స్ పై స్పందించాలని కోరారు. గోమాంసం ఎక్సపోర్ట్స్ చేస్తున్న నీచులను దుండగులను రాజకీయాలకు పార్టీలకు,మతాలకు అతీతంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



ప్రొద్దుటూరు, నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): స్థానిక గిడ్డంగి వీధిలోని అంగన్వాడీ కేంద్రాలలో శుక్రవారం ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్ వైజర్ లక్షుమ్మ మాట్లాడుతూ అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం అని, అభం శుభం తెలియని ఆ పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులని, అందుకు సూచకంగా ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో బాలల దినోత్సవం జరుపుకుంటారని, అలాగే మనదేశంలోనూ బాలల దినోత్సవం జరుపుకుంటారని వివరించారు. మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14 న బాలల దినోత్సవం జరుపుకుంటామని, భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున ఈ ఉత్సవం జరుగుతుందని, నెహ్రూకు పిలల్లలతో వున్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం జరుపుకుంటారని తెలిపారు. పిల్లలు నెహ్రూను చాచా నెహ్రూ అని ప్రేమగా పిలిచేవారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మ, హనిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సత్వర పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం

**-ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య**



చీరాల నవంబర్ 14( వుదయం ప్రతినిధి): నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను త్వరితగతన పరిష్కరించడమే ప్రజా దర్బార్ ఏర్పాటు లక్ష్యం అని శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుండి స్వయంగా అర్జీలు స్వీకరించిన సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గ ప్రజలందరికీ అందించేందుకు ప్రజా దర్బారు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవాల్సిందిగా ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను సంబంధింత డిపార్ట్మెంట్స్ కు పంపించి త్వరగతిన పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈనాటి ప్రజా దర్బార్ కు మొత్తం 170 అర్జీలలో పెన్షన్కు 45 అర్జీలు, ఇళ్ల స్థలాలు 105 అర్జీలు ఇతర సమస్యలు 20 అర్జీలు రావడం రావడం జరిగింది. ఈనాటి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు, మండల పార్టీ అధ్యక్షులు గంజి పురుషోత్తం, స్థానిక తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలకు చెందిన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పరకామణి చోరీ కేసు ఫిర్యాదుదారు అనుమానాస్పద మృతి

తిరుమల: తిరుమలలో పరకామణికి సంబంధించిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న తితిదే మాజీ ఏవీఎస్వో సతీశ్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని కోమలి రైల్వే ట్రాక్‌పై విగతజీవిగా పడి ఉన్నారు. పరకామణి కేసులో విదేశీ డాలర్లను దొంగతనం చేసిన రవికుమార్‌పై అప్పట్లో ఏవీఎస్వో సతీశ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు న్యాయస్థానంలో హాజరుపరచగా అప్పట్లో రాజకీయ నాయకులు, తితిదే ఉన్నతాధికారులు, పోలీసుల ఒత్తిడితో ఆ కేసును న్యాయస్థానంలో సతీశ్ కుమార్ రాజీ చేసుకున్నారు. దీనిపై కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఈ కేసుపై సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ బృందం ప్రస్తుతం దర్యాప్తు చేస్తోంది. దర్యాప్తు కీలక దశకు చేరుకుంటున్న సమయంలో.. కేసు రాజీ చేసుకున్న సతీశ్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం సృష్టిస్తోంది. సతీశ్‌కుమార్ ప్రస్తుతం గుంతకల్లులో జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆయన స్వస్థలం కర్నూలు జిల్లా పత్తికొండ. హుండీ సొమ్ము లెక్కింపు సమయంలో సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ చోరీ చేస్తుండగా విజిలెన్స్ విభాగంలో పనిచేస్తున్న సతీశ్ పట్టుకున్నారు. 2023 ఏప్రిల్‌లో రవిపై సతీశ్ ఫిర్యాదు చేశారు. 2023 మే 30న రవికుమార్‌పై విజిలెన్స్ అధికారులు ఛార్జ్‌షీట్ ఫైల్ చేశారు. కేసు నుంచి తప్పిస్తే తన ఆస్తులు తితిదేకి ఇస్తానని రవికుమార్ ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనతో అతడి ఆస్తులపై వైకాపా నేతలు కన్నేశారు. ఈ క్రమంలో రవికి చెందిన కొన్ని ఆస్తులు విరాళంగా తీసుకుంటున్నట్లు తితిదే బోర్డు తీర్మానించింది.

# ఈనెల 16 నుండి 26 వరకు అయ్యప్ప స్వామి మండల పూజలు ప్రారంభం



ప్రొద్దుటూరు, నవంబర్ 14, (వుదయం ప్రతినిధి) ప్రొద్దుటూరు స్థానిక పెన్నానది ఒడ్డున వున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం నందు ఈనెల 16 నుండి 26 వరకు అయ్యప్ప స్వామి మండల పూజలు నిర్వహించబడతాయని అయ్యప్ప స్వాములు ప్రొద్దుటూరు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు కొవ్వూరు రమేష్ రెడ్డి కోరారు. శు క్రవారం స్థానిక ఆలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు ఈ విషయమై ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ లక్షార్చన మహెూత్సవం వైభవోపేతంగా నిర్వహించడంతో పాటు దాదాపు 35 వేల మందికి అన్నప్రసాదం అందిస్తామన్నారు. డిసెంబర్ 12న మేళ తాళాలతో స్వామి వారి గ్రామోత్సవం నిర్వహిస్తున్నామని, దీపాలు మోసే మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా నవంబర్ 16 నుండి డిసెంబర్ 26 వరకు మండల పూజలు నిర్వహిస్తున్నామని, ఈ మండల పూజలలో భాగంగా ఉదయం 4 గంటలకు మహా గణపతి హెూమం, 4:30 కి అభిషేకం, 5:30కిసర్వ దర్శనం, తదుపరి అయ్యప్ప మాలధారణ, 7 గంటలకు రథోత్సవం, 8 గంటలకు మహా నైవేద్యం, 9 గంటలకు నవ కలశ స్థాపన, 9:45 కు అభిషేకం, 10 గంటలకు బిక్ష దాతల పూజ, 10:30 గంటలకు విశేషంగా ధర్మశాస్త్ర హెూమం, 12 గంటలకు మహా పూర్ణాహుతి, తదుపరి బిక్షా కార్యక్రమం, సాయంత్రం 4:30 గంటలకు సర్వ దర్శనం, 5 కు మహా పడి పూజ, 6:30 కి రథోత్సవం, 7:45 నుండి బిక్ష దాతల పూజ, 8:15 కు హరివరాసనం, 8:30 కు రాత్రి బిక్షా కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సంఘం సభ్యులు సతీష్, వల్లంకొండు మనోహర్, నాగేంద్ర స్వామి, నవీన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మద్దులూరి



చీరాల నవంబర్ 14( వుదయం ప్రతినిధి): గవినివారిపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రారంభోత్సవ కార్యక్రమానికి శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ముఖ్యఅతిథిగా హాజరైనారు. శు క్రవారం స్థానిక రూరల్ మండలం గవిని వారి పాలెం పంచాయితీ నందు నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ను అధికారుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే ప్రారంభించడం జరిగింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన శాసనసభ్యులకు బ్యాంక్ అధికారులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో రైతులు, పేద ప్రజలకు తక్కువ వడ్డీకి రుణాలు పంపిణీ చేసి వారి అభివృద్ధికి సహకరించాలని బ్యాంక్ అధికారులకు సూచించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో బ్యాంక్ జనరల్ మేనేజర్ భాస్కర రావు, రీజినల్ హెడ్ డీజీఎం ఒంగోలు రవికుమార్, రీజినల్ హెడ్ రామలింగేశ్వర రావు, శ్రీనివాసరావు, రాగాల శ్రీనివాస్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గంజి పురుషోత్తం, గవిని వారి పాలెం తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు నక్కల వెంకటేశ్వర్లు (పండు) మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్ ఎస్ ఆర్ లో అద్భుతమైన ప్రతిభను విద్యార్థులు కనపర్చారు

**– మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్**

**– విద్యార్థుల ప్రజెంటేషన్ సక్కగా ఉంది**

**– ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**



కావలి, నవంబర్ 14 వ్రుదయం ప్రతినిధి): కావలి ఆర్ఎస్సార్ ఇంటర్నేషనల్ స్కూల్లో విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారని, వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను అభినందిస్తూ మాజీ విద్యాశాఖ మంత్రి, కొండేపి నియోజకవర్గం వైసిపి ఇంచార్జీ ఆదిమూలపు సురేష్ కొనియాడారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా ఈ పాఠశాలలో ఎంతో ప్రతిభతో కూడిన వైజ్ఞానిక ఉత్సవ్ 2025 లో పలు అంశాలను విద్యార్థులు ప్రదర్శిస్తూ, వాటిని ఎక్స్ప్లెయిన్ చేయడం మంచి పరిణామం అన్నారు. ఈ పాఠశాలలో ఉన్నత స్థాయి వారి పిల్లలకే కాకుండా, మధ్యతరగతి పిల్లలకు సైతం చదువుకొనుటకు మంచి అనువైన ఫీజులు ఇస్తూ యాజమాన్యం చూపుతున్న చొరవ గొప్పదని, ఆర్ ఎస్ ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ని ఈ సందర్భంగా అభినందించారు. మంచి నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను ఈ ఇంటర్నేషనల్ స్కూల్లో అధ్యాపకులు అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గడచిన 13 సంవత్సరాలుగా ఈ ఆర్ ఎస్ ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మించి అంచలంచలుగా ఎదుగుతూ విద్యార్థులను భవిష్యత్తుకు అనుగుణంగా తీర్చి దిద్దుతున్న యాజమాన్యాన్ని కొనియాడారు. జిల్లా స్థాయిలో విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుకునే వెసులుబాటు పుష్కలంగా కనిపిస్తుందని తెలిపారు. కేంద్రీయ వైజ్ఞానిక ఉత్సవ్ సదస్సును ఈ విధంగా జరపడం అభినందనీయమని ఆయన తెలిపారు. బాలల దినోత్సవ సందర్భంగా ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగిన వైజ్ఞానిక ఉ త్సవ్ 2025 కార్యక్రమంలో మాజీ విద్యాశాఖ మంత్రి వైకాపా కొండేపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదిమూలపు సురేష్, ప్రస్తుత ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం విద్య వైజ్ఞానిక పరిస్థితులను వివరిస్తూ సైన్స్ ఫెయిర్ లో జరిపినటువంటి ఉత్సవ కార్యక్రమాన్ని, సదస్సును గురించి సంతృప్తి వ్యక్తం చేశారు. సందర్భంగా ఆర్ ఎస్ ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ మరో బ్రాంచ్ ని పట్టణంలో ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. మాజీ మంత్రి సురేష్, ప్రస్తుత ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి లను, కావలి మాజీ ఎమ్మెల్యే, ఆర్ఎస్ సార్ ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత, కావలి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను తీర్చిదిద్ది ఆయా రకాల వైజ్ఞానిక ప్రదర్శన ఉత్సవ్ కార్యక్రమాన్ని పిల్లలను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను, ప్రిన్సిపాల్ ను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కుమార్తె రిసెప్షన్ వేడుకలో మంత్రి కందుల దుర్గేష్



రాజమహేంద్రవరం/ నిడదవోలు , నవంబర్ 14 వ్రుదయం ప్రతినిధి): అనకాపల్లి ఎమ్మెల్యే, జనసేన సీనియర్ నాయకులు కొణతాల రామకృష్ణ కుమార్తె రిసెప్షన్ వేడుకకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ హాజరయ్యారు. విజయనగరం జిల్లా భోగాపురంలోని సన్ రే రిసార్ట్ లో జరిగిన రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు లక్ష్మి రమ్య, అనంత్ బాబులను ఆశ్వీరిందించారు. వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న నూతన దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలో భాగంగా పలువురు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు, మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, నాదెండ్ల మనోహర్, జనసేన ఎమ్మెల్యేలను, కూటమి నాయకులను, సీనియర్ రాజకీయ నాయకులు కెవిపి రామచంద్ర రావును మంత్రి కందుల దుర్గేష్ కలిసి మాట్లాడారు.

# అభివృద్ధి ఏమోగానీ మనుషుల మధ్య అంతరాలు పెరిగిపోతున్నాయి.

- మతం రాజకీయాల చుట్టూ తిరుగుతూ ఉండడం బాధాకరం
- కవులు రచయితలు పాలకుల పంచన కాకుండా ప్రజల పక్షాన నిలబడాలి.
- అందెశ్రీ సంస్మరణ సభలో పాల్గొని వక్తలు అభిప్రాయం



తిరుపతి, నవంబర్ 14 (వృదయం ప్రతినిధి). దేశం మొత్తం మతం రాజకీయాల చుట్టూ తిరుగుతూ ఉండడం బాధాకరమని రాష్ట్రంలో దేశంలో అభివృద్ధి ఏమో గాని మనుషుల మధ్య అంతరాలు పెరిగిపోతున్నాయని సాహితీవేత్త శాఖ నాగరాజు సీనియర్ జర్నలిస్టు రాఘవశర్మ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి సిపి మురళి అభ్యుదయ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు పి గురవయ్య లు అభిప్రాయపడ్డారు శుక్రవారం సిపిఐ కార్యాలయం ఆవరణంలో ప్రజాకవి వాగ్గేయకారులు అందెశ్రీ గారి సంస్కరణ సభ చిన్నం పెంచలయ్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మట్టి మనిషి, మనసున్న మనిషి, మేస్త్రి పని చేశాడు తన చేతిలోనే ఉన్న పని ముట్లనే ఆయన క్వచిన్ మార్క్ గా చూసేవాడని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ఉద్యమం రావడానికి బలమైన కారణం ఆదిపత్యం, అసమానతలే కారణం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గద్దర్,గూడ అంజయ్య, గోరేటి వెంకన్న, జయరాజ్, అందెశ్రీ లాంటి కవులు పుట్టుకొచ్చారు . కవులు రచయితలు పాలకుల పంచన కాకుండా ప్రజల పక్షం ఉండాలని సూచించారు.

అందెశ్రీ గారు రాసిన పాటలు అనేకం ఉన్నా బహుళ ప్రాచుర్యం పొందిన పాట మాత్రం మాయమై పోతున్నడమ్మా మనిషన్న వాడు... పాటే అన్నారు. చిన్న వయసులో గొడ్ల కాపరి గా ఉంటూ శరీర శ్రమను అమ్ముకున్నాడని అన్నారు. పల్లె పదాల నుండి పాటలు వస్తున్నాయి అలా ఏ పి లో కూడా కవులు జానపద పాటలు పాడుతూ ఉండాలన్నారు . అందెశ్రీ గారు జయ జయహే తెలంగాణ అనే రాష్ట్ర గీతాన్ని రాశాడని అందుకు ప్రభుత్వం మంచి గుర్తింపు నిచ్చిందని ఆయన పాటలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ, ప్రజా సంఘాల నాయకులు ఎన్ డి రవి, కె పద్మనాభ రెడ్డి, ఉదయ్ కుమార్, డి రామచంద్రయ్య, యం డి ప్రసాద్, ప్రవీణ్ కుమార్, ఆర్ బలరాం, వినయ్, బి నాగభూషణం,హరికృష్ణ, ప్రజా కళా కారుడు గంధం కిషోర్, అల్లబక్షు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మా వాళ్లకు శిక్షణ ఇవ్వండి..

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి హెచ్-1బీ వీసా పదం అందరి నోళ్లలో నానుతోంది. తాజాగా దీనిపై అమెరికా ఆర్థికశాఖ మంత్రి స్కాట్ బెసెంట్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికన్లకు శిక్షణ ఇప్పించేందుకే హెచ్1బీ ఉద్యోగాలని అన్నారు. "అమెరికన్లకు శిక్షణ ఇవ్వండి.. తరువాత తిరిగి వెళ్లిపోండి.. ఉద్యోగాలను పూర్తిగా అమెరికన్లే తీసుకొంటారు" అనేదే వీసా విషయంలో ట్రంప్ కొత్త విధానం అని వెల్లడించారు. "విదేశీ కార్మికులపై దీర్ఘకాలికంగా ఆధారపడకుండా.. అధిక నైపుణ్యం కలిగిన ఉద్యోగాలు పొందేలా అమెరికన్లకు శిక్షణ ఇవ్వాలి. అందుకోసం నైపుణ్యం కలిగిన విదేశీ కార్మికులను తాత్కాలికంగా అమెరికాకు తీసుకురావడమే ఈ కొత్త విధానం" అని బెసెంట్ అన్నారు. అమెరికాలో తయారీ రంగాన్ని పునరుద్ధరించేందుకు నాలెడ్జ్ ట్రాన్స్‌ఫర్ కోసం చేస్తోన్న ప్రయత్నమిదని అభివర్ణించారు. "రాత్రికి రాత్రే నౌకల్లో వస్తువులు ఎగుమతి అవుతాయని తాము చెప్పడం లేదన్నారు. "మేం సెమీకండక్టర్ పరిశ్రమను అమెరికాకు తీసుకు రావాలని అనుకుంటున్నాం. ఆరిజోనాలో అందుకు తగ్గ సౌకర్యాలు ఉంటాయి. అందుకే అమెరికా కార్మికులకు శిక్షణ ఇవ్వడానికి కొన్నేళ్ల కోసం విదేశీ శ్రామికశక్తిని రప్పించడమే అధ్యక్షుడి ఉద్దేశం అని నేను భావిస్తున్నాను. తర్వాత వారు ఇంటికి వెళ్లొచ్చు. ఆ తరువాతే అమెరికా కార్మికులు బాధ్యత స్వీకరిస్తారు" అని పేర్కొన్నారు. మేం వీసా కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఉంటామని హోమ్‌లాండ్ సెక్యూరిటీ మంత్రి క్రిస్టి నోయమ్ అన్నారు. "అమెరికాకు వచ్చే వ్యక్తులు ఉగ్రవాదులకు, అమెరికాను ద్వేషించే సంస్థలకు మద్దతుదారులు కాదని నిర్ధరించుకుంటాం. అందుకోసం వెట్టింగ్‌ను కొనసాగిస్తాం. మా ప్రభుత్వం ఇమిగ్రేషన్ విధానాల ప్రక్రియలను క్రమబద్ధీకరిస్తోంది. దాంతోపాటు అమెరికాకు వచ్చి ఉంటున్న వ్యక్తులు సరైన కారణాల వల్ల ఇక్కడ ఉన్నారని మేం ఎప్పటికప్పుడు పరిశీలించుకుంటున్నాం" అని వెల్లడించారు.

## మోడీ ఇలాకాలో హక్కుల పోరాటం




అహ్మదాబాద్: మోడీ ఇలాకాలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్మికులు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. గురువారం సీఐటీయూ అనుబంధ గుజరాత్ అంగన్‌వాడీ కర్మచారి సంఘటన్ పిలుపు మేరకు..హక్కులకోసం ఉద్యమించారు. అంగన్‌వాడీ కార్మికులు, సహాయకులకు కనీస వేతనాలపై గుజరాత్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిరాకరించడాన్ని తప్పుబట్టారు. పదవీ విరమణ వయస్సు పెంపు , పని ప్రయోజనాల కోసం మొబైల్ ఫోన్‌ల పంపిణీతో పాటు ఇతర పరిష్కారం కాని డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పదే పదే నిరసనలు, ర్యాలీలు నిర్వహిస్తున్నా..బీజేపీ పాలిత ప్రభుత్వం చర్చలకు సంసిద్ధతను చూపటంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబర్ 1-10 వరకు వెయ్యిమంది అంగన్‌వాడీ కార్మికులతో నిరాహార దీక్ష చేపట్టి.. తమ నిరసనను తీవ్రతరం చేయాలని నిర్ణయించారు.

## మరో ఇద్దరు వైద్యుల అరెస్ట్

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ బ్లాస్ట్ కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా మరో ఇద్దరు డాక్టర్లను అరెస్ట్ చేశారు. వీరు అల్-ఫలాహ్ విశ్వవిద్యాలయానికి చెందినవారని పోలీసులు చెప్పారు. పోలీసులు చెప్తున్న విషయంపై అల్-ఫలాహ్ విశ్వవిద్యాలయం స్పందించింది. అరెస్టయిన డాక్టర్లతో తమకు ఎలాంటి సంబంధమూ లేదని స్పష్టం చేసింది. దీంతో తాజా పరిణామం కీలకంగా మారింది. ఇక దర్యాప్తు బృందాలు వెతుకుతున్న బ్రెజా కారును ఇదే యూనివర్సిటీలోనే కనుగొన్నాయి. ఢిల్లీ బ్లాస్ట్‌కు హ్యుందారు-ఐ20 కారు కారణమని నిఘా సంస్థలు గుర్తించాయి. దీనిని నడిపింది డాక్టర్ ఉమర్ అని దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఈ కేసు దర్యాప్తుతో ముడిపడి ఉన్న మారుతి బ్రెజా కారును పట్టుకునేందుకు అధికారులు తీవ్రంగా గాలించారు. ఇందులో భాగంగా సదరు కారును అల్-ఫలాహ్ యూనివర్సిటీలో గుర్తించినట్టు వారు చెప్పారు. ఢిల్లీ పేలుడు ఘటన అనంతరం అల్-ఫలాహ్ యూనివర్సిటీ పేరు విస్తృతంగా వినిపిస్తున్న విషయం విదితమే. పేలుడుతో సంబంధమున్న ఫరీదాబాద్ ఉగ్రనెట్‌వర్క్ కేసులో పోలీసులు దర్యాప్తు తీవ్రం చేశారు. ఇందులో భాగంగా టెర్రర్ మాడ్యుల్‌తో సంబంధమున్న జమ్మూకాశ్మీర్ వైద్యుడు డాక్టర్ ముజఫర్‌పై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాలంటూ వారు ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు వైద్యులు సహా ఎనిమిది మంది అరెస్టయ్యారు. వారిలో ఒకరు డాక్టర్ ఆదిల్ కాగా.. ఆయన సోదరుడే డాక్టర్ ముజఫర్. నిందితుల విచారణలో భాగంగా ఈయన పేరు బయటకు వచ్చింది.

## పుల్వామా ఎటాక్ మాస్టర్ మైండ్ భార్యతో టచ్‌లో ఉన్న ఫరీదాబాద్ డాక్టర్ !



న్యూఢిల్లీ: ఢిల్లీ బాంబు పేలుడులో జైష్-ఎ-మహమ్మద్ ఉగ్రసంస్థ లింకులను దర్యాప్తు చేస్తున్న అధికారులకు షాకింగ్ విషయం తెలిసింది. ఫరీదాబాద్‌లో భారీగా పేలుడు పదార్థాలు దొరికిన సమయంలో అరెస్టయిన డాక్టర్ షహీన్ సయీద్‌కు పుల్వామా దాడి మాస్టర్‌మైండ్ ఉమర్ ఫరూఖ్ భార్యతో సంబంధాలున్నట్లు వెల్లడైంది. జైష్ చీఫ్ మసూద్ అజహర్ నెఫ్యూ అయిన ఉమర్.. 2019 లో 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లను బలిగొన్న పుల్వామా దాడికి ప్లాన్ చేసిన వాడు. ఆ తర్వాత భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్‌లో అతన్ని హతమార్చారు. ఇప్పుడు ఉమర్ భార్య అయిన అఫీరా బీబీతో ఫరీదాబాద్‌లోని అల్-ఫలా యూనివర్సిటీలో పనిచేసిన డాక్టర్ షహీన్ సయీద్‌కు సంబంధాలుండటం సంచలనంగా మారింది. ఆపరేషన్ సిందూర్‌లో భారీగా నష్టపోయిన తర్వాత మహిళలతో ప్రత్యేకంగా జమాత్-ఉల్-మొమినత్ అనే విభాగాన్ని జైష్-ఎ-మహమ్మద్ మొదలు పెట్టిన సంగతి తెలిసిందే. ఈ విభాగంలో కీలక బాధ్యతలు చేపట్టిన అఫీరా.. ఈ బ్రిగేడ్‌లో సలహా మండలి 'షురా'లో కూడా చేరినట్లు తెలుస్తోంది. మసూద్ అజహర్ సోదరి సాదియా అజహర్‌తో కలిసి అఫీరా పనిచేస్తోంది. వీళ్లిద్దరూ కూడా డాక్టర్ షహీన్ సయీద్‌తో టచ్‌లో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అల్-ఫలా యూనివర్సిటీలో సీనియర్ డాక్టర్‌గా ఉన్న షహీన్ సయీద్ కారులో అసాల్ట్ రైఫిల్స్, ఇతర మందుగుండి సామగ్రి దొరకడంతో ఆమెను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. భారత్‌లో జమాత్-ఉల్-మొమినత్ విభాగాన్ని ప్రారంభించి, ఉగ్రవాద చర్యల కోసం ర్యాడికలైజ్డ్ మహిళలను రిక్రూట్ చేసుకునే బాధ్యతను సయీద్‌కు అప్పగించినట్లు విచారణలో తేలింది.

## భారత్‌కు హాని చేయాలంటే భయపడేలా.. అమిత్ షా వార్నింగ్



న్యూఢిల్లీ: ఎర్రకోట వద్ద పేలుడుకు కారణమైన వారిని అత్యంత కఠినంగా శిక్షిస్తామని,, మరోసారి భారత్‌పై ఇలాంటి దాడులు చేయకూడదనే సందేశాన్ని ప్రపంచానికి ఇచ్చేలా ఈ శిక్ష ఉంటుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ నేతృత్వంలో ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్‌తో తాము ముందుకు సాగుతున్నామని, ఈ విధానాలకు అనుగుణంగానే ఉగ్రదాడికి కారణమైన వారిని కఠినంగా శిక్షిస్తామని ప్రకటించారు. 'ఉగ్రవాదాన్ని ఏ రూపంలోనూ భారత్ సహించదనే సందేశాన్ని ప్రపంచానికి పంపేలా నిందితులను శిక్షిస్తాం. మనదేశానికి హాని తలపెట్టిన ఎవరైనా సరే అత్యంత కఠినమైన పరిణామాలు ఎదుర్కొంటారనే సందేశం పంపుతాం' అని షా చెప్పారు. గుజరాత్‌లో శ్రీ మోతీభాయ్ ఆర్. చౌదరీ సాగర్ సైనిక్ స్కూల్, సాగర్ ఆర్గానిక్ ప్లాంట్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన అనంతరం అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోవల్, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర తపన్ కుమార్ డేకా, కేంద్ర హోం సెక్రెటరీ గోవింద్ మోహన్‌తో అమిత్ షా కీలక భేటి నిర్వహించారు. ఢిల్లీ పేలుడు వెనుక జైష్-ఎ-మహమ్మద్ టెర్రర్ మాడ్యూల్ ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో హైలెవెల్ సెక్యూరిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు.

# భారత్‌తో సహా 32 సంస్థలపై ట్రంప్ ఆంక్షలు

ఇరాన్ దూకుడుకు అడ్డుకట్ట వేసేందుకు ట్రంప్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమంతో సంబంధాలున్న 32 సంస్థలు, వ్యక్తులపై ఆంక్షలు విధించింది. వాటిలో భారత్, చైనా, ఇరాన్, హాంకాంగ్, యూఏఈ, టర్కీ తదితర దేశాలకు చెందిన సంస్థలు, వ్యక్తులు ఉన్నారని అమెరికా విదేశాంగశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించింది. "ఇరాన్, చైనా, హాంకాంగ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, టర్కీ, భారత్ తదితర దేశాల్లో ఉన్న 32 సంస్థలు, వ్యక్తులు ఇరాన్ క్షిపణి, డ్రోన్ వంటి ఉత్పత్తి నెట్‌వర్క్‌లకు మద్దతు ఇస్తున్నందున ఆంక్షలు విధించాం" అని అమెరికా పేర్కొంది. ఇరాన్ తన అణు ఒప్పందంలో విఫలమైన నేపథ్యంలో సెప్టెంబర్‌లో యునైటెడ్ నేషన్స్ ఆంక్షలను మళ్లీ అమలు చేసిన నిర్ణయానికి మద్దతుగా ఈ చర్యలు తీసుకున్నామని స్టేట్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. అమెరికా ట్రెజరీ శాఖలో టెర్రరిజం, ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ అండర్ సెక్రెటరీ జాన్ కె హర్లీ మాట్లాడుతూ 'ఇరాన్ ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ తన అణు, సాంప్రదాయ ఆయుధాల కార్యక్రమాలకు నిధులు సమకూర్చుకుంటోంది. అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాల మేరకు ఇరాన్‌పై ఒత్తిడి తీసుకొస్తున్నాం' అని అన్నారు. అంతర్జాతీయ సమాజం కూడా ఇరాన్‌పై, యూఎన్ ఆంక్షలను పూర్తిగా అమలు చేసి, గ్లోబల్ ఫైనాన్షియల్ సిస్టమ్ యాక్సెస్‌ను నిలిపివేయాలని ఆయన కోరారు. అదే విధంగా భారత్‌లోని ఫార్మ్‌లేన్ ప్రయివేట్ లిమిటెడ్ అనే సంస్థను యూఏఈకి చెందిన మార్కో క్లింగే అనే కంపెనీతో లింక్ చేసినట్టు తెలిసిందని, ఈ సంస్థలు సోడియం క్లోరేట్, సోడియం పెర్క్లోరేట్ వంటి రసాయనాల సరఫరాలో ఇరాన్ ప్రాజెక్టులకు సహకరించినట్టు ఆరోపించారు. 'ఇరాన్ క్షిపణి, డ్రోన్ ఉత్పత్తి సామగ్రి కొనుగోలు చర్యలను బహిర్గ తం చేయడానికి, వాటిని అడ్డుకుని నిలువరిం చడానికి సంస్థలపైనా విధించిన ఆంక్షలను కొనసాగిస్తాం. ఇలాంటి చర్యలు ప్రాంతీయ భద్రత, అంతర్జాతీయ స్థిరత్వానికి ముప్పుగా మారుతున్నాయి' అని అమెరికా విదేశాంగ శాఖ పేర్కొంది.

# అమెరికాలో ప్రవాస డ్రైవర్లకు కష్టాలు

విదేశీయులకు వీసాలు జారీ చేసే ప్రక్రియను కఠినతరం చేస్తోన్న అమెరికా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రవాస డ్రైవర్లకు ఇచ్చిన 17వేల లైసెన్స్‌లను రద్దు చేయాలని కాలిఫోర్నియా ప్రభుత్వం యోచిస్తోంది. సెమీ ట్రక్, బస్‌ను నడిపేందుకు అక్రమంగా లైసెన్స్‌లు పొందారని, కాలిఫోర్నియా అక్రమ వలసలకు అడ్డాగా మారుతోందని ట్రంప్ యంత్రాంగం ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈ వార్తలు రావడం గమనార్హం. అయితే కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ మాత్రం అది కారణం కాదని చెప్పారు. ఈ లైసెన్స్‌ల కాలవ్యవధి ముగిసిందని అధికారులు గుర్తించారని కాలిఫోర్నియా రాష్ట్ర రవాణా ఏజెన్సీ వెల్లడించింది. దీంతో ఆ ప్రభుత్వం కమర్షియల్ లైసెన్స్‌ల సమీక్ష మొదలుపెట్టింది. ఫ్లోరిడాలో ఒక డ్రైవర్ నిర్లక్ష్యంగా యూటర్న్ తీసుకోవడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో జాతీయస్థాయిలో డ్రైవర్ల లైసెన్స్‌లపై ఆడిట్ నిర్వహిస్తున్నారు. టెక్సాస్, అలబామాలో కూడా ఈ ఏడాది ప్రారంభంలో ఇదేతరహా ప్రమా దాలు జరిగాయి. ఇవన్నీ లైసెన్స్‌ల విషయంలో పలు ప్రశ్నలు లేవనెత్తాయి. "గత నెల కాలిఫోర్నియాలో ఒక ప్రవాస డ్రైవర్ మద్యం మత్తులో ప్రమాదానికి కారమణమయ్యాడు. అదీ తీవ్ర విమర్శలకు దారితీసింది. ఈ నేపథ్యంలోనే లైసెన్సుల రద్దుకు గవిన్ ప్రభుత్వం యోచిస్తోంది. గతంలో తన లైసెన్స్‌ల జారీ విషయంలో తన ప్రమాణాలను సమర్థించుకున్న కాలిఫోర్నియా.. ఇప్పుడు ఈ నిర్ణయం తీసుకోవడం తమ తప్పులను అంగీకరిం చడమే అవుతుందని అమెరికా రవాణా శాఖ మంత్రి విమర్శించారు. అక్రమ లైసెన్సులే కాదు. అమెరికన్ ట్రక్కర్ల జీవనోపాధికి గండి పడుతోంది" అని అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. డ్రైవర్లకు ఇంగ్లీష్ చదవడం, రాయడం వచ్చి ఉండటాన్ని తప్పనిసరి చేసింది. రోడ్లపై సూచికలు చదవకపోవడం, ఇంగ్లీష్‌లో మాట్లాడక పోవడం వల్లే అనేక ప్రమాదాలకు డ్రైవర్లు కారణమ వుతున్నారని ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ పేర్కొంది.

# మోదీ భూటాన్ పర్యటనపై ఖర్గే సంచలన ఆరోపణలు..



బెంగళూరు: కర్ణాటక మంత్రి, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భూటాన్ పర్యటనపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఢిల్లీలో ఉగ్రదాడి జరిగి ప్రజలు ఆందోళనలో ఉన్న సమయంలో మోదీ భూటాన్ ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. ఈ పర్యటన వెనుక అదానీ గ్రూప్‌కు లబ్ధి చేకూర్చే ఒప్పందమే కారణమని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఆరోపణలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ప్రియాంక్ ఖర్గే తన ఎక్స్ పోస్ట్‌లో, అదానీ పవర్‌కు రూ.6000 కోట్ల విలువైన హైడ్రో ప్రాజెక్ట్ ఒప్పందం కోసమే మోదీ భూటాన్ వెళ్లారని పేర్కొన్నారు. ఈ ఒప్పందంపై సంతకం చేయడమే ఆయన పర్యటన లక్ష్యమని ఆరోపించారు. ఈ విషయంలో పారదర్శకత లేదని, ప్రజలకు సమాచారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలతో అదానీ గ్రూప్‌పై మరోసారి విమర్శలు తీవ్రమయ్యాయి. ఢిల్లీలో ఉగ్రదాడి జరిగిన సమయంలో ప్రధానమంత్రి విదేశీ పర్యటన ఎందుకు చేపట్టారని ఖర్గే ప్రశ్నించారు. దేశ రాజధానిలో భద్రతా సమస్యలు ఉన్నప్పుడు ప్రధాని దృష్టి వ్యాపార ఒప్పందాలపైనే ఉందని విమర్శించారు. ఈ పరిస్థితి ప్రజలలో అసంతృప్తిని పెంచుతుందని ఆయన హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు బీజేపీపై కాంగ్రెస్ దాడిని మరింత ఉధృతం చేశాయి. ఈ ఆరోపణలపై బీజేపీ నుంచి ఇంకా అధికారిక స్పందన రాలేదు. అయితే, ఖర్గే వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి, మోదీ పర్యటన ఉద్దేశంపై సందేహాలను లేవనెత్తాయి. అదానీ గ్రూప్‌తో ఈ ఒప్పందం వివరాలను ప్రభుత్వం వెల్లడించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ వివాదం రాజకీయంగా ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో చూడాలి.

# ఫాస్టాగ్ లేని వాహనాలకు టోల్ రుసుములో మార్పు




న్యూఢిల్లీ: జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఫాస్టాగ్ లేని వాహనాలు టోల్‌గేట్ల వద్ద యూపీఐ ద్వారా రుసుము చెల్లిస్తే ఇప్పటివరకు విధిస్తున్న రెట్టింపు ఛార్జీల నిబంధనను సడలించింది. ఇకపై కేవలం 25 శాతం అదనపు రుసుము చెల్లిస్తే సరిపోతుందని స్పష్టం చేసింది. ఈ కొత్త విధానం శుక్రవారం తెల్లవారుజాము నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి రానుంది.ప్రస్తుత నిబంధనల ప్రకారం జాతీయ రహదారులపై టోల్ ప్లాజాల వద్ద ఫాస్టాగ్ లేని వాహనాలకు టోల్ రుసుముకు రెట్టింపు చెల్లించాల్సి ఉంటుంది. నగదు రూపంలో చెల్లించినా, యూపీఐ ద్వారా చెల్లించినా ఇదే నిబంధన వర్తించేది. అయితే, కేంద్రం తీసుకున్న తాజా నిర్ణయంతో యూపీఐ ద్వారా చెల్లించే వారికి గణనీయమైన ఊరట లభించనుంది.ఉదాహరణకు, ఒక వాహనానికి టోల్ రుసుము రూ.100 అనుకుంటే.. ఫాస్టాగ్ ఉన్నవారు రూ.100 చెల్లిస్తారు. ఫాస్టాగ్ లేనివారు నగదు రూపంలో చెల్లిస్తే రెట్టింపుగా అంటే రూ.200 చెల్లించాలి. కానీ, కొత్త నిబంధన ప్రకారం యూపీఐ ద్వారా చెల్లిస్తే కేవలం రూ.125 చెల్లిస్తే సరిపోతుంది. ఈ మేరకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు టోల్ ప్లాజాల్లో సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేస్తున్నట్లు ఓ టోల్‌ప్లాజా అధికారి తెలిపారు. నగదు చెల్లించేవారికి మాత్రం పాత పద్ధతిలోనే రెట్టింపు రుసుము వసూలు చేస్తారని ఆయన స్పష్టం చేశారు.

# బీహార్ పూర్తయ్యింది.. ఇక బెంగాల్ వంతు



న్యూఢిల్లీ: బిహార్ శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతుంది. ఈ కౌంటింగ్‌లో ఎన్డీయే కూటమి అభ్యర్థులు దూసుకు పోతున్నారు. దాదాపు 174 స్థానాల్లో ఈ కూటమి ముందంజలో ఉంది. ఈ క్రమంలో కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లో తమ విజయం ఖాయమని ధీమా వ్యక్తంచేసిన ఆయన.. తర్వాత బెంగాల్‌లోనూ అధికారం చేపడతామని వ్యాఖ్యానించారు. బిహార్‌లోని బెగుసరాయ్ లోక్‌సభ నియోజక వర్గానికి గిరిరాజ్ సింగ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఓట్ల లెక్కింపుపై ఓ మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'బిహార్‌ను అర్థం చేసుకున్న వారికి తెలుసు రాష్ట్ర ప్రజలు అరాచకాన్ని కోరుకోరని. ఇక్కడి ప్రజలు అవినీతిపరులైన నాయకులకు అధికారాన్ని అప్పగించాలనుకోవడం లేదు. భాజపా కార్యకర్తగా చెబుతున్నా బిహార్‌లో ఎన్డీయే విజయం ఖాయం. ఇక, ఇప్పుడు బెంగాల్ వంతు. అక్కడ జరిగే ఎన్నికల్లో కూడా మాదే గెలుపు. ప్రస్తుతం అక్కడ ఉన్నది అరాచక ప్రభుత్వం' అని విమర్శలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో వచ్చే ఏడాది మార్చి-ఏప్రిల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

# సంపాదకీయం

## షట్‌డౌన్'తో అభాసుపాలైన ట్రంప్!

అక్టోబరు ఒకటవ తేదీ నుంచి అమెరికాలో కొనసాగుతున్న ఫెడరల్ ప్రభుత్వ మూత (షట్‌డౌన్) ను ఎత్తివేసేందుకు ఆదివారం నాడు నాంది పలికారు. మూత 41వ రోజు సోమవారం నాడు ఎనిమిది అంశాలపై పార్లమెంటు ఎగువసభ సెనెట్‌లో తీర్మానాలు ఆమోదం పొందాయి. బుధవారం నాడు ప్రజాప్రతినిధుల సభ కాంగ్రెస్ ముందుకు వచ్చిన తరువాత చేసే తీర్మానంతో అధికారికంగా ప్రభుత్వమూతకు తెరపడుతుందని భావిస్తున్నారు. గతంలో తొలిసారి అధికారానికి వచ్చినపుడు 2019లో 35 రోజుల పాటు మూత తరువాత తన రికార్డును ట్రంప్ బద్దలు కొట్టాడు. రారాజునంటూ, దిగిరానని బెట్టు చేసిన డోనాల్డ్ ట్రంప్ మెట్టుదిగటంతో జనవరి 31వరకు ప్రభుత్వానికి అవసరమైన నిధులను పొందేందుకు వీలుగా సెనెట్ 60–40 ఓట్లతో ఆదివారం నాడు ఒక తీర్మానాన్ని ఆమోదించింది. జనవరి ఒకటవ తేదీతో ముగియనున్న ఆరోగ్య సంరక్షణ సబ్సిడీ పథకాన్ని కొనసాగించేందుకు ట్రంప్ అంగీకరించటంతో ప్రతిపక్ష డెమోక్రాటిక్ పార్టీకి చెందిన ఎనిమిది మంది సెనెట్ సభ్యులు మద్దతు ఇవ్వటంతో సర్కార్ గట్టెక్కింది.కుదిరిన ఒప్పందానికి తాను కట్టుబడి ఉంటానని ట్రంప్ ప్రకటించాడు. ఈ సమస్య ప్రతిపక్ష డెమొక్రటిక్ పార్టీలో టీకప్పులో తుపాను వంటి చిచ్చురేపింది. ఎనిమిది మంది సభ్యులను డోనాల్డ్ ట్రంప్ "ఆకర్షించి" మూత ఎత్తివేతకు మద్దతు పలికించినట్లు చెప్పవచ్చు. అసలు ఈ ప్రభుత్వ మూత అంటే ఏమిటి? దాని పర్యవసానాలేమిటో చూద్దాం. మూత కారణంగా రోజుకు 17 బిలియన్ డాలర్ల చొప్పున అప్పు పెరుగుతున్నదని, వారానికి 14 బిలియన్ డాలర్ల మేర నష్టమని అంచనాలు వెలువడ్డాయి. అయితే ఈ అంచనాలు లెక్కించే పద్ధతి, పరిగణనలోకి తీసుకొనే అంశాలు ఒకటే కాకపోవటంతో భిన్నమైన అంకెలు మీడియాలో వచ్చాయి. వాటిని చూసి గందరగోళ పడాల్సిన అవసరం లేదు, నష్టమైతే వాస్తవం.

ప్రతిదేశంలో బడ్జెట్లకు పార్లమెంట్ల ఆమోదముద్ర పడితేనే నిధుల విడుదలకు అవకాశం ఏర్పడుతుంది. మనదేశంలో ఏప్రిల్ నుంచి మార్చి నెల వరకు ఆర్థిక సంవత్సరం,అత్యధిక దేశాల్లో జనవరి నుంచి డిసెంబరు వరకు ఉంటుంది. మార్చి 31వ తేదీలోగా ద్రవ్యబిల్లుకు ఆమోదం తెలపకపోతే ఏప్రిల్ ఒకటి నుంచి ఖజానా నుంచి నిధుల విడుదల ఆగిపోతుంది. అమెరికాలో అది జనవరి ఒకటి నుంచి జరుగుతుంది. అయితే ఇది పౌరకార్యకలాపాలకు తప్ప మిలిటరీ వంటి అత్యవసర సేవలకు వర్తించదు. 1980దశకం నుంచి కొన్ని శాఖలకు తగినన్ని నిధులు కేటాయించటంలో తలెత్తిన సమస్యల కారణంగా ఇప్పటివరకు 21సార్లు ప్రభుత్వ మూతలకు దారితీశాయి. ప్రారంభంలో కొద్ది గంటలతో మొదలై ఇప్పుడు వారాల తరబడి కొనసాగుతున్నది. ప్రారంభంలో ఈ మూతల కాలంలో ప్రభుత్వ ఉద్యోగులపై ఎలాంటి చర్యలు ఉండేవి కాదు, ఇటీవలి 11 మూతల సమయంలో వారిపై వేటు పడటం సాధారణంగా మారింది. సామాన్యులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. అమెరికా–మెక్సికో సరిహద్దులో ఇనుప గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్న డోనాల్డ్ ట్రంప్ ప్రతిపాదనకు వ్యతిరేకత వ్యక్తం కావటంతో 2018–19లో 35 రోజులు, అంతకు ముందు వివిధ సంక్షేమ పథకాలకు కోతలను ప్రతిపాదించటంతో బిల్‌క్లింటన్ ఏలుబడిలో 21, ఆరోగ్య సంక్షేమానికి సబ్సిడీలను పెంచాలన్న బరాక్ ఒబామా ప్రతిపాదనలకు వ్యతిరేకంగా 16 రోజుల పాటు ప్రభుత్వం మూతపడింది. ఇప్పుడు అదే ఒబామా అమలు చేసిన ఆరోగ్య పథకానికి జనవరి ఒకటి నుంచి నిధులు నిలిపివేయాలనే ప్రతిపాదనకు వ్యతిరేకంగా రికార్డు సృష్టించిన మూత ప్రారంభమైంది. 2013లో మూత కారణంగా 24 బిలియన్ డాలర్లు ఆర్థిక వ్యవస్థకు దూరమైనట్లు, ఆ ఏడాది నాలుగవ త్రైమాస కాలంలో జీడీపీ 0.6శాతం నష్టపోయినట్లు అంచనా వేశారు. తాజా ఉదంతంతో నష్టం ఎంతో తెలియాల్సి ఉంది.తెగేదాకా లాగితే రాజకీయంగా మరింత నష్టమన్న భయమే ట్రంప్‌ను దిగివచ్చేట్లు చేసింది. ప్రతిష్టాత్మకమైన న్యూయార్క్ మేయర్, రెండు రాష్ట్రాల గవర్నర్ ఎన్నికల్లో అధికార పార్టీ మట్టికరవటం, వచ్చే ఏడాది పార్లమెంటు మధ్యంతర ఎన్నికలు ఉండటంతో రిపబ్లికన్ పార్టీ మీద తీవ్ర వత్తిడి వచ్చిన ఫలితమే తాజా పరిణామం అని చెప్పవచ్చు. మూత చివరి రోజులలో రెండువేల విమానాలు రద్దు కావటం, ఏడువేల సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది, ప్రయాణీకుల నుంచి వచ్చిన నిరసన కూడా దోహదం చేసి ఉండవచ్చు. రానున్న సెనెట్ ఎన్నికలలో ప్రతిపక్ష డెమోక్రాట్లు మెజారిటీ సాధించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కోట్లాది మంది పేదలు, యువత ఇబ్బందులు పడిన తీరు రానున్న రోజుల్లో ట్రంప్ మీద వ్యతిరేకత పెంచేదే తప్ప మరొకటి కాదు. ఇవన్నీ తెలిసినప్పటికీ ఆ పెద్దమనిషి ఎందుకు ఇలాంటి చర్యకు పాల్పడినట్లు ? పాలకవర్గాల సేవలో తరించేవారికి సామాన్య జనం పట్టదు. మాగా (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్–అమెరికాను మరోసారి గొప్పదానిగా చేద్దాం) రాజకీయాలు చెల్లవని న్యూయార్క్, న్యూ జెర్సీ, వర్జీనియా రాష్ట్రాల ఎన్నికలు స్పష్టం చేశాయి.లక్షలాది కుటుంబాలకు వచ్చే స్వల్ప ఆదాయానికి అంతరాయం కలగటంతో పెన్షన్ ఖాతాల నుంచి కుటుంబ అవసరాలకోసం డబ్బు తీసుకొనేందుకు సైతం సంకోచించారు, అప్పులు తీసుకుంటే రానున్న రోజుల్లో తీర్చలేమోననే భయంతో అనేక మంది సర్దుకున్నారు.నలభై రోజులకుపైగా మూతతో అమెరికా ఏమైనా స్తంభించిందా అంటే లేదు. అంతకు ముందు నుంచి కొనసాగిస్తున్న అన్ని దుర్మార్గాలకు ప్రభుత్వం మద్దతు కొనసాగిస్తూనే ఉంది.మన దేశంలో పేదరికాన్ని నిర్మూలించామని చెబుతూనే ఆకలితో ఉన్న వారికి నరేంద్రమోడీ సర్కార్ 80 కోట్ల మందికి ఉచిత బియ్యం, గోధుమలను అందిస్తున్నది.ప్రపంచంలో అత్యంత ధనికదేశం అమెరికా, అక్కడి జనాభా 34 కోట్లు, వారిలో నాలుగున్నర కోట్ల మంది ప్రభుత్వం నుంచి ఆహార సాయం అందుకుంటున్నారు. ప్రభుత్వ మూత అంటే కుదరదు వారందరికీ ఆహార సహాయం చేయాలంటూ కోర్టు జారీ చేసిన ఆదేశాన్ని ట్రంప్ ఉల్లంఘించాడు. మరోవైపు తన కార్యాలయంలో ఉన్నదాన్ని పడగొట్టించి విలాస వంతమైన బాల్‌రూమ్ డాన్సు మందిరాన్ని నిర్మించాడు. అర్జెంటీనా లోని పచ్చి మితవాద ప్రభుత్వాన్ని ఆదుకొనేందుకు 80బిలియన్ డాలర్ల మేర సాయం అందించాడు. ఇవి మచ్చుకు కొన్ని అంశాలు మాత్రమే.ట్రంప్ వంటి వారి ప్రాధాన్యతలు ఎలాంటివో లోకానికి స్పష్టమైంది. వేలాది విమానాలు నిలిచిపోవటంతో ప్రయాణాలు రద్దయి లక్షల మంది ఇబ్బందులు పడుతుంటే మూత కారణంగా విమానరాకపోకల నియంత్రణ సిబ్బంది ఒత్తిడి నుంచి ఉపశమనం పొందుతారంటూ ట్రంప్ యంత్రాం గం ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు ఇచ్చే విందులు, వినోదాలు చాలా ఖర్చుతో కూడినవి, పిల్లలకు రెండు బదులు ఒక బొమ్మ కొనిపెట్టండని తల్లిదండ్రులకు మూత సమయంలో ట్రంప్ సలహాయిచ్చాడు.మూతకు తెరపడినప్పటికీ అది ముందుకు తెచ్చిన సమస్యలకు ఇంకా పరిష్కారం దొరకాల్సి ఉంది. ఫెడరల్ ఉద్యోగులు తొమ్మిది లక్షల మంది, ఇతరులు ఇరవై లక్షల మందికి మూత సమయంలో ఎలాంటి వేతనాలు ఉండవని అధికార యంత్రాంగం పేర్కొన్నది.

దాన్ని ఉద్యోగులు అంగీకరించే అవకాశం లేదు, ఎందుకంటే మూతకు వారి విధులకు ఎలాంటి సంబంధం లేదు.

# మహాత్మాగాంధీ హత్యకు పూర్వాపరాలు



నాథూరామ్ గాడ్సే (మే 19, 1910 – నవంబరు 15, 1949) గాంధీని హత్య చేసిన వారిలో ప్రధాన పాత్రధారుడు. గాంధీని హత్య చేసిన వ్యక్తిగా గాడ్సే ప్రపంచ వ్యాప్తంగా చిరపరిచితుడు. ఆయన మహారాష్ట్రలోని పూనే జిల్లా బారామతి పట్టణంలో జన్మించాడు. ఆయన తల్లి పేరు లక్ష్మి, తండ్రి పేరు వినాయక్ వామన్ రావు గాడ్సే. మొదట్లో గాంధీని అభిమానించే వాడు. తరువాత గాంధేయవాదం నుండి విడిపోయి ఆర్.ఎస్.ఎస్.లో చేరాడు. 1948లో పూనా నుండి ప్రచురించ బడిన హిందు మహాసభ వారి హిందూ రాష్ట్ర అనే వారపత్రికకు సంపాద కుడుగా పనిచేసాడు. గాడ్సే గాంధీని హతమార్చడం వెనక భారత్ – పాకిస్తాన్ విభజన ప్రధానాంశ నేపథ్యం ఉంది. సంబంధిత పూర్వా పరాలను చూస్తే.. స్వాతంత్ర్యానంతరం గాంధీ ప్రయత్నాలు హిందూ – ముస్లిం విద్వేషాలను నివారించడానికి పరిమితమయ్యాయి. ముస్లిం నాయకుడైన మహమ్మద్ ఆలీ జిన్నాను ప్రధాన మంత్రిగా చేసైనా దేశ విభజనను ఆపాలని గాంధీ భావించారు. ఇది హిందూ – ముస్లింల మధ్య మరింత చిచ్చురాజేసింది. నెహ్రూ, సర్దార్ వల్లబాయ్ పటేల్‌లు గాంధీ విధానాన్ని వ్యతిరేకించారు. విభజన జరిగితేనే అల్లర్లు సమసిపోతాయని వారు భావించారు. దేశవిభజనో.. అంతర్గత యుద్ధమో తేల్చుకోండని జిన్నా పిలుపు నివ్వడం గాంధీని ఇరకాటంలో పడేసింది. దేశ విభజన ప్రతిపాదన, దానికి వ్యతిరేకంగా చెలరేగిన అల్లర్లు, అవి దారితీసిన ఉద్రిక్తతలు, మత ఘర్షణల ఫలితంగా అనూహ్యమైన రీతిలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. నాటి పాలక వ్యవస్థ పరిస్థితిని అదుపు చేయలేని అసహాయ స్థితిలో పడింది. మొత్తం పోలీసు బలగాలు దేశ పశ్చిమ ప్రాంతానికి పంప బడ్డాయి. తూర్పు ప్రాంతంలో కల్లోలాలను అదుపు చేసే భారం గాంధీ పై పడింది. దేశ విభజనతో ముఖ్యంగా పంజాబు, బెంగాలు లలో పెద్దఎత్తున సంభవించిన వలసల వల్ల మతకలహాలు, మారణ కాండలు ప్రజ్వరిల్లాయి. 1947లో కాశ్మీరు విషయమై భారత్–పాకిస్తాన్ యుద్ధం తరువాత ఇంటా, బయటా పరిస్థితి మరింత క్షీణించింది. ముస్లిము లందరినీ పాకిస్తాను పంపాలనీ, కలసి బ్రతకడం అసాధ్యమనీ వాదనలు నాయకుల స్థాయి లోనే వినిపించ సాగాయి. ఈ పరిస్థితి గాంధీకి మింగుడు పడని అంశంగా మారింది. దీనికి తోడు విభజన ఒప్పందం ప్రకారము పాకిస్తానుకు ఇవ్వవలసిని 55 కోట్లు రూపాయలను ఇవ్వడానికి భారత ప్రభుత్వం నిరాకరించింది. ఆ డబ్బు భారతదేశంపై పాకిస్తాన్ యుద్ధం చేస్తే యుద్ధా నికి ఉపయోగ పడుతుందని సర్దార్ పటేల్ వంటి నాయకుల అభిప్రాయం. కాని అలా కాకుం టే పాకిస్తాన్ మరింత ఆందోళన చెందుతుందనీ, దేశాల మధ్య విరోధాలు ప్రబలి మత విద్వేషాలు సరిహద్దులు దాటుతాయనీ, అంతర్యుద్ధానికి దారితీస్తుందనీ గాంధీజీ అభిప్రాయం.జనవరి 12, 1948 రోజు సాయంత్రం తన రోజువారీ ప్రార్థన సమావేశంలో, మరుసటి రోజు ఉదయం నుండి ఆమరణ ఉపవాసం కూర్చుంటానని గాంధీ ప్రకటించారు. 1948 జనవరి 13న మధ్యాహ్నం సుమారు 12 గంటలకు గాంధీజీ రెండు డిమాండ్లతో నిరాహార దీక్షలో కూర్చున్నారు. మొదటి డిమాండ్ పాకిస్తాన్‌కు భారత్ విభజన ఒప్పందంకు సంబంధిం చిన మిగిలిన రూ. 55 కోట్లు ఇవ్వాలి. రెండోది ఢిల్లీలో ముస్లిం లపై జరుగుతున్న దాడులు ఆగాలి. దీనికి ముందు గాంధీ తన రోజువారీ పనులను పూర్తి చేశారు. నెహ్రూ, పటేల్, ఆజాద్‌లతో ఆయన సుదీర్ఘ చర్చలు జరిపారు. అలా ఆయన ఢిల్లీలో తన జీవితం లో చివరి ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించారు. ఎవరెంతగా ప్రాధేయపడినా ఆయన తన దీక్ష మానలేదు. చివరకు భారత ప్రభుత్వం దిగివచ్చి పాకిస్తానుకు 55 కోట్ల డబ్బు ఇవ్వడానికి అంగీకరించింది. 1948 జనవరి 18న ఒక శాంతి కమిటీ ఏర్పాటైంది. ముస్లింలు ఢిల్లీలోని తమ ఇళ్లలోకి వెళ్లవచ్చని, హిందు వులు, సిక్కుల ఆక్రమణ నుంచి మసీదులను విడిపిస్తామని, అక్రమ కబ్జాల నుంచి ముస్లింల ప్రాంతాలను విడిపిస్తామని, ఇళ్ల నుంచి భయపడి వెళ్లిపోయిన ముస్లింలు తిరిగి రావడానికి హిందువుల నుంచి ఎలాంటి అభ్యంతరం ఉండదని ఆ కమిటీ మహాత్మా గాంధీకి హామీ ఇచ్చింది. హిందూ, ముస్లిమ్, సిక్కు వర్గాల నాయకులు సఖ్యంగా ఉండటానికి కట్టుబడి ఉన్నామని ఆయనవద్ద ప్రమాణం కూడా చేశారు. జనవరి 18న మధ్యాహ్నం 12.45కు మౌలానా ఆజాద్ ఇచ్చిన నారింజ రసం తాగిన మహాత్మాగాంధీ తన నిరాహార దీక్షను విరమించారు.కాని ఈ వ్యవహారంలో గాంధీ పట్ల మతోన్మాదుల ద్వేషం బలపడింది. మత ప్రాతిపదికన పాకిస్తాన్ ప్రత్యేక దేశం ఏర్పాటుకు గాంధీ వ్యతిరేకిస్తున్నారని ముస్లింలు భావించగా, ముస్లింల వేధింపులపై ప్రతీ కారం తీర్చుకు నేందుకు గాంధీ తమకు అడ్డుపడు తున్నాడని హిందు తీవ్రవాదులు భావిం చారు. ఈ నేపథ్యంలో గాంధీ హత్యకు దారితీసింది హిందు– ముస్లింల మధ్య నెలకొన్న కలహాలే అనే వాదన బలంగా ఉంది. ఈ క్రమంలోనే నాథూరామ్ గాడ్సే పథకం ప్రకారం 1948 సంవత్సరం జనవరి 30వ తేదీ నాడు బిర్లా మందిర్ ప్రార్థన మందిరం మైదానం లో హత్య చేయడం జరిగిందని స్పష్ట మయింది. నాథూరాం గాడ్సే నారాయణ్ ఆప్తే, గోపాల్ గాడ్సే మరి కొందరు సహాయంతో గాంధీని హత్య చేశాడు. హత్య చేసిన తరువాత పారిపోకుండా ఘటనా స్థలంలోనే పోలీసులకు లొంగి పోయాడు. గాడ్సేని హర్యానాలోని అంబాలా జైలులో 1949 నవంబరు 15న ఉరి తీశారు. 'గాంధీ సమ్మతితో కాంగ్రెస్ లోని అగ్రనేతలు అంతా కలిసి దేశాన్ని చీలికలు – పేలికలుగా మార్చారని, దేశ విభజనకు సమ్మతి తెలిపి పెద్ద కుమారుడు వంటి గాంధీ భారత దేశానికి ద్రోహం చేయడం ద్వారా ఆయన తన ధర్మాన్ని నెరవేర్చడంలో ఘోరంగా విఫలం అయ్యాడని, అన్ని అంశాలు పరిగణనలోకి తీసుకున్న తర్వాతనే నేను తుది నిర్ణయానికి వచ్చానని,



రామ కిష్టయ్య సంగన భట్ల...

అందుకే తానే గాంధీని కాల్చిచంపానని" గాడ్సే కోర్టులో వివరించాడు. స్వతంత్ర భారతదేశంలో ఉరితీయ బడిన మొదటి వ్యక్తిగా గాంధీని చంపిన నాధురాం వినాయక్ గాడ్సే చరిత్రలో నిలిచిపోయాడు.



# నగరానికి నిజాం కట్టడాల ప్రతిభా సాక్ష్యం

"వరంగల్ చారిత్రక వైభవాన్ని ప్రతిబింబించే నూతన ఆవిష్కృత కాఫీ టేబుల్ బుక్ చరిత్ర పరిశోధకులకు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఎంతో ఉపయోగకర మవుతుందని, చారిత్రక అంశాలపై ఒక పౌర సంబంధాల అధికారి ఇంత విలువైన కృషి చేయడం నిజంగా అభినందనీయమైన విషయం." అని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సమాచార, పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ కన్నెకంటి వెంకట రమణ రచించిన అనే కాఫీ టేబుల్ బుక్‌ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి వేర్వేరు కార్యక్రమాల్లో ఆవిష్కరించారు. డా. బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలోని సి.ఎస్ ఛాంబర్‌లో జరిగిన ఆవిష్కరణ కార్యక్రమానికి సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సి. హెచ్. ప్రియాంక కూడా హాజరయ్యారు. అనంతరం డీజీపీ కార్యాలయంలో ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమంలో డీజీపీ శివధర్ రెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణ రావు మాట్లాడుతూ, వరంగల్ చరిత్ర, నిజాం కాలపు వారసత్వం, అసఫ్‌జాహీ వంశపు నిర్మాణ వైభవం అన్నీ కలగలసిన ఈ పుస్తకం తెలంగాణ చరిత్రలో విలువైన మార్గదర్శక గ్రంథంగా నిలుస్తుందని అభినందించారు. రచయిత కన్నెకంటి వెంకట రమణ మాట్లాడుతూ, "వరంగల్ అనగానే కాకతీయుల వైభవం, వేయి స్థంభాల ఆలయం, ఖిలా వరంగల్, భద్రకాళి ఆలయం వెంటనే మనకు గుర్తొస్తాయి. కానీ అదే నగరంలో కాజిపేట నుండి మామునూర్ వరకు నిజాం నవాబులు నిర్మించిన ఎన్నో అద్భుత భవనాలు, కళాత్మక కట్టడాలు, ఆధునికతకు మార్గదర్శకమైన నిర్మాణాలు ఉన్నాయని చాలా మందికి తెలియదు" అని వివరించారు. ఈ పుస్తకంలో వరంగల్ కేంద్రంగా ఏర్పడిన అసఫ్ జాహీ పాలనా విభాగమైన "వరంగల్ సుబా" చరిత్ర, అందులో భాగమైన ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం ప్రాంతాల పరిపాలన, అక్కడి సుబేదారుల వివరాలు, వారి ప్రత్యేకతలతో పాటు అరుదైన పత్రాధారాలు సమగ్రంగా పొందుపరిచారు. ఆ కాలపు పాలనా శైలి, నిర్మాణ శిల్పం, సామాజిక%–%సాంస్కృతిక పరిణామాలు, నిజాం యుగపు హెరిటేజ్ భవనాల ఫోటోలు ఈ గ్రంథాన్ని అరుదైన చరిత్ర పత్రంగా నిలిపాయి. నిజాం కాలంలో నిర్మితమైన కాజిపేట రైల్వే స్టేషన్, ప్రస్తుత మిషన్ భగీరథ పథకానికి మూలమైన ధర్మసాగర్ ఫిల్టర్ బెడ్, పలు కోటలు, ప్రభుత్వ భవనాలు, మసీదులు, విద్యాసంస్థలు ఈ గ్రంథంలో విశదీకరించబడ్డాయి. ప్రతి చిత్రానికి వెనుక చరిత్రాత్మక నేపథ్యం, ఆ కాలపు శైలీ సౌందర్యం వివరించబడింది. పుస్తకం కేవలం చిత్రసంపుటం మాత్రమే కాదు ఁ అది వరంగల్ నగర చరిత్రలో మానవ కృషి, కళ, సాంస్కృతిక పరిపుష్టి, నిర్మాణ వారసత్వం ప్రతిబింబించే విలువైన గ్రంథం. చరిత్రాభిమానులు, విద్యార్థులు, పరిశోధకులు, వారసత్వ సంరక్షణకారులు అందరికీ ఇది ప్రేరణగా నిలుస్తుందని సి.ఎస్, డీజీపీలు అభిప్రాయపడ్డారు. చారిత్రక అవగాహనను విస్తరించి, నిజాం యుగపు నిర్మాణ సంపదను వెలికితీస్తూ, వరంగల్ నగర మహిమాన్విత చరిత్రను కొత్త దృక్కోణంలో పరిచయం చేసిన ఈ గ్రంథం తెలంగాణ సంస్కృతి, వారసత్వ గాథలో చిరస్మరణీయంగా నిలవనుంది.

# గోరా జీవిత సర్వస్వం హేతువా దానికే అంకితం

హేతువాదం అనే తాత్విక విధానాన్ని విశ్వసించి అనుసరించే వారిని హేతువాదులు అంటారు. హేతువు అంటే కారణం అని అర్థం. ఏదైనా ఒక విషయాన్ని గుడ్డిగా విశ్వసించకుండా దానికి కారణాలను అన్వేషించడం లేదా ఆరా తీయడాన్ని హేతువాదం అంటారు. జ్ఞానానికి లేదా ఋజువుకు "హేతువు" లేదా "కారణం" అనేది మాత్రమే నమ్మదగిన ఆధారం అని భావించే తాత్విక ధోరణిని హేతువాదం అంటారు. హేతువాదానికి శాస్త్రీయ దృక్పథం పునాది. మానవుడే కొలమానం, మనిషి అన్నిటికీ మూలం అనే మూల సూత్రాలతో హేతువాదం ఆవిర్భవించింది. గోరా'గా ప్రసిద్ధులైన గోపరాజు రామచంద్రరావు నాస్తికుడిగా, హేతువాదిగా, గాంధేయవాదిగా తెలుగు వారందరికీ సుపరిచితులు. ఆయన దృష్టిలో ఆస్తికత, హేతు వాదం రెండు భిన్న ధ్రువాలు. నేటి సమాజంలో అగ్ర, నిమ్న జాతులనే వర్ణ బేధాలు, అంధ విశ్వాసాలు పెరగటానికి ఆస్తికతే కారణం అని ఆయన గట్టి నమ్మకం. మానవులందరూ ఒకటే అన్న భావం పెరగాలంటే , అది ఒక్క నాస్తికవాదం వల్లనే సాధ్యమని విశ్వసించి, నాస్తికభావాల ప్రచారం కోసం తన జీవితమంతా వెచ్చించారు గోరా. పెళ్ళికి ముందే సెక్స్ పై అవగాహనలు, కుటుంబ నియంత్రణ, వీటితో పాటు అప్పటి తెలుగు సమాజంలో ఎన్నో విప్లవా త్మక మార్పులను తెచ్చిపెట్టిన ఘనత గోరాదే. గోరా ప్రస్తుత ఒరిస్సా రాష్ట్రంలో ఉన్న ఛత్రపూర్ అనే కుగ్రామంలో, 1902, నవంబరు 15 న ఉన్నత కుల హిందూ కుటుంబంలో వెంకట సుబ్బారావు, రాజ్యలక్ష్మి దంపతులకు జన్మించారు. పర్లాకిమిడిలో ప్రాథమిక విద్యాభాసం పూర్తిచేసిన తర్వాత 1913లో పిఠాపురం రాజా కళాశాల ఉన్నత పాఠశాలలో చదివారు. 1920లో పిఠాపురం రాజా అనుబంధ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తిచేసిన గోరా, అప్పుడే ప్రారంభమౌతున్న సహాయ నిరాకరణోద్యమంలో కాలూనారు. 1922లో మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో వృక్షశాస్త్రంలో బి.ఏ చేశారు. రామచంద్రరావు వృక్ష శాస్త్రంలో డిగ్రీ చదివి, మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో అదే శాస్త్రంలో మాస్టర్ డిగ్రీలో ఉత్తీర్ణుడయ్యారు. 1922 లో సరస్వతిని ఆమె 10 ఏళ్ళ ప్రాయంలోనే వివాహం చేసుకున్నారు. మధురలోని మిషన్ కళాశాలలో అధ్యాపకుడిగా చేరాడు. కోయంబత్తూరు వ్యవసాయ కళాశాలలో ప్రత్తి పరిశోధనా సహాయకుడిగా, తర్వాత కొలంబోలోని ఒక కళా శాలలో జీవశాస్త్ర అధ్యాపకునిగా, 1928లో కాకినాడ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేశారు. తాను నడిచే మార్గం తండ్రికి ఇష్టం లేకపోవడంతో 1928 లో భార్య, పిల్లలతో ఇంటిని వదిలేసి వచ్చారు. స్వతంత్ర భావాలుగల గోరా ఎక్కడా ఉద్యోగంలో నిలువలేక పోయారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా లాంటి ఉద్యమాలలో పాల్గొని బ్రిటిష్ ప్రభుత్వపు జైళ్లలో కఠిన శిక్షలు అనుభవించారు. గోరా అనేక రచనలను చేశారు. సంఘం, ఆర్థిక సమత అనే పత్రికలను నడిపారు వర్ణవ్యవస్థ, అంటరానితనం మీద తన యుద్ధాన్ని ప్రకటించిన గోరా 1940 లోఆయన భార్యతో కలసి నాస్తిక కేంద్రాన్ని, కృష్ణా జిల్లాలోని ఒక గ్రామంలో ప్రారంభించారు. దేశ స్వాతంత్ర్యం సందర్భంగా, 1947 లో, కేంద్రాన్ని విజయవాడకు తరలించారు. 1944లో మహాత్మా గాంధీ కోరిక మేరకు అఖిల భారత కాంగ్రెస్ ఆర్గనైజర్‌గా అలహాబాద్, ఢిల్లీలలో పనిచేశారు. స్వాతంత్ర్య




సమరయోధుని గానేకాక, సాంఘిక, ఆర్థిక సమానత్వ సాధనకు, మూఢ నమ్మకాల నిర్మూలనకు, ప్రజల్లో శాస్త్రీయ దృష్టిని పెంపొందించ డానికి, వయోజన విద్యా వ్యాప్తికి, కుల, మత తత్వాల నిర్మూలనకు అనితర కృషి గోరా సల్పారు. గాంధీతో నాస్తికత్వంపై చర్చలు జరిపి, అస్పృశ్యతా నిర్మూలన కోసం కృషి చేసారు. దళితుల దేవాలయ ప్రవేశాన్ని, సమష్టి భోజనాలను, వివాహాలను విస్తృతంగా ఆయన నిర్వహించారు.ఆయనకు తొమ్మిది మంది సంతానం. సంతానానికి ఆయన సందిర్భోచితంగా పేర్లు పెట్టారు. ఉప్పు సత్యాగ్రహం కాలంలో పుట్టినందున లవణం, భారతీయులు చట్టసభలలో నిలిచి గెలిచిన కాలంలో పుట్టినందున విజయం, రెండవ ప్రపంచ యుద్ధకాలంలో పుట్టినందున ఒక కుమారునికి సమరం, మరొక కుమారునికి నియంత. తొమ్మిదవ సంతానానికి నౌవ్ గా పేర్లు పెట్టారు. హిందీ భాషలో నౌవ్ అంటే తొమ్మిది అని అర్థం. కుమార్తెలు మనోరమ, మైత్రి, విద్య. గోరా 25 ఏళ్ళ వయసు వరకు అస్తికుడే. తరువాత నాస్తిక సిద్ధాంతాలతో జీవితాంతం కృషి సల్పిన గోరా జీవితమే ఒక ఆదర్శం. ఆయన తన భార్యకి గర్భం వచ్చిన ప్రతిసారీ గ్రహణ సమయంలో గర్భవతిగా ఉన్న ఆమెను బయటకి తీసుకొని వెళ్లి తిప్పేవారు. గ్రహణం సమయంలో గర్భిణులు బయట తిరిగినంత మాత్రాన పుట్టబోయే పిల్లలకు గ్రహణం మొర్రి రాదు, అని నిరూపించటానికి. గోరా తన సంతానం అందరికీ, వారివారి అభీష్టం మేరకు, వర్ణాంతర వివాహాలు 'నాస్తిక పద్ధతిలో' జరిపించారు. ప్రముఖ కవి, దళిత కులానికి చెందిన గుర్రం జాషువా కూతురైన హేమలతను, తన కుమారుడైన లవణంకు వివాహం జరిపించిన ఆదర్శవాది గోరా. చెప్పింది చేసి చూపించిన మహనీయుడు ఆయన. 1970 లో బోస్టన్ లోనూ,1974లో హాలండ్ లోని అంష్టర్డాంలో జరిగిన అంతర్జాతీయ హ్యూమనిష్టు మహాసభలలో గోరా పాల్గొన్నారు. తెలుగులో ఒక వార పత్రిక 'సంఘం' ను స్థాపించి, దాని ద్వారా తన ఆశయాలను, లక్ష్యాలను ప్రజలలో విశేషంగా ప్రచారం చేశారు. గొప్ప సంఘసంస్కర్త, మానవతావాది, నాస్తిక ఉద్యమ నాయకుడు, హేతువాది అయిన గోరా, 26 -07 -1975 న విజయవాడ లోని నాస్తిక కేంద్రంలో ప్రసంగిస్తూ మర ణించారు. గోరా శతజయంతి సందర్భంగా 2002 లో భారత ప్రభుత్వం, తపాలా బిళ్ళను విడుదల చేసింది. నాస్తికత్వం (దేవుడు లేడు), దేవుని పుట్టు పూర్వోత్తరాలు, జీవితం నేర్పిన పాఠాలు, నేను నాస్తికుడిని, సృష్టి రహస్యం, సంఘ దృష్టి, ఆర్థిక సమానత్వం, నాస్తికత్వం – ప్రశ్నోత్తరాలు, నాస్తికత్వం – ఆవశ్యకత తదితర రచనలు చేశారు. ఆయన కోడలైన శ్రీమతి హేమలతా లవణం తన తండ్రి జాషువా రచనలను వెలుగులోకి తెస్తూ, మామగారైన గోరా స్థాపించిన 'నాస్తిక కేంద్రాన్ని' కూడా సమర్ధవంతంగా నడిపారు. ఆమె కూడా 19 -03 -2008 న నాస్తిక కేంద్రం, విజయవాడ లోనే మరణించారు.

# సంఘ సంస్కర్త ఆచార్య వినోబా భావే

వినోబా భావే (1895–1982) భారత దేశంలో ఆధ్యాత్మికత, సామాజిక, గ్రామీణ పునరుద్ధరణకు అపార కృషి చేసిన మహనీయుడు. ఆయన గాంధీయేతర కాలంలో కూడా గాంధీజీ ఆశయాలను జీవితమంతా పాటిస్తూ, సమాజ సుభిక్షత కోసం తన జీవితాన్ని అంకితమిచ్చారు. వినోబా భావే మహాత్మాగాంధీ శిష్యుడిగా, సార్వజన సౌభ్రాతృత్వం, శాంతి, సామాజిక సమానత్వం కోసం తన జీవితంలో ఎన్నో కార్యక్రమాలు చేశారు. వినోబా భావే 1895 సెప్టెంబర్ 11న మహారాష్ట్ర లోని గగోడా గ్రామంలో జన్మించారు. చిన్నప్పటి నుంచే ఆయనలో ఆధ్యాత్మికత పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండేది. ఆయన తల్లి రుక్మిణీదేవి తనకు ఆధ్యాత్మికత మరియు మతంపై ప్రేమను పెంచగా, తండ్రి నారహరి శాస్త్రి గణితం, శాస్త్రాల పట్ల ప్రేరణను అందించారు. ఆయన ముంబైలో విద్య నభ్యసించి నప్పటికీ, గ్రంథాలపై, భక్తి మార్గంపై ఉన్న ఆసక్తి కారణంగా ఆయా రంగాల్లో అభ్యాసం కొనసాగించారు. 1916లో వినోబా మహాత్మా గాంధీని కలుసుకున్నారు. గాంధీజీ ఆత్మనిబద్ధత, సత్యం, అహింసా వంటి సిద్ధాంతాల పట్ల వినోబాను ప్రేరేపించారు. ఈ కలయికతో వినోబా తన జీవితాన్ని సార్వజన సేవకు అంకితం చేస్తూ గాంధీజీ ఆశయాలను స్వీకరించి నడిచారు. గాంధీజీ వినాయక నరహరి భావేను "వినోబా" అని నామకరణం చేశారు. గాంధీజీ మరణం తర్వాత వినోబా భావే భారత స్వాతంత్ర్యోద్యమంలో, ఆత్మ నిర్భర గ్రామాల రూప కల్పనలో మరింత చురుకుగా పాల్గొన్నారు. 1951లో వినోబా భావే ఆంధ్రప్రదేశ్ లోని పోచంపల్లి గ్రామంలో భూదాన్ ఉద్యమాన్ని ప్రారంభించారు. భూస్వాముల వద్ద ఉన్న భూమిలో కొంత భాగాన్ని పేదలకు దానం చేయాలని ప్రజలను కోరుతూ వినోబా భారత దేశమంతా యాత్ర చేశారు. ఇది సామాజిక న్యాయానికి, భూముల పునరాగమనం కోసం వినూత్న మార్గం అయింది. ఈ ఉద్యమం వల్ల దేశ వ్యాప్తంగా దాదాపు 40 లక్షల ఎకరాల భూమి పేదలకు లభించింది.

# ప్రభుత్వ పాఠశాలలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 14(వుదయం ప్రతినిధి):భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మహాదేవపూర్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల బాలుర ఉన్నత పాఠశాలలలో స్వయంపరిపాలన దినోత్సవం ఏర్పాటు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పిల్లలే ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా వ్యవహరించిన పాఠాలు బోధించరు అలాగే జిల్లా విద్యాధికారిగా, మండల విద్యాధికారిగా కూడ పిల్లలే భాధ్యతలు నిర్వహించి వేడుకలను ఘనంగా నిర్వహించారు.బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాస్ రెడ్డి విజేతలకు బహుమతి అందించి స్వీట్లు పంపిణీ చేసారు మరోవైపు బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనిల్ కుమార్ విజేతలకు బహుమతి అందించి స్వీట్లు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి తిరుపతి రెడ్డి, రాజయ్య, రమేష్,లచ్చయ్య, అనిల్ కుమార్, సమ్మయ్య, అనిత షాజహా, కవిత, కిరణ్ కుమార్, కోటేశ్వర్లు,శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,సరితా, మధు, సుధారాణి, సరిత దేవి, ఓలి పాషా, రజిత, లీలారాణి, ప్రసూనా, సమ్మయ్య, వీరేశం,వ్యార్ణివం,దీపిక, సహీదాబేగం,అజమత్ పాషా, ఆంజనేయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు డిటిడిఓ ఆఫీసర్ను నియమించాలి.



**ఎలాంటి ఆంక్షలు లేకుండా పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలి. అంట రుణాల అందించాలి.తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం.రాజేందర్.**

భూపాలపల్లి ,నవంబర 14 (వుదయం ప్రతినిధి):..జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు డిటిడిఓ ఆఫీసర్ని నియమించాలనీమహదేవపూర్ కేంద్రంగా ఉన్న మాడ కార్యాలయం కు ఏ పి ఓ ను నియమించి సేవలందించాలని, ఎలాంటి ఆంక్షలు లేకుండా పోడు రైతులందరికీ పోడుపట్టాలి ఇవ్వాలని.ఆర్ వో ఎఫ్ ఆర్ అటవీ పట్టాలు పొందిన రైతులందరికీ ప్రభుత్వంమే పంట రుణాలు ఇప్పించాలనీ.తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం.రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి ప్రజావానికి వెల్లి ప్రజావాణి నోడల్ ఆఫీసర్ శ్రీ దివ్య దేవరాజన్ తో మాట్లాడి ఈ సమస్యలను వివరించి వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా పోలం రాజేందర్ మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సుమారు యాభై వేలకు పైగా ఆదివాసి గిరిజన లు ఉన్న జిల్లా ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు గిరిజన అభివృద్ధి కార్యాలయం కేటాయించి అధికారిని నియమించలేదంటే ఆదివాసులు లేరనుకుంటుందా లేదా పాలకులు వివక్ష చూపుతున్నారా అని ప్రశ్నించారు.

# నవీన్ యాదవ్ గెలుపు కాంగ్రెస్ సంబరాలు



పెద్దవంగర, నవంబర్ 14 (వుదయం ప్రతినిధి):జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో నాయకులు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుతో పార్టీకి నూతనోత్సాహం వచ్చిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు రంగు మురళి, బానోత్ గోపాల్ నాయక్, బానోత్ సీతారాం నాయక్, అనపురం శ్రీనివాస్, ఆవుల మహేష్, బోనగిరి లింగమూర్తి, ఏదునూరి రాములు, జగ్గు నాయక్, అంజయ్య, వినోద్, రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘాల జె ఏ సి ఆధ్వర్యంలో సమావేశం




బెల్లంపల్లి, నవంబర్14 (వుదయం ప్రతినిధి) : సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దు చేసి, వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతిని ఉప సంహరించాలనితెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి పోశం, టియుసిఐ జిల్లా గౌరవ అధ్యక్షులు దేవరాజు అన్నారు. శుక్రవారం మంచిర్యాల పట్టణంలో జె ఏ సి సమావేశం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. సహజ మరణానికి ఐదు లక్షలు ఇచ్చి, రెన్యువల్ కానీ 13 లక్షల వెల్ఫేర్ బోర్డు కార్డులను వెంటనే రెన్యువల్ చేయాలని కోరారు. పెండింగ్ క్లెయిమ్స్ కు నిధులు విడుదల చేయాలనీ పెట్టిన తీర్మానాన్ని అన్ని సంఘాలు బలపరుస్తూ మాట్లాడి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. నవంబర్ 25 న జిల్లా కలెక్టరేట్ల వద్ద జెఎసి ధర్నాలు డిసెంబర్ 5న చలో లేబర్ కమిషన్ ఆఫీస్ హైదరాబాద్. అన్ని రకాల నిర్మాణరంగా కార్మికులు కర్షకులు, అన్ని యూనియన్లు కలిసి సంయుక్తంగా ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అగ్గు మహేష్, తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి యోసేపు, బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆవునూరి రాజు, అధ్యక్షులు రామగిరి వెంకన్న, ఉపాధ్యక్షులు లింగంపల్లి లింగన్న, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# జన్నారంలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



జన్నారం, నవంబర్ 14(వుదయం విలేకరి) జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన సందర్భంగా జన్నారం పట్టణంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు వారు శుక్రవారం కవ్వాల్ చౌరస్తా వద్ద టపాసులు కాలుస్తూ సంబరాలు చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ప్రజా పాలనపై నమ్మకంతో ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ముజాఫర్ అలీ, మేకల మాణిక్యం, సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, సుభాష్ రెడ్డి, మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ మచ్చ శంకరయ్య, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు అజ్మీరా నందు నాయక్, మామిడిపల్లి ఇందయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్మత్ ఖాన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి గణేష్, దాముక కరుణాకర్, ముత్యం సతీష్, పాదం రాకేష్, దుర్గం గంగాధర్, పద్మారావు, శేషు రావు,ప్రదీప్. బెడద సత్తయ్య, లాకావత్ తిరుపతి, గాజుల సత్తయ్య, సోషల్ మీడియా మండది ననేశ్వర్,షాకీర్ అలీ, బోడ రవి నాయక్, మహమ్మద్, చంద్రయ్య, నాయిని రమేష్, వాసాల భాస్కర్, కంప సుధీర్ కుమార్, ధర్మ నాయక్, ఈర్నాల గంగన్న, షాహిన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 14(వుదయం ప్రతినిధి):రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు ప్రక్రియను పూర్తిస్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు సీసీఐ అధికారులను ఆదేశించారు.శుక్రవారం చిట్యాల మండలంలోని ఆంజనేయ ఆగ్రో ఇండస్ట్రీస్ కాటన్ అండ్ జిన్నింగ్ మిల్లు, బాల మురగన్ మిల్లుల్లో పత్తి కొనుగోళ్లను పరిశీలించారు. పత్తి తేమ శాతం, తూకం (కాంటా), రైతుల నమోదు వివరాలు, కాపాస్ కిసాన్ యాప్‌లో నమోదులు వంటి అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖీ మాట్లాడిన కలెక్టర్, కొనుగోలు సమయంలో ఎదురవుతున్న సమస్యలు, సౌకర్యాలు, మిల్లుల వద్ద లేబర్ అందుబాటు, తూకం పద్ధతి వంటి అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని శాఖలు సమన్వయంగా పనిచేస్తూ కొనుగోలు త్వరితగతిన సాగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.పత్తి విక్రయాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయో తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్వయంగా చిట్యాల జిన్నింగ్ మిల్లు తనిఖీ చేసి పత్తి రైతులతో మాట్లాడారు. మీ పేరేంటి పత్తి విక్రయంలో ఏమైనా ఇబ్బందులు వస్తున్నాయా? అని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పత్తి కొనుగోళ్లు సజావుగా కొనసాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ సూచించారు. పత్తి కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, తహసీల్దార్ ఇమామ్ బాబా, సీసీఐ ఇంచార్జి పట్టాభి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు సంబరాలు





హనుమకొండ, నవంబర్ 14 (వుదయం జిల్లా ప్రతినిధి) "అభివృద్ధి కి ప్రజలు పట్టం కట్టర్. అదే విధంగా రాబోయే రోజులలో కూడ కాంగ్రెస్ పార్టీ మంచి భవిష్యత్ ఉంటుంది. ఈ రోజు హన్మకొండ అదాలత్ కోర్ట్ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ హన్మకొండ జిల్లా చైర్మెన్ లాడే. రమేష్ అడ్వకేట్ ఆధ్వర్యంలో కోర్ట్ లో స్వీట్స్ పంచి సంబరాలు జరుపుకోవటం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ టీపీసీసీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తోగరు. జగన్మోహన్ రేడ్డి, టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర వైస్ –చైర్మెన్ నల్ల. మహాత్మా, వరంగల్ జిల్లా కోర్ట్ %ట్రా% పోతారాజు. రవి, హన్మకొండ సాబ్ కోర్ట్ తోట. రాజుకుమార్, టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల. రమేష్, టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రజోజు. వేణుగోపాల్, సూర్య రావు, రమేష్, ఆశీర్వాదం, ప్రదీప్ కుమార్, హన్మకొండ వైనలా. వినోద్ కుమార్, సిద్దు నాయక్, నునవత్. రమేష్, అనిల్ నాయక్, గొనె. పృథ్వి రాజు రేడ్డి, శ్రీనివాస్, సతీష్ ,శివ,మంతపురి. రమేష్ తదితరులు పాలుగోన్నారు.

# రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు స్లేట్ విద్యార్థి



జన్నారం, నవంబర్ 14(వుదయం విలేకరి) రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు స్లేట్ పాఠశాల విద్యార్థి డి.సాహిత్ ఎంపికయ్యాడని స్లేట్ పాఠశాలల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో శుక్రవారం రోజున నిర్వహించిన జోనల్ స్థాయి అండర్ 14 విభాగంలో చెస్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థి సాహిత్ ను చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి తో పాటు డైరెక్టర్ ఏనుగు రజిత రెడ్డి, ప్రిన్సిపాల్ లు శిరీన్, శ్రీదేవి,పిఈటి లు సంతోష్, నాగేష్, జోష్ణ, ఉపాధ్యాయుడు కృష్ణ అభినందించారు.

# ఎమ్.కే సంఘం జిల్లా అధ్యక్షునికి ఘన సన్మానం



ఖానాపూర్, నవంబర్ 14(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం, ఉట్నూరు మండలం, నిజమాబాద్ జిల్లా మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మపురి సంజయ్ ని ఉట్నూర్ డివిజన్ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శుక్రవారం రోజున వారు క్యాంపు కార్యాలయంలో సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులందరు అన్ని రంగాలలో రాణించి ఐక్యతతో ఉండాలని కోరారు.సన్మానించిన వారిలో మున్నూరు కాపు ఉట్నూరు డివిజన్ సంఘం నాయకులు డివిజన్ అధ్యక్షులు బొడ్డు కిరణ్, గౌరవ అధ్యక్షులు నాగన్న, నల్లోల్ల చంద్రకాంత్, ఉపాధ్యక్షులు ధరణి రాజేష్,కందుకూరి విజయ్, సిద్ధం నవీన్ లు ఉన్నారు.

# చిల్డ్రన్స్ డే విద్యార్థులకు టై బెల్టు బ్యాడ్జి ల పంపిణీ.




రాయపర్తి నవంబర్ 14 (వుదయం ప్రతినిధి ):మండలంలోని కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు టై, బెల్టు బ్యాడ్జి లను బహూకరించడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కొనతంపద్మలత అధ్యక్షత వహిస్తున్న సమావేశ ఉద్దేశించి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లో ఉందని ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో మెలిగి దేశానికి మంచి పేరు తీసుకురావాలని నెహ్రూ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామిరెడ్డి ఆచార్య,సత్యనారాయణ కటకం రఘు,శ్యామ్ సుందర్,

నాగరాజు స్వామి,బొజ్యా నాయక్, శివ కృష్ణ,రాజు, వీరస్వామి ఉపాధ్యాయినీలు శ్రీదేవి, అనిత రాణి, ఉషారాణి, రమ,రాధిక తదితరులుపాల్గొన్నారు.

# జంతు సంరక్షణ చట్టాల అమలుకు చర్యలు,

**జంతువుల సంరక్షణ అందరి బాధ్యత,**
**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**




నాగర్ కర్నూల్ నవంబర్ 14(వుదయం ప్రతినిధి)జంతు సంరక్షణ చట్టాలను కఠినంగా అమలు చేసి, వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో %బ్రూజూ% సభ్యులు, పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారులు, మున్సిపల్ మరియు పోలీసు శాఖల ప్రతినిధులు, స్థానిక సంస్థల ప్రతినిధులు కలిసి జంతు సంక్షేమంపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జంతు సంక్షేమ కార్యక్రమాల అమలు, జంతువుల అక్రమ రవాణా నిరోధం, వధశాలలు మరియు పశువుల మార్కెట్లలో సౌకర్యాల మెరుగుదల, తాగునీటి ఏర్పాట్లు, జంతు ఆశ్రయాల నిర్మాణం, అలాగే అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి మున్సిపాలిటీలలో %ాదీజ% కేంద్రాల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ%ా%. జంతువులపై హింస జరగకుండా ప్రభుత్వం రూపొందించిన చట్టాలను కఠినంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల్లో జంతువుల పట్ల దయ, కరుణ పెంపొందించేందుకు పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహించాలని విద్యాశాఖను ఆదేశించారు. జంతువులను వాహనాల్లో రవాణా చేసే సమయంలో గాయాలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వాహన పరిమితికి లోబడి రవాణా చేయరాదని స్పష్టం చేశారు. ఆవులు, దూడలు, గేదెలను వధించడం పూర్తిగా నిషేధమని గుర్తుచేశారు. పశువుల రవాణా పై పోలీసులు ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సూచించారు.జంతువులు, పక్షులకు, ఎవరైనా హాని చేస్తే జంతు హింస నివారణ చట్టం , ప్రకారం శిక్షలు తప్పవని జిల్లా కలెక్టర్ తెలిపారు. జంతువులకు ఆహారం, తాగునీరు అందించడం, పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించడం బాధ్యత అన్నారు. తెలకపల్లి, అచ్చంపేట, బిజినపల్లి సంతల్లో జంతువులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి మున్సిపాలిటీలో వధశాలలు ఏర్పాటు చేసి అధికారుల పర్యవేక్షణలో వధ జరగేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. పశువైద్య అధికారులు, మున్సిపాలిటీలు మరియు పోలీసు అధికారుల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం, పశువుల మార్కెట్లలో సౌకర్యాల మెరుగుదల మరియు తాగునీటి సదుపాయం, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, సిపిఓ సుజాత, డి.ఎస్.పి బుర్రి శ్రీనివాసులు, సెక్టోర్ల అధికారి బడపటి వెంకటయ్య వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ లో కాంగ్రెస్ భారీ సంబరాలు . ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి



మహబూబ్ నగర్ ,నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలు స్పష్టంగా ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకే కొనసాగుతున్నట్లు వెల్లడించాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 వేల భారీ మెజారిటీతో ఘన విజయాన్ని సాధించడంతో పార్టీ కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిసిసి కార్యాలయం నుండి న్యూటన్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని విజయోత్సవా జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, "జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విజయం మా పార్టీపై ప్రజల్లో ఉన్న విశ్వాసానికి ప్రతీక అని, ఈ విజయంతో మాపైన బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో హైదరాబాద్‌ను ప్రజలకు అవసరమైన సౌకర్యాలతో, మెరుగైన అవకాశాలతో కూడిన మహానగరంగా తీర్చిదిద్దే కార్యక్రమాలకు ముఖ్యమంత్రి పథక రచన చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రపంచ దిగ్గజ కంపెనీలు అన్ని కూడా హైదరాబాద్ కు వస్తున్నాయి, తద్వారా లక్షలాది మందికి ఉద్యోగావకాశాలు, ఉపాధి అవకాశాలు వస్తాయని ఆయన స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తాం అని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిద నీ ఆ పార్టీకి ఇప్పుడు ప్రజల్లో నమ్మకం లేదని జూబ్లీహిల్స్ తీర్పు స్పష్టంగా చెబుతోంది" అని ఎమ్మెల్యే తెలిపారు ఈ ఉప ఎన్నికలు పూర్తిగా పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగాయని, ప్రభుత్వం ఎన్నికల సంఘానికి పూర్తి స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఇకపై ఏ ఎన్నిక జరిగినా కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ,బిఆర్ఎస్ ఎంత కుట్రలు చేసినా, ఎంత ప్రచారం చేసినా ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకే అని, జూబ్లీహిల్స్ ఫలితం ఈ వాస్తవాన్ని మరోసారి రుజువు చేసింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, టి పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్,వినోద్ కుమార్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, , డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, నాయకులు సాయిబాబా,

ఐఎన్టీయుసి రాములు యాదవ్, ప్రవీణ్ కుమార్, టంకర కృష్ణయ్య యాదవ్, అవేజ్, సంజీవరెడ్డి, ఫయాజ్, అజ్మత్ అలి, అర్షద్, కిషన్ నాయక్, పీర్ మహ్మద్ సాదిక్, లీడర్ రఘు, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరంలో దేశభక్తిని పెంపొందించేందుకు యూనిటీ మార్చ్

**ఉక్కుమనిషి ఆశయాలను నెరవేర్చడమే ప్రధాన లక్ష్యం**

**నేడు జిల్లా కేంద్రం లో యూనిటీ మార్చ్**

**మేరా యువ భారత్ కోఆర్డినేటర్ కోట నాయక్**



నాగర్ కర్నూల్. నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): నాడు భారతదేశంలోని 500 కు పైగా ఉన్న సంస్థానాలను భారత్లో విలీనం చేసి భారత ఐక్యతను చాటిచెప్పిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా యూనిటీ మార్చ్ కార్యక్రమాన్ని చేపట్టిందని, అందులో భాగంగానే శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో

యూనిటీ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మేరా యువ భారత్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కోట నాయక్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కన్వీనర్ నాగేంద్రం గౌడ్, కోకన్వీనర్లు విజేందర్ రెడ్డి నరసింహ తదితరులతో కలిసి కోట నాయక్ మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశానికి తొలి హోంమంత్రిగా ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశ భూభాగాలను ఏకం చేశారని, మనమంతా వారి కలలను ఏకం చేయాలని ఆయన దేశాన్ని భౌగోళికంగా ఏకం చేస్తే మనం హృదయాలను మనసులను ఏకం చేయాలని ఏకైక లక్ష్యంతో భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలలో యూనిటీ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రధాన సంకల్పమైన భారతదేశం ఒకటే విడదీయరానిదని ఎప్పటికీ విడదీయరానిదనే అంచెంచల నమ్మకంతో ఉన్న ఉక్కుమనిషి లక్ష్యసాధన కోసం నేటి యువత ముందుకు సాగాలని ఏకైక లక్ష్యంతో ఆయన 150 వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన ఆశయాన్ని నేటి తరానికి తెలియజేసేందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ అక్టోబర్ 6న కేంద్ర యువజన క్రీడా వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో యూనిటీ మార్చ్ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని దేశంలోని అన్ని జిల్లాలలో మేరా యువభారత్ కేంద్రాల ద్వారా నిర్వహిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే ఈనెల 15న శుక్రవారం నాగర్ కర్నూల్ పట్టణంలో ఉదయం 9 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో యువత పరుగు ప్రారంభమై కొల్లాపూర్ చౌరస్తా వరకు కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ తో పాటు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రారంభమైన యూనిటీ మార్చ్ కార్యక్రమం ద్వారా జిల్లా స్థాయిలో ప్రతి ప్రాంతం నుండి ఐదుగురు చొప్పున రోడ్డు మార్గంలో నవంబర్ 25 నాటికి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మించిన కరమ్ సద్ కు చేరుకొని అక్కడి నుండి నాలుగు బృందాలుగా ఏర్పడి ఢిల్లీ జైపూర్ నాగపూర్ ముంబై గుండా వెళ్తాయని తెలిపారు. ఈ నాలుగు ప్రాంతాల నుండి బయలుదేరిన బృందాలు సర్దార్ పటేల్ జన్మస్థలమైన కరమ్సద్ కు రాజ్యాంగ దినోత్సవం అయిన నవంబర్ 26న చేరుకొని అక్కడి నుండి ఐక్యత విగ్రహం వరకు 152 కిలోమీటర్లు పాదయాత్ర కొనసాగిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా యువత పరుగులో పాల్గొన్న యువకులు ఆత్మనిర్భర్ భారత్ అనే ప్రతిజ్ఞను చేస్తారని తెలిపారు. నాటి తరం కలను ఆత్మ నిర్భర్ మరియు విక్షిత్ భారత్ గా మార్చడం మన ధర్మం మన బాధ్యత అనే నినాదంతో కొనసాగుతుందని తెలిపారు. శుక్రవారం నాగర్కర్నూల్ పట్టణంలో నిర్వహించే యూనిటీ మార్చ్‌లో జిల్లాలోని యువకులు, విద్యార్థులు మేధావులు పెద్ద సంఖ్యలో రాజకీయాలకు, సంఘాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు.

ఆసిఫాబాద్ ,నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. కాగజ్ నగర్ పట్టణ మరియు రూరల్ మండలానికి సంబంధించిన 122 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్లి కోసం ప్రభుత్వం లాంఛనంగా ఇస్తున్న ఈ మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.కాగజ్ నగర్ పట్టణ అభివృద్ధి కోసం అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ కింద రూ. 18.70 కోట్లు మంజూరు అయ్యాయని, త్వరలోనే పట్టణంలోనీ అన్ని వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి కృషి చేస్తామని, పట్టణంలో పారిశుధ్యం మెరుగుపడేందుకు కూడా మున్సిపల్ అధికారులు కృషి చేయాలని తెలిపారు.ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మార్వో మధుకర్, కమిషనర్ రాజేందర్, పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ, మండల అధ్యక్షులు పుల్ల అశోక్, మాజీ కౌన్సిలర్ బాల్క శ్యామ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండ తిరుపతి, ధోతుల శ్రీనివాస్, తిరుపతి, శ్రీనివాస్, సంపత్, సౌరబ్, కోట వేణు, కార్తీక్, సుమన్, రేహన్, మాజిద్, సదానందం, గణపతి తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతా మార్చ్ ను ప్రారంభించిన ఆదిలాబాద్ ఎంపి పార్లమెంట్ గోడెం నగేష్.



ఆసిఫాబాద్ నవంబర్ 14 (వుదయం ప్రతినిధి )కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కాంప్లెక్స్ నుండి కుమురం భీం విగ్రహం మీదుగా మళ్లీ కలెక్టరేట్ వరకు సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఐక్యతా మార్చ్ నిర్వహించడం జరిగింది.జిల్లా యువజన సర్వీసుల, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, వివిధ శాఖలకు చెందిన అధికారులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయి పటేల్ స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ దేశ పురోభివృద్ధికి విద్యార్థుల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు. 555 రాజ్యాల విలీనంతో ఏర్పడ్డ భారతదేశం ఈ రోజు అవిచ్ఛిన్నంగా ఉందంటే అది సర్దార్ వల్లభాయి పటేల్ చూపించిన చొరవతోనే సాధ్యమైందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ఆఫీసర్ శైలి, డీఆర్ఓ లోకేశ్వర్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ రమాదేవి, భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, మాజీ జిల్లా అధ్యక్షులు డా.కొత్తపల్లి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్ రావు, కోట్నాక విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు అరిగెల మల్లికార్జున్, కోవ విజయ్, సిర్పూర్ అసెంబ్లీ కన్వీనర్ వీరభద్ర చారి, ఆంజనేయులు గౌడ్, మురళి, అరుణ్ లోయ, చక్రపాణి, విశాల్, సుచిత్, అనిల్, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నిదర్శనం



బెల్లంపల్లి, నవంబర్14 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని అందుకు నిదర్శనమే జూబ్లీహిల్స్ విజయం అని తాండూరు మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈసా పేర్కొన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన సందర్భంగా తాండూరు ఐబీలో టపాసులు పేల్చి స్వీట్లు పంచి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని, అందువల్లే ఈ గెలుపు సాధ్యం అయిందని తెలిపారు. ఉప ఎన్నిక కాంగ్రెస్ రెండేళ్ల పాలనకు నిదర్శనం అని, కాంగ్రెస్ పరిపాలనపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 90 శాతం సీట్లు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో తాండూరు అభివృద్ధిలో దూసుకుపోతోందని హర్షం వ్యక్తం చేశారు. మరో 8 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



బెల్లంపల్లి, నవంబర్ 14, (వుదయం ప్రతినిధి) ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను పూర్తి స్థాయిలో కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాసిపేట మండలం పెద్దనపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి శాంతి కపోతాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలను సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడలు ఇతర అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, తదనుగుణంగా అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉన్నత చదువులకు పాఠశాల విద్య పునాది వంటిదని, పాఠశాలలలో విద్యార్థులకు ఏకాగ్రత, క్రమశిక్షణ అలవాటు చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఉపాధ్యాయుల సమన్వయంతో పిల్లల భవిష్యత్తుకు మంచి బాటలు వేయాలని తెలిపారు. పాఠశాలలో విద్య అభ్యసించిన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి దోహదపడటంతో పాటు ఖాళీ సమయంలో విద్యార్థులకు చదువు ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి గుర్రం రాజేష్ గౌడ్ తన సొంత ఖర్చుతో పాఠశాలలో బోర్, పింఛన్ తో కూడిన ప్రహరీతో పాటు విద్యార్థులకు సౌకర్యవంతంగా త్రాగునీటి సదుపాయాన్ని కల్పించడం అభినందనీయమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ ఘన విజయం

**కాంగ్రెస్ నాయకుల సంబరాలు**





ధర్మపురి నవంబర్ 14(వుదయం విలేకరి):ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందడంతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్థానిక నంది చౌక్ వద్ద టపాసులు పేల్చి సంబరాలు చేశా రు.ఈ సంద ర్భంగా మండల నాయకు లు సం ఘనబట్ల.దినేష్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అంది స్తున్న ప్రజా సంక్షేమ పాలన కు ప్రజలు పట్టం కట్టారని సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీని గెలిపించాయన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వేముల. రాజేష్,చిలుముల.లక్ష్మ ణ్,చిపిరి శెట్టి.రాజేష్,రాందేని.మొగిలి,పాల. గణేష్,దాసరి.పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలంలో చేపడుతున్న ఇంటి నిర్మాణాన్ని ఆపాలని గ్రామస్తుల పిర్యాదు







నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో ప్రభుత్వ స్థలం కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేపడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం మాగి గ్రామస్తులు ఎంపీడిఓ , బాన్సువాడ ఆర్డిఓ కు పిర్యాదు చేశారు. గ్రామంలో ధర్మ శాల వెనుకల గల ప్రభుత్వ భూమిలో గ్రామానికి చెందిన మెంగారం లక్ష్మి భర్త శ్రీనివాస్ కబ్జా చేసి ఇందిరమ్మ ఇంటిని నిర్మిస్తున్నారని తెలిపారు. గతంలో సైతం వేరే వ్యక్తులు ఆ ప్రభుత్వ భూమిని కబ్జాకు పాల్పడగా అధికారులు వచ్చి ఆపారు. ఇప్పుడు అదే భూమిని కబ్జాకు పాల్పడి ఇంటి నిర్మాణం చేపడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మాగి గ్రామస్తులు దరఖాస్తులో పేర్కొన్నారు.

# తెలంగాణలో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్‌దే విజయం

నిజాంసాగర్, నవంబర్ 14(వుదయం ప్రతినిధి): తెలంగాణలో ఎప్పుడు, ఏ ఎన్నికలు వచ్చినా గెలుపు కాంగ్రెస్ పార్టీదేనని మహ్మద్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీంధర్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీవన్‌యాదవ్ గెలుపొందడం పట్ల మండలంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా కాల్చడమే కాకుండా ఒకరినొకరు మిఠాయిలు తినిపించుకుని జై రేవంత్‌రెడ్డి, జై కాంగ్రెస్ పార్టీ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మెన్ నర్సింలు, మహ్మద్‌నగర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట రాజు, యూత్ అధ్యక్షుడు ఆకాష్, మగ్దూంపూర్ అధ్యక్షుడు మోయిన్ ఇఫ్తాకర్ దొర, కుర్మ భూమయ్యయాదవ్, సంఘ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాంపూర్ లో బాలల దినోత్సవం



అందోల్ నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని రాంపూర్ గ్రామంలో శుక్రవారం అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా బాలల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ టీచర్ సైదా బేగం మాట్లాడుతూ నేటి బాలల రేపటి పౌరులు అని విద్యార్థులకు సూచించారు. అందరూ అనుభవించే బాల్యం.. భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం. అభం శుభం తెలియని ఆ పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులు. అందుకు సూచకంగా ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో బాలల దినోత్సవంలు జరుపుకుంటారు. అలాగే మనదేశంలోనూ బాలల దినోత్సవం జరుపుకుంటారు. మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14 న బాలల దినోత్సవం జరుపుకుంటాము. భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున ఈ ఉత్సవం జరుగుతుంది. నెహ్రూకు పిల్లలతో వున్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం జరుపుకుంటారు. పిల్లలు నెహ్రూను చాచా నెహ్రూ అని ప్రేమగా పిలిచేవారు అని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా బిపాషా విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# నష్టపోయిన రైతులకు న్యాయం చేయడమే ఎమ్మెల్యే దొంతి లక్ష్యం

- నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందే విధంగా సర్వే జరుగుతుంది.
- గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగా నష్టపోని రైతులకు సర్వే చేయడం లేదు.
- నష్టపోని వారికి పరిహారం అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు.
- మాజీ ఎమ్మెల్యే పెద్ది మాట్లాడే ముందు ఆలోచన చేసి మాట్లాడితే బాగుండేది.
- నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు.



ఖానాపురం, నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): మొంథా తుఫాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవడమే నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లక్ష్యమని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి మండల రైతులకు ప్రజలకు తెలిపారు. మండలంలోని బుధరావుపేట గ్రామంలోని గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగిడి వెంకటేశ్వర్ల అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ మొంథా తుఫాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతు పంట పొలమును వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర పరిశోధన చేసి నష్టపోయిన ప్రతి రైతును పంట పొలంలో ఫోటో తీసి వ్యవసాయ శాఖ యాప్ లో ఫోటోలను అప్లోడ్ చేసి పకడ్బందీగా నివేదికలను తయారు చేసి నియోజకవర్గ ఎమ్మెల్యే, కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపిస్తున్నట్లు వారు తెలుపుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నష్టపోయిన రైతుల కంటే ఖాళీగా రోడ్లమీద తిరిగే వారికి మరియు గుంట పొలం లేని వారికి నష్టపరిహారం అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వందని తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ గురించి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడితే బాగుండేదని వారు హితువు పలుకుతూ, మీ ప్రభుత్వం లాగా భూమి లేని వారికి రోడ్లమీద తిరిగేవారికి పార్టీలో పని చేసే వారికి కాకుండా తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులకు పార్టీలకు సంబంధం లేకుండా అధికారులు నష్టపోయిన ప్రతి రైతు పంట పొలమును సర్వే చేసి నష్టపోయిన రైతులకు పరిహారం అందే విధంగా అధికారులు నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి పంపిస్తున్నారని వారు మండల రైతులకు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోడె%శీ% ఎల్లాగౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వీరమనేని సాగర్ రావు, మండల మైనార్టీ అధ్యక్షుడు ఎస్కె ముస్తఫా, మండల ప్రధాన కార్యదర్శి ఎస్కె లాల్ సాహెబ్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, బ్లాక్ సభ్యుడు గిరగాని నరసయ్య, ప్రచార కార్యదర్శి పసునూరి పులి వెంకన్న, నాయకులు పసునూరి సోమయ్య, గట్ల సుదర్శన్, ఎస్.కె చాంద్ పాషా, గుడిసె సూరయ్య, నాగరాజు, యాదయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి వేడుకలు



మధిర,నవంబర్ 14(వుదయం ప్రతినిధి): మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు భారతదేశ తొలి ప్రధానమంత్రి, భారతరత్న పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి కాంగ్రెస్ పార్టీ నాయకులు నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నెహ్రూ జయంతిని పురస్కరించుకుని చిన్నారులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ తన దూరదృష్టి కలిగిన నిర్భయ నాయకత్వంతో స్వతంత్ర భారతదేశంలో రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలకు పునాది వేశారు. దేశానికి కొత్త దిశను చూపించారు. ఆయన సిద్ధాంతాలు, విలువలు నేటికీ మనకు ప్రేరణాస్త్రోత్రాలుగా నిలుస్తున్నాయి. నేటి ఆధునిక భారతావనికి ఆనాడే పునాది వేసిన తొలితరం కాంగ్రెస్ అధి నాయకుడు, భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, పట్టణ మైనార్టీసెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరి వంశీకృష్ణ, పత్తేపరపు సంగయ్య, పులిబండ్ల చిట్టిబాబు, పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు మాగం ప్రసాద్, బండారు నరసింహారావు, నాగబోయిన రామారావు, ఎండి రహీం, షేక్ గౌసుద్దీన్, ఎర్రగుంట రమేష్, దూదేకుల జానీ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# తుడుందెబ్బ నూతన మండల కమిటీఎన్నిక



వెంకటాపురం నవంబర్ 14 (వుదయం ప్రతినిది): మండల కేంద్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బజిల్లా సహాయ కార్యదర్శి కూచింటి చిరంజీవి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ, వెంకటాపురం మండల కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తుడుందెబ్బ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో మండల స్థాయి నాయకులు, సభ్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఎన్నికల కార్యక్రమానికి తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాక శ్రావణ్ కుమార్ ప్రధాన అతిథిగా హాజరై కొత్తగా ఎన్నికైన మండల కమిటీ సభ్యులను అభినందించారు. జిల్లా కమిటీ సమక్షంలో ఏకగ్రీవంగా నూతన మండల కమిటీగా ఎన్నుకోబడ్డారు అధ్యక్షుడుకణితి వెంకట కృష్ణ ఉపాధ్యక్షులు: కూచింటి చందర్ రావు, సున్నం సీతారాం, బాడిషా రాజ్ కుమార్ ప్రధాన కార్యదర్శి సున్నం నాగేంద్రబాబు (చంటి) లిసహాయ కార్యదర్శులుగా తాటి దనకర్ ,సున్నం రమేష్ లను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాక శ్రావణ్ కుమార్ మాట్లాడుతూఆదివాసి హక్కుల పరిరక్షణ, భూహక్కులు, అటవీ హక్కులు ,విద్యా అవకాశాల సాధన కోసం సమితి బలంగా పనిచేయాలనీ,కొత్త కమిటీ బాధ్యతతో పనిచేసి ఆదివాసీ ప్రజల హక్కుల సాధనలో ముందుండాలనపిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చందా మహేష్, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు సిద్దబోయిన సర్వేశ్వర రావు, మండల ప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన ప్రతినిధులు పాల్గొన్నారు.

# సరియైన జీవన శైలి తో మధుమేహం నివారించ వచ్చు

- లయన్స్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ



నాగర్ కర్నూల్ నవంబర్ 14(వుదయం ప్రతినిధి): సరియైన జీవన శైలి తో మధుమేహం నివారించ వచ్చు అని లయన్స్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ అన్నారు శుక్రవారం నాడు ప్రపంచ మధుమేహ దినోత్సవ సందర్భంగా నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత మధుమేహ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని మాజీ గవర్నర్ రాధాకృష్ణ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఒక క్రమపద్ధతి కలిగియున్న జీవన్ శైలి పాటిస్తే డైయాభేటీస్ కాక ఇతర రోగాల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. లైన్స్ క్లబ్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ అనారోగ్యకరమైన జీవన శైలి వలన, ఊబకాయం వలన, అధికంగా జంక్ ఫుడ్ తీసుకోవడం వలన మధుమేహం బారిన పడుతున్నారని, అవి తీసుకోకుండా ఉండాలని, ప్రతిరోజు సరియైన సమయానికి ఆహారం తీసుకోవాలని తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో వంద మందికి డయభేటీస్ నిర్ధారణ పరీక్షలు చేసారు. వాకింగ్ వండర్స్ సభ్యులు ఈ శిబిరం నిర్వహణకు సహకరించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ లైన్స్ క్లబ్ సెక్రటరీ లైన్ మల్లిపెద్ది సురేష్ కుమార్, మాజీ అధ్యక్షులు వెంకటరాజా, ప్రేమ్ కుమార్ రెడ్డి, రాజయ్య, పోల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# మడుపల్లి హరిజనవాడ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



మధిర,నవంబర్ 14(వుదయం ప్రతినిధి): నవంబర్ 14 పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం బాలల దినోత్సవ వేడుకలు ఎంతో సంబరంగా ఆనందంగా ఉత్సాహంగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఆటపాటలు నృత్యాలు కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి పిల్లల పట్ల ప్రేమ కలిగి ఉండాలని వారిని స్వేచ్ఛగా ఆనందంగా బాల్యాన్ని గడిపే విధంగా వారిని ప్రోత్సహించాలని వారికి ఉన్న సామర్థ్యాలను మెరుగుపరచాలని తల్లిదండ్రులను ప్రధానోపాధ్యాయులు లింగంపల్లి అప్పారావు కోరారు. తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల చేత రైమ్స్ పాడించడం చేయించడం ఇంగ్లీష్ పదాలు మాట్లాడించడం చదివించడం జరిగింది. తల్లిదండ్రులు సంతోషించారు. ఈ వేడుకలో ప్ర,పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కె.వి.కృష్ణారెడ్డి. స్వచ్ఛంద వాలంటీర్ వెలగం అశోక్ కుమార్,అంగన్వాడి సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# సాయి హాస్పిటల్ లో విజయవంతమైన ఉచిత మధుమేహ అవగాహన సదస్సు




నారాయణపేట టౌన్ నవంబర్ 14(వుదయం ప్రతినిధి): వ్యాయామం యోగ వాకింగ్ ఆహార నియమాలతో మధు మెహ వ్యాధిని అదుపులో ఉంచుకోవచ్చునని మాంసఆహారం,జంక్ ఫుడ్స్, స్వీట్స్, మద్యం దూమపానంనకు దూరంగా ఉండాలని మైదా, చెనిగా పిండిలతోపాటు అతిగ తియ్యటి పండ్లకు దూరంగా ఉండాలని ముఖ్యంగా కాళ్లకు దెబ్బలు తగలకుండా జాగ్రత్తగా ఉండాలని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ గందె కార్తీక్,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వై మల్లికార్జున్, డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం ప్రపంచ మధుమేహ దినోత్సవంను పురస్కరించుకొని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాయి హాస్పిటల్ లో మధుమెహ వ్యాధి గ్రస్తులకు ఉచిత అవగహన సదస్సు నిర్వహించి సూచనలు పలు సలహాలు అందించారు. ఈకార్యక్రమంలో ఐ యం ఎ కార్యదర్శి డాక్టర్ ఆదిత్య గౌడ్,కోశాధికారి డాక్టర్ గీత తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలిపించాయి

## నవీన్ యాదవ్ గెలుపు పట్ల కాంగ్రెస్ సంబరాలు



వెల్దండ నవంబర్ 14 (వు దయం ప్రతినిధి) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ టీఆర్ఎస్ అభ్యర్థి సునీత పై 25 వేల ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా బాణసంచా పేల్చి మిఠాయిలు తినిపించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలుపుకు నాందిగా నిలిచాయని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, పర్వత్ రెడ్డి, పుల్లయ్య, పురుషోత్తం చారి, శంకర్ నాయక్, హరి కిషన్ నాయక్, శ్రీను యాదవ్, హమీద్, రషీద్, ఎర్ర శీను, భరత్ గౌడ్, తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం.

-వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.

-నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు.



ఖానాపురం, నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): ఆరు గాలం కష్టపడి పంటలు పండించే రైతులను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశయమని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు మండల రైతులకు ప్రజలకు తెలిపారు. మండలంలోని బుధరావుపేట గ్రామంలోని శ్రీ ఆంజనేయ పొదుపు పరపతి మార్కెటింగ్ పరస్పర సహాయ సహకార సంఘం పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి, కొనుగోలు ఇన్చార్జులు గిరగాని నరసయ్య, చెడిపాక ఉపేందర్ తో కలిసి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన రైతులు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దనే రైతులు ధాన్యం విక్రయించుకోవాలని తెలుపుతూ, ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ 2389, కామన్ గ్రేడ్ కు 2369 ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని రైతులకు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తెలుపుతూ, రైతులు వరి పంటలను హార్వెస్టర్ మిషన్ ద్వారా కటింగ్ చేస్తున్నప్పుడు వరి ధాన్యంలో చెత్తా చెదారం తాలు పొల్లు రాకుండా రైతులు చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మోడల్ మొదె%శీ% ఎల్లాగౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వీరమనేని సాగర్ రావు, ప్రధాన కార్యదర్శి ఎస్కె లాల్ సాహెబ్, మండల మైనార్టీ అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా, గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగిడి వెంకటేశ్వర్లు, సంఘం బాధ్యులు సామ వెంకటరెడ్డి, లింగిడి సాయిరాం, ప్రచ

# వాసవి కన్యకాపరమేశ్వరి దేవ్యాలయంలో అన్నప్రసాద వితరణ



మధిర,నవంబర్ 14,(వుదయం ప్రతినిధి): మధిర శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి6 నుంచి దేవ్యాలయంలో అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగినది. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లాఆర్యవైశ్య సంఘం నాయకులు దేవిశెట్టి రంగారావు మాట్లాడుతూ అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని,అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రతి ఒక్కరూ పుట్టినరోజు,పెళ్లిరోజుల సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని,అన్నదాతలను ప్రోత్సహించాలని కోరారు.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల దేవాలయ కమిటీని అభినందించారు.అన్నదానకార్యక్రమానికి అద్దేపల్లి బాప రాజు జ్ఞాపకార్థం కుమారుడుఅద్దేపల్లి నందగా,మల్లురి నరసింహారావు జ్ఞాపకార్థం ధర్మపత్ని మల్లూరి రాజలక్ష్మి,మరీదపరమయ్య,ధర్మపత్ని జయమ్మ ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడినది. ఈకార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు,కుంచం కృష్ణారావు,కపిలవాయి జగన్మోహన్ రావు,చారు గుండ్ల నరసింహమూర్తి,కాజా చక్రధర రావు, చెదే రామకోటేశ్వరరావు, కొల్లా శ్రీనివాసరావు,బవిరిశెట్టి సాంబశివరావు,నేరెళ్ల శ్రీనివాసరావు,వేముల నవీన్ కుమార్,జల్లా రాధాకృష్ణమూర్తి, సముద్రాల పాపారావు,చిన్నం ధరణి, మల్లూరి రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన భరత్ విద్యాసంస్థలు



మధిర,నవంబర్14,(వుదయం ప్రతినిధి): బాలల దినోత్సవం సందర్భంగా భరత్ స్కూల్లో విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ డ్రాయింగ్ కాంపిటీషన్లో విద్యార్థులు చాలా చక్కగా బొమ్మలను గీసి వాటికి రంగులు అలంకరించారు. అనంతరం ఈ డ్రాయింగ్ కాంపిటీషన్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రధానం నిర్వహించారు. విద్యార్థులను మాట్లాడుతూ డ్రాయింగ్ కాంపిటీషన్ లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని బొమ్మల గీయడం అంటే భయపడే మాలాంటి వాళ్లకు టీచర్ చాలా ఈజీగా బొమ్మలు గీయడం చెప్పడం వలన కాంపిటీషన్లో పాల్గొన్నామని అన్నారు. 1నుంచి 3వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మ్యూజికల్ చైర్, ఫ్రాగ్ జంపింగ్ డ్రాయింగ్, ఎస్సే రైటింగ్, హ్యాండ్ రైటింగ్ అనే అంశంపై పోటీ నిర్వహించారు. 4 నుంచి 6వ తరగతి విద్యార్థులకు ఫుడ్ ఫెస్టివల్, డ్రాయింగ్,7 నుంచి 10వ తరగతి వాళ్లకు ఎస్సే రైటింగ్ డ్రాయింగ్ అనే అంశంపై పోటీలు ఏర్పాటు చేసినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమం లో భరత్ విద్యానికేతన్ డైరెక్టర్ వెంకట రెడ్డి,కరస్పాండెంట్ శ్రీమతి విద్యాలత,ప్రిన్సిపల్స్ కోటేశ్వరరావు ,ఉమ,ఇన్చార్జెస్ రవీందర్ రెడ్డి,బెల్లంకొండ స్రవంతి . ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పూజిత,ధనుష,ప్రియాంక , రాజేశ్వరి ,పద్మావతి, రాజ్యలక్ష్మి, శిల్ప,ఇషిత,పిఈటి నీలిమ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నెహ్రూ ద్వారా భారతదేశానికి పంచవర్ష ప్రణాళికలు

-ఈ.వి. శ్రీనివాసరావు



నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసిన ఈవి

హనుమకొండ, నవంబర్ 14 (వుదయం జిల్లా ప్రతినిధి) :హన్మకొండ వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత దేశ మొట్ట మొదటి ప్రధాన మంత్రి స్వర్గీయ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చిత్ర పటానికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈ.వి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ భారత దేశంలో నవ భారతానికి పునాదులు వేసి ఈనాడు ప్రపంచ దేశాల్లో గొప్ప ప్రజాస్వామిక దేశంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా నిలబడిందంటే అది నెహ్రూ వల్లనే సాధ్యం అయింది. నెహ్రూ ముందు చూపుతో ప్రజలందరికి వైజ్ఞానిక దృక్పతంతో ఏర్పాటు చేయడం వల్లనే భారత దేశం ఈ స్థాయికి రావడం జరిగింది. పంచవర్ష ప్రణాళికలను రూపొందించి పారిశ్రామిక వ్యవసాయ రంగాలను పటిష్టం చేసారని, భూ పంపిణి విధానాన్ని అమలు చేసారు. దేశంలో సాగు నీటి ప్రాజెక్టులు, నీటి పారుదల లకు కాలువలు త్రవ్వించడం, ఆనకట్టలు కట్టించిన నెహ్రూ చేసిన కృషిని మరువలేము. భారత దేశానికి నెహ్రూ ప్రధాన మంత్రి అయ్యాక భారత దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా నిలబడింది. నెహ్రూ కుటుంబం తమ జీవితాలను దేశ ప్రజలకు అంకితమిచ్చారు. అయన ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వేంకటేశ్వర్లు, హన్మకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు బంక సరళ, ఎస్.సి డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మార్క విజయ్ కుమార్ గౌడ్, బంక సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# బిజినెస్



## బైజూస్‌ను కొనేందుకు మరోసారి బిడ్‌ను సమర్పించిన మణిపాల్ గ్రూప్



ప్రముఖ ఎడ్‌టెక్ ప్లాట్‌ఫామ్ బైజూస్‌ను సొంతం చేసుకునేందుకు డాక్టర్ రంజన్ పాయ్ నేతృత్వంలోని మణిపాల్ ఎడ్యుకేషన్ అండ్ మెడికల్ గ్రూప్ ఇండియా (ఎంఈఎంజీ ఇండియా) ప్రయత్నాలు కొనసాగిస్తోంది. ఈ మేరకు బైజూస్ మాతృ సంస్థ థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్ కార్పొరేట్ ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ (సీఐఆర్‌పీ)లో పాల్గొనడానికి ఎంఈఎంజీ ఇండియా మరోసారి అధికారికంగా ఆసక్తి వ్యక్తీకరణ (ఈఓఐ) సమర్పించింది. ఎంఈఎంజీ ఇండియాకు ఇప్పటికే ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్‌లో గణనీయమైన వాటాను (సుమారు 40 శాతం) కలిగి ఉంది. అయితే, థింక్ అండ్ లెర్న్ ఆస్తులపై నియంత్రణను దక్కించుకోవడం ద్వారా, ఎంఈఎంజీ ఇండియా ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ విభాగాలలో తన ఆధిపత్యాన్ని సొంతం చేసుకోవాలని భావిస్తోంది. ఇప్పటివరకు థింక్ అండ్ లెర్న్ కంపెనీని దక్కించుకునేందుకు ఏకైక బిడ్డర్‌గా తన ఈఓఐని సమర్పించింది. ఇదే సమయంలో ఆర్థికంగా కష్టాల్లో ఉన్న ఎడ్-టెక్ దిగ్గజం బైజూస్ మాతృ సంస్థను కొనుగోలు చేసి దేశీయంగా ప్రధాన ఎడ్యుకేషన్-హెల్త్‌కేర్ గ్రూప్‌గా తన కార్యకలాపాలను కొనసాగించాలని భావిస్తోంది. దీనివల్ల బైజూస్ ఆస్తులు ఎంఈఎంజీ ఇండియా ప్రస్తుత వ్యాపారంలో భాగమవుతాయి. ఈ కొనుగోలు ద్వారా దేశంలో ఎడ్యుకేషన్-టెక్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావొచ్చని ఆశిస్తోంది.

## జపాన్ సంస్థ టెయిజిన్‌తో బయోవరం జట్టు

మనదేశంతో పాటు జపాన్‌లో కణజాల పునరుత్పత్తి వైద్య ఉత్పత్తులు, శరీరంలో అమర్చే వైద్య ఉపకరణాలను అందుబాటులోకి తెచ్చేందుకు జపాన్ ఫార్మా సంస్థ టెయిజిన్ లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు హైదరాబాద్‌కు చెందిన బయోటెక్నాలజీ సంస్థ బయోవరం తెలిపింది. బయోవరం అభివృద్ధి చేసే కణజాల పునరుత్పత్తి వైద్య ఉత్పత్తులను జపాన్‌లో విడుదల చేసేందుకూ ఈ ఒప్పందం వీలు కల్పించనుంది. యూఆర్ అడ్వాన్స్‌డ్ థెరప్యూటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్రాండ్ పేరే బయోవరం. ఇది హైదరాబాద్ సెంట్రల్ విశ్వవిద్యాలయం అభివృద్ధి చేసిన అంకుర సంస్థ. ఇటీవల టెయిజిన్ లిమిటెడ్ మిషన్ ఎగ్జిక్యూటివ్ తకాయికి నకానో హైదరాబాద్ వచ్చినప్పుడు ఈ రెండు సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. శాంతా బయోటెక్ వ్యవస్థాపకులు డాక్టర్ కె.ఐ.వరప్రసాద్ రెడ్డి సమక్షంలో తకాయికి నకానో, యూఆర్ అడ్వాన్స్‌డ్ థెరప్యూటిక్స్ వ్యవస్థాపక సీఈఓ జగన్మోహన్ రెడ్డి ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం కింద టెయిజిన్ మెడికల్ టెక్నాలజీస్‌కు చెందిన సిన్‌ఫోలియమ్‌కు భారత్‌లో విక్రయ, నియంత్రణపరమైన అనుమతులు పొందే మార్గాలను ఈ ఇరు సంస్థలు అన్వేషిస్తాయి. సిన్‌ఫోలియమ్ అనేది.. గుండె రక్త నాళాలకు మరమ్మతు చేసే ప్యాచ్. టెయిజిన్ గ్రూపులో భాగమైన జపాన్ టిష్యూ ఇంజినీరింగ్‌కు చెందిన కణజాల పునరుత్పత్తి ఉత్పత్తుల విక్రయాలను భారత్‌లో పెంచేందుకూ ఈ ఒప్పందం ఉపకరిస్తుందని బయోవరం తెలిపింది.

## మనీలాండరింగ్ కేసులో జేపీ ఇన్‌ఫ్రాటెక్ ఎండీ మనోజ్ గౌర్ అరెస్ట్



రూ. 12,000 కోట్ల మనీలాండరింగ్ కేసుకు సంబంధించి జేపీ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ (జేఐఎల్) మేనేజింగ్ డైరెక్టర్ మనోజ్ గౌర్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్టు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఇళ్ల కొనుగోలుదారులను మోసం చేసి సొమ్మును దుర్వినియోగం చేశారని, దారి మళ్లించారనే ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. అధికారుల వివరాల ప్రకారం, జేపీ గ్రూప్ అనుబంధ సంస్థలైన జేపీ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్, జైప్రకాష్ అసోసియేట్స్ లిమిటెడ్ (జేఏఎల్)లకు సంబంధించి భారీ ఆర్థిక అవకతవకలు జరిగాయనే కారణంతో మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ)-2022 కింద కేసు నమోదైంది. ఈ కేసు వల్ల ప్రధానంగా కంపెనీ రియల్ ఎస్టేట్ వెంచర్లలో పెట్టుబడి పెట్టిన వేలాది మంది గృహ కొనుగోలుదారులను ప్రభావితం చేస్తుంది. గృహ కొనుగోలుదారుల నుంచి పెద్ద ఎత్తున నిరసనల నేపథ్యంలో 2017లో దాఖలైన కేసు ఆధారంగా మనీలాం డరింగ్ దర్యాప్తు జరిగింది. జేపీ గ్రూప్‌పై నేరపూరిత కుట్ర, మోసం, ప్రలోభాలకు పాల్పడటం వంటి అభి యోగాలు ఉన్నాయి. నివాస ఇళ్ల ప్రాజెక్టుల కోసం పెట్టుబడిదారుల నుంచి సేక రించిన నిధులను దుర్వి యోగం చేశా రని లేదా మళ్లించారని ఆరోపిస్తూ ఎఫ్ఐఆర్‌లు నమోద య్యాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా ఫ్లాట్‌లలో చాలావరకు 2010-11 నాటికే అమ్ముడయ్యాయి. కానీ నిర్మాణంలో ఆలస్యం కావడం, నిధుల దుర్వినియోగం కారణంగా పెట్టుబడిదారులు ఏళ్ల తరబడి తమ ఆస్తుల కోసం వేచి చూస్తున్నట్టు బాధితులు ఆరోపించారు. ఈ ఏడాది మే నెలలో జేపీ ఇన్‌ఫ్రా, జేపీ అసోసియేట్స్ సహా అనుబంధ కంపెనీల్లో ఈడీ సోదాలు చేపట్టింది. ఢిల్లీ, ముంబై సహా 15 చోట్ల తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ. 1.7 కోట్ల నగదుతో పాటు కీలక పత్రాలు, డిజిటల్ డేటాను సేకరించినట్టు అధికారులు పేర్కొన్నారు.

## బీమా వ్యాపారంలోకి మహీంద్రా

బీమా రంగంలోకి అడుగుపెడుతున్నట్లు మహీంద్రా అండ్ మహీంద్రా ప్రకటించింది. ఇందుకోసం కెనడాలోని టొరొంటో ప్రధాన కార్యాలయంగా పని చేస్తున్న మను లైఫ్‌తో కలిసి సంయుక్త సంస్థ (50:50 భాగస్వామ్యం) ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. ఇరు సంస్థలు కలిసి రూ.7,200 కోట్ల పెట్టుబడి పెట్టనున్నాయి. వచ్చే పదేళ్లలో రూ.18,000-30,000 కోట్ల విలువ సాధించగల వ్యాపారాన్ని సృష్టించాలన్నది ఇరు సంస్థల ప్రణాళికగా మహీంద్రా గ్రూప్ సీఈఓ, ఎండీ అనీశ్ షా వెల్లడించారు. తమ సంయుక్త సంస్థను దేశంలోని గ్రామీణ, పాక్షిక పట్టణ ప్రాంతాల్లో అగ్రగామి జీవిత బీమా సంస్థగా మార్చాలన్నది లక్ష్యమని, పట్టణాలు-నగరాల్లోనూ ముఖ్యభూమిక పోషిస్తామని తెలిపారు. బీమా నియంత్రణ సంస్థ నుంచి లైసెన్స్ కోసం 2-3 నెలల్లో దరఖాస్తు చేస్తామని, సంయుక్త సంస్థ కార్యకలాపాలు ప్రారంభం కావడానికి 15-18 నెలలు సమయం పడుతుందని పేర్కొన్నారు. రెండు సంస్థలు సంయుక్త సంస్థలో చెరో రూ.3,600 కోట్లు (400 మిలియన్ డాలర్ల) పెట్టుబడి పెట్టాలని నిర్ణయించాయి. ఇందులో తొలి 5 ఏళ్లలో చెరో రూ.1,250 కోట్లు (140 మి.డాలర్లు) చొప్పిస్తాయని వివరించారు. సాధారణంగా కొత్త వెంచర్లకు బ్రేక్-ఈవెన్ సమయం 10-12 ఏళ్లు ఉంటుందని షా తెలిపారు.


## భారత ఆర్థికవ్యవస్థ వృద్ధి రేటు 6.5 శాతం



ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ మూడిస్ రేటింగ్స్ భారత ఆర్థికవ్యవస్థ వృద్ధిపై సానుకూలంగా స్పందించింది. దేశ జీడీపీ 2027 నాటికి దాదాపు 6.5 శాతం మేర వృద్ధిని సాధిస్తుందని అంచనా వేసింది.2026లో 6.4 శాతం, ఆ తర్వాతి ఏడాది 6.5 శాతం పెరుగుతుందని తెలిపింది. దేశ మౌలిక సదుపాయాల్లో భారీ పెట్టుబడులు, ప్రజల ఖర్చు చేసే ధోరణి పెరగడం, ఎక్కువ దేశాలకు ఎగుమతుల ద్వారా దేశ వృద్ధి సమర్థవంతంగా కొనసాగనుంది. అయితే, ప్రైవేట్ కంపెనీలు ఖర్చుల విషయంలో అప్రమత్తంగా ఉండటం కొంత ప్రతికూలంగా ఉండవచ్చు. భౌగోళిక రాజకీయ సవాళ్లు, భారతీయ వస్తువులపై అమెరికా అధిక సుంకాలు ఉన్నప్పటికీ దేశ ఆర్థికవ్యవస్థ పటిష్టంగా ఉంది. ఈ సందర్భంగా వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు వేర్వేరు ద్రవ్య విధనాలను అనుసరిస్తున్నాయని మూడీస్ అభిప్రాయపడింది. లేబస్ సమస్యల కారణంగా అమెరికా ఫెడ్ తన పాలసీ విధానాలను సవరిస్తోంది. దీంతో ఇతర సెంట్రల్ బ్యాంకులు మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో చైనా, ఇండోనేషియా రేట్లను తగ్గిస్తుండగా, భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) మాత్రం తన పాలసీ విధానాన్ని స్థిరంగా కొనసాగిస్తోందని మూడిస్ పేర్కొంది.

# ఆట

## ఆర్చరీలో మరోసారి సత్తాచాటిన జ్యోతి



భారత స్టార్ ఆర్చర్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వెన్నం జ్యోతి సురేఖ అంతర్జాతీయ వేదికపై అదరగొట్టింది. మరోసారి ఆసియా చాంపియన్‌గా నిలిచింది. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న ఆసియా చాంపియన్‌షిప్‌లో ఆమె కాంపౌండ్ వ్యక్తిగత, టీమ్ ఈవెంట్లలో గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకుంది. జరిగిన వ్యక్తిగత ఈవెంట్ ఫైనల్‌లో జ్యోతి 147-145తో మరో భారత ఆర్చర్ ప్రతీక ప్రదీప్‌పై విజయం సాధించింది. ఇద్దరూ పోటాపోటీగా బాణాలు సంధించారు. మూడు సెట్లు డ్రా అయ్యాయంటే ఇద్దరి మధ్య పోటీ ఏ మేరకు ఆసక్తికరంగా సాగిందో అర్థం చేసుకోవచ్చు. తొలి, నాలుగు సెట్లలో ప్రతీక కంటే జ్యోతి ఒక్క పాయింట్ అదనంగా సాధించడంతో చివరికి రెండు పాయింట్ల తేడాతో గెలుపొందింది. దీంతో జ్యోతి రెండవసారి వ్యక్తిగత విభాగంలో ఆసియా చాంపియన్‌గా నిలిచింది. ఇంతకుముందు 2021లో తొలిసారిగా టైటిల్ గెలిచింది. ప్రతీక రజత పతకంతో సరిపెట్టింది. ఇక, టీమ్ ఈవెంట్‌లో జ్యోతి, ప్రతీక, దీప్షిక త్రయం ఫైనల్‌లో 236-234 తేడాతో కొరియాను ఓడించి విజేతగా నిలిచింది. మొత్తంగా ఆసియా చాంపియన్‌షిప్‌లో(వ్యక్తిగత, టీమ్ ఈవెంట్‌లు కలిపి) జ్యోతికి 7వ గోల్డ్ మెడల్ కైవసం చేసుకోవడం విశేషం. ఇక, కౌంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కూడా భారత్‌కు బంగారు పతకం దక్కింది. ఫైనల్‌లో అభిషేక్ వర్మ, దీప్షిక జంట 153-151 తేడాతో బంగ్లాదేశ్‌కు చెందిన బొన్న అక్టెర్-హిము బచ్చర్ జోడీపై విజయం సాధించింది. కాంపౌండ్ పురుషుల జట్టు మాత్రం రజతంతో సరిపెట్టింది. అభిషేక్, సాహిల్ రాజేశ్, ప్రథమేశ్‌లతో కూడిన భారత జట్టు ఫైనల్‌లో 230-229 తేడాతో ఓడిపోయి త్రుటిలో స్వర్ణాన్ని కోల్పోయింది. మొత్తంగా ఒక్క రోజే భారత ఆర్చర్లు ఐదు పతకాలు సాధించగా అందులో మూడు గోల్డ్ మెడల్స్ ఉండటం విశేషం.

## శార్దూల్‌ను కొనుగోలు చేసిన ముంబై



భారత ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ ఐపీఎల్‌లో సొంత గూటికి చేరాడు. ముంబైకి చెందిన శార్దూల్ వచ్చే సీజన్‌లో ముంబై ఇండియన్స్‌కు ఆడబోతున్నాడు. ఈ ఏడాది అతను లక్నో సూపర్ జెయింట్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్ వేలానికి ముందు లక్నో నుంచి అతన్ని ముంబై కొనుగోలు చేసింది. ఈ మేరకు రెండు ఫ్రాంచైజీల మధ్య ట్రేడ్ ఒప్పందం కుదిరింది. ఈ విషయాన్ని ఐపీఎల్ వెల్లడించింది. లక్నో నుంచి శార్దూల్‌ను ముంబై ట్రేడ్ చేసుకోనున్నట్టు బుధవారం వార్తలు వచ్చాయి. అర్జున్ టెండూల్కర్‌ను లక్నోకు ఇచ్చి శార్దూల్‌ను తీసుకుంటుందని ప్రచారం జరిగింది. కానీ, ముంబై ప్లేయర్ టూ ప్లేయర్ ట్రేడ్ కాకుండా క్యాష్ ట్రేడ్‌కు మొగ్గు చూపింది. శార్దూల్ కోసం లక్నోకు రూ.2 కోట్లు ఇచ్చింది. గతేడాది జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో శార్దూల్ అన్‌సోల్డ్‌గా మిగిలిపోయాడు. అయితే, లక్నో బౌలర్ మొహ్సిన్ ఖాన్ గాయపడటంతో అతని స్థానంలో శార్దూల్‌ను జట్టులోకి తీసుకున్నారు. గత సీజన్‌లో 10 మ్యాచ్‌లు ఆడిన శార్దూల్ 13 వికెట్లు తీశాడు. అతన్ని లక్నో రూ.2 కోట్లకు తీసుకోగా అంతే ధరకు ముంబైకి అమ్మింది. శార్దూల్‌ను తీసుకుని ముంబై జట్టు తమ ఫాస్ట్ బౌలింగ్,లోయర్ ఆర్డర్ బ్యాటింగ్ సామర్థ్యాన్ని పెంచుకుంది.

## ముంబై ఇండియన్స్ కొత్త ప్లాన్..

ముంబై ఇండియన్స్ మేనేజ్‌మెంట్ వచ్చే ఐపీఎల్ వేలానికి ముందు జట్టులోని స్పిన్ విభాగాన్ని బలపర్చే దిశగా ఆలోచనలో ఉంది. గత సీజన్‌లో స్పిన్నర్ల ప్రదర్శన ఆశించినంత స్థాయిలో లేకపోవడంతో, కొత్త సీజన్ కోసం అనుభవజ్ఞులైన ఆటగాళ్లను రిక్రూట్ చేయాలనే వ్యూహం ముంబై సిద్ధం చేసుకుంటోంది. ఈ నేపథ్యంలో పాత ముంబై ఆటగాళ్లే మళ్లీ రాడార్‌లోకి వచ్చారని సమాచారం. సమాచారం ప్రకారం, ముంబై ఇండియన్స్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు చెందిన మయాంక్ మార్కండే, సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడుతున్న రాహుల్ చాహర్‌లను తిరిగి జట్టులోకి తీసుకోవాలనే యోచనలో ఉంది.



వీరిద్దరూ గతంలో ముంబై తరపున మంచి ప్రదర్శనలతో గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా మయాంక్ తన కచ్చితమైన లెగ్‌స్పిన్‌తో కీలక వికెట్లు తీయగా, రాహుల్ చాహర్ మిడిల్ ఓవర్లలో రన్‌రేట్‌ను కట్టడి చేయడంలో నిపుణుడిగా నిలిచాడు. మయాంక్ మార్కండే ఇప్పటి వరకు 37 మ్యాచ్ ల్లో 37 వికెట్లు తీయగా, రాహుల్ చాహర్ 78 మ్యాచ్‌ల్లో 75 వికెట్లు సాధించాడు. ఈ గణాంకాలు వీరిద్దరి స్థిరమైన ప్రదర్శనను చూపిస్తున్నాయి. ఐపీఎల్ అనుభవం కలిగిన ఈ ఇద్దరు తిరిగి ముంబై బ్లూ జెర్సీ ధరించే అవకాశం దక్కితే, జట్టుకు స్పిన్ విభాగంలో కొత్త ఊపును తీసుకు రావడం ఖాయం అని నిపుణులు భావిస్తున్నారు. ఇక రోహిత్ శర్మ నాయకత్వంలో ముంబై జట్టు ఎప్పుడూ యువ ప్రతిభకు అవకాశమిస్తూనే ఉంటుంది. అయితే ఈసారి వ్యూహం కొంచెం భిన్నంగా ఉండబోతోంది. అనుభవం కలిగిన స్పిన్నర్లను జట్టులో చేర్చి బ్యాలెన్స్ మెరుగుపర్చడమే ముంబై లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. వేలంలో ఈ ఇద్దరిపై బిడ్డింగ్ వార్ జరిగే అవకాశమూ లేకపోలేదని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## శతక్కొట్టిన రుతురాజ్ గైక్వాడ్..

సౌతాఫ్రికా 'ఏ'తో వన్డే సిరీస్‌ను భారత్ 'ఏ' జట్టు ఘనంగా మొదలుపెట్టింది. రాజ్‌కోట్‌లో జరిగిన తొలి వన్డేలో 4 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. రుతురాజ్ గైక్వాడ్(117) శతకంతో కదం తొక్కి భారత్ 'ఏ' గెలుపులో కీలక పాత్ర పోషించాడు. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా 'ఏ' జట్టు ఆరంభంలో తీవ్రంగా తడబడింది. అర్ష్‌దీప్ సింగ్ తోపాటు ఇతర బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో టాప్-5 బ్యాటర్లు తేలిపోయారు. అందులో ముగ్గురు డకౌటవ్వడం గమనార్హం. దీంతో దక్షిణాఫ్రికా 'ఏ' 53 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. భారత 'ఏ' బౌలర్ల జోరు చూస్తుంటే ప్రత్యర్థిని 100లోపే ఆలౌట్ చేసేలా కనిపించారు. కానీ, ఈ పరిస్థితుల్లో సౌతాఫ్రికా 'ఏ'ను డెలానో పోట్గీటర్(90), డియాన్ ఫొరెస్టెర్(77), ఫోర్టుయిన్(59) జట్టును ఆదుకున్నారు.



దీంతో ఆ జట్టు చివరికి 9 వికెట్లు కోల్పోయి 285 పరుగుల భారీ స్కోరు చేసింది. ఇక, ఛేదనలో ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ చెలరేగాడు. దీంతో భారత్‌కు చేజింగ్ పెద్ద కష్టం కాలేదు. దూకుడుగా ఆడిన అతను సఫారీ బౌలర్లను దంచేశాడు. 129 బంతుల్లో 117 పరుగులు చేశాడు. అభిషేక్ శర్మ(31), కెప్టెన్ తిలక్(39), నితీశ్ కుమార్(37)లతో కలిసి జట్టును విజయం దిశగా నడిపించాడు. సెంచరీ తర్వాత గైక్వాడ్ అవుటైనప్పటికీ నితీశ్, నిశాంత్(29 నాటౌట్) మిగతా పని పూర్తి చేశారు. దీంతో మరో మూడు బంతులు మిగిలి ఉండగానే భారత్ 'ఏ' 286 పరుగుల లక్ష్యాన్ని 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

## షమీ లేని జట్టు, సెలక్టర్ల సమాధానం కోసం ఎదురుచూపు



భారత టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్, మహ్మద్ షమీ వంటి అసాధారణ బౌలర్లు చాలా అరుదుగా ఉంటారని ప్రశంసించారు. అయితే, షమీని జట్టులో ఎందుకు ఎంపిక చేయలేదనే ప్రశ్నకు గిల్ స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. ఈ విషయంపై సెలక్టర్లు మాత్రమే సరైన వివరణ ఇవ్వగలరని ఆయన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో తెలిపారు. షమీ భవిష్యత్తులో జట్టులోకి వస్తాడా అనే అంశంపై కూడా సెలక్టర్ల నిర్ణయంపై ఆధారపడతామని గిల్ సూచించారు. ప్రస్తుత భారత బౌలింగ్ లైనప్ గురించి గిల్ సానుకూలంగా మాట్లాడారు. జట్టులోని బౌలర్లు అద్భుతంగా ప్రదర్శన చేస్తున్నారని, వారి సామర్థ్యంపై తనకు పూర్తి నమ్మకం ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన జట్టు సమతుల్యతను కొనియాడారు. అయితే, షమీ వంటి అనుభవజ్ఞుడైన బౌలర్ లేని లోటు గురించి అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దక్షిణాఫ్రికాతో జరగబోయే తొలి టెస్టు మ్యాచ్ కోసం జట్టు ఎంపికపై గిల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆల్‌రౌండర్‌ను లేదా అదనపు స్పిన్నర్‌ను ఆడించాలా అనే నిర్ణయాన్ని రేపటిలోగా తీసుకుంటామని ఆయన వెల్లడించారు. ఈ ఎంపిక జట్టు వ్యూహంలో కీలక పాత్ర పోషిస్తుందని, పిచ్ పరిస్థితులను బట్టి నిర్ణయం ఉంటుందని తెలిపారు.

# చక్కని ఆరోగ్యం

## పడుకునేముందు ఈ ఒక్క పండు తినండి



బొప్పాయి అత్యంత పోషకమైన, రుచికరమైన పండు. ఇందులో కేలరీలు తక్కువగా ఉండటం వలన, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించే వారికి ఇది అద్భుతమైన ఆహారంగా పరిగణించబడుతుంది. బొప్పాయిలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇందులో ఉండే ముఖ్యమైన ఎంజైమ్ పపైన్ జీర్ణక్రియను ప్రేరేపించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. అందుకే దీన్ని ఖాళీ కడుపుతో తింటే సహజమైన నిర్విషీకరణకారిగా పనిచేస్తుంది. బొప్పాయిలో 'కోలిన్' అనే ముఖ్యమైన పోషకం ఉంటుంది. ఇది కండరాల కదలిక, అభ్యాసం మరియు జ్ఞాపకశక్తికి మద్దతు ఇస్తుంది. ముఖ్యంగా ఇది మెరుగైన నిద్రకు సహాయపడటమే కాకుండా, రాత్రి వేళల్లో వచ్చే ఒత్తిడిని తగ్గించి, మంచి నిద్రను అందిస్తుంది. రాత్రిపూట బొప్పాయిని తీసుకోవడం వలన ఆకలి నియంత్రణలో ఉంటుంది. కేలరీలు తక్కువగా ఉండటం వలన ఇది బరువు తగ్గడానికి కూడా బాగా ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే పపైన్ ఎంజైమ్‌లు గ్యాస్ మరియు గుండెల్లో మంట వంటి సమస్యలకు ఉపశమనాన్ని ఇస్తాయి. బొప్పాయిలో ఉండే కెరోటినాయిడ్లు, ఆల్కలాయిడ్స్, విటమిన్లు గుండె ఆరోగ్యాన్ని కాపాడుతూ, రక్త ప్రసరణను నియంత్రిస్తాయి. అలాగే చర్మాన్ని ప్రకాశవంతంగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది.బొప్పాయి ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ, రాత్రిపూట తీసుకునేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి. మోతాదు ముఖ్యం: రాత్రిపూట బొప్పాయిని ఎక్కువగా తినకండి. తక్కువ పరిమాణంలో, మితంగా మాత్రమే తీసుకోవాలి. అతిగా తింటే విరేచనాలు వచ్చే అవకాశం ఉంటుంది. గర్భిణులు: డయాబెటిస్ ఉన్న గర్భిణీ స్త్రీలు లేదా సాధారణ గర్భిణులు బొప్పాయిని తినడానికి ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి. పచ్చి బొప్పాయి గర్భాశయ సంకోచాలకు కారణం కావచ్చు.

## బీట్‌రూట్ ఐస్‌క్యూబ్స్‌తో చర్మానికి సహజ మెరుపు!

బీట్‌రూట్‌ను చర్మ సౌందర్యం కోసం ఉపయోగించడం కొత్తేమీ కాదు, కానీ దీన్ని ఐస్ క్యూబ్స్ రూపంలో వాడితే ఫలితాలు మరింత ఆకర్షణీయంగా ఉంటాయని నిపుణులు సూచిస్తున్నారు. బీట్‌రూట్‌ను మెత్తగా గ్రైండ్ చేసి, దాని రసాన్ని సేకరించాలి. ఈ రసంలో కొన్ని సహజ పదార్థాలను కలిపి ఐస్ క్యూబ్స్‌గా తయారు చేయడం ద్వారా చర్మ సంరక్షణలో అద్భుత ఫలితాలు పొందవచ్చు. ఈ పద్ధతి చర్మాన్ని తాజాగా, యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఐస్ క్యూబ్స్ తయారీ కోసం బీట్‌రూట్ రసంలో ఒక టేబుల్ స్పూన్ పాల మీగడ, కొద్దిగా కలబంద జెల్, ఒక టీస్పూన్ తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని ఐస్ క్యూబ్ ట్రేలో పోసి, రాత్రంతా ఫ్రీజర్‌లో ఉంచాలి. ఈ క్యూబ్స్‌ను ప్రతిరోజూ ఉదయం లేదా సాయంత్రం ముఖంపై సున్నితంగా మసాజ్ చేయడం వల్ల



చర్మంలో రక్తప్రసరణ మెరుగుపడుతుంది. ఇది చర్మానికి సహజమైన గ్లోను అందిస్తుంది. బీట్‌రూట్ ఐస్ క్యూబ్స్‌ను ముఖంపై రుద్దిన తర్వాత, చర్మం తేమను కోల్పోకుండా ఉండేందుకు మాయిశ్చరైజర్ ఉపయోగించడం ముఖ్యం. ఈ పద్ధతి ముఖంలోని మృతకణాలను తొలగించి, చర్మాన్ని మృదువుగా మారుస్తుంది. రోజూ 5-10 నిమిషాల పాటు ఈ ఐస్ క్యూబ్స్‌తో మసాజ్ చేయడం వల్ల చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా కనిపిస్తుంది. సహజ పదార్థాలతో తయారైన ఈ క్యూబ్స్ చర్మానికి ఎలాంటి హాని చేయవు. ఈ బీట్‌రూట్ ఐస్ క్యూబ్స్ వాడకం సులభమైనది మరియు ఖర్చు తక్కువ. ఇంట్లోనే సులభంగా తయారు చేసుకోవచ్చు కాబట్టి, రసాయనాలతో కూడిన సౌందర్య ఉత్పత్తులకు ఇది గొప్ప ప్రత్యామ్నాయం. క్రమం తప్పకుండా ఈ పద్ధతిని అనుసరిస్తే, కొద్ది వారాల్లోనే చర్మంలో స్పష్టమైన మార్పు కనిపిస్తుంది. సహజంగా మెరిసే చర్మం కోసం ఈ అద్భుతమైన బీట్‌రూట్ ఐస్ క్యూబ్స్‌ను ఒకసారి ప్రయత్నించండి!

## చిన్న పిల్లల ఆరోగ్యానికి ఏది బెస్ట్!

పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం తల్లిదండ్రుల బాధ్యత. చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు అధిక షగర్ ఉండే బెల్లం, చక్కెర వంటి పదార్థాలను తినిపిస్తూ ఉంటారు. కానీ ఇది చాలా ప్రమాదకరం. ఇంతకు పిల్లకు బెల్లం, లేదా చక్కెర ఇవ్వడం సరైనదేనా అని మీరెప్పుడైనా ఆలోచించారా? కనీసం వైద్యులనైనా అడిగారా.. లేదు కదా.. అయితే ఆరోగ్య నిపుణుల ప్రకారం పిల్లలకు బెల్లం, లేదా చక్కెల ఇవ్వడం మంచిదా. పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం తల్లిదండ్రుల బాధ్యత. చాలా మంది తల్లిదండ్రులు తమ





పిల్లలకు అధిక షగర్ ఉండే బెల్లం, చక్కెర వంటి పదార్థాలను తినిపిస్తూ ఉంటారు. కానీ ఇది చాలా ప్రమాదకరం. రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు బెల్లం లేదా చక్కెర ఇవ్వకూడదని వైద్య నిపుణులు చెబుతున్నారు . కానీ మీరు రెండు సంవత్సరాల తర్వాత పిల్లలకు బెల్లం ఇవ్వాలనుకుంటే, పరిమాణాన్ని తక్కువగా ఉంచాలి. బెల్లం, చక్కెరతో పోలిస్తే, బెల్లం పిల్లలకు ఇవ్వవచ్చు, కానీ తక్కువ పరిమాణంలో. చక్కెరతో పాటు, బెల్లం ఇనుము, మెగ్నీషియం వంటి ఖనిజాలను కూడా కలిగి ఉంటుంది, ఇవి పిల్లల ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. బెల్లంలో చక్కెర ఎక్కువగా ఉంటుంది, ఇది పిల్లలకు అకస్మాత్తుగా శక్తినిస్తుంది. కానీ దీని తర్వాత అలసట, బలహీనత వస్తుంది. బెల్లంలో చక్కెర లాగే చక్కెర ఉంటుంది. పిల్లలు పళ్ళు తోముకోకుండా తింటే, అది వారి దంతాలను మరక చేస్తుంది, కావిటీస్ ప్రమాదాన్ని పెంచుతుంది. బెల్లం ఎక్కువగా తినడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరగడం వల్ల గ్యాస్, మలబద్ధకం లేదా కడుపు నొప్పి వస్తుంది. ముఖ్యంగా వేసవిలో బెల్లం ఎక్కువగా తినడం వల్ల పిల్లలు చికాకు పడతారు. పిల్లలు బెల్లం ఎక్కువగా తింటే, అది దీర్ఘకాలంలో వారి ఇన్సులిన్ సెన్సిటివిటీని ప్రభావితం చేస్తుంది, డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది. చక్కెరలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి, ఇది పిల్లల బరువును పెంచుతుంది, ఊబకాయం ప్రమాదాన్ని పెంచుతుంది. ఎక్కువ చక్కెర తినడం వల్ల పిల్లలలో మూడ్ మూడ్ స్వింగ్స్ ఏర్పడతాయి. చక్కెర శరీరంలో ఇన్సులిన్ స్థాయిలను పెంచుతుంది, ఇది అకస్మాత్తుగా శక్తి తగ్గడానికి కారణమవుతుంది, పిల్లలను చిరాకు లేదా అలసిపోయేలా చేస్తుంది. చక్కెర దంతాలకు అంటుకుంటుంది, బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది, ఇది దంతక్షయం, కావిటీలకు దారితీస్తుంది. ఎక్కువ చక్కెర తీసుకోవడం దీర్ఘకాలంలో గుండె ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. ఇది రక్తంలో ట్రైగ్లిజరైడ్స్ మరియు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. పిల్లలలో అధిక చక్కెర వినియోగం మూడ్ స్వింగ్స్, దూకుడు, ఏకాగ్రత కష్టానికి దారితీస్తుంది.

## రోజూ నిమ్మకాయ నీరు తాగితే ఏమవుతుంది?

చాలా మంది ప్రతిరోజు నిమ్మకాయ నీరు తాగుతారు. అయితే శరీరాన్ని రిఫ్రెష్ చేసే నిమ్మకాయ నీటి ప్రయోజనాలు, అపోహలు గురించి అవగాహ ఉండడం చాలా ముఖ్యం. ఇది శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. జీర్ణక్రియకు సహాయ



పడుతుంది. నిమ్మరసం శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. దీంతో శరీరంలో నీటి శాతం పెరుగుతుంది, ఇది శరీరానికి చాలా అవసరం.నిమ్మకాయలలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి, అలాగే చర్మ ఆరోగ్యం మెరుగుపడటానికి దోహదపడుతుంది. ఒక గ్లాసు నిమ్మకాయ నీరు రోజువారీ విటమిన్ సి అవసరాన్ని పూర్తిగా తీర్చకపోయినా, ఇది ఉదయం శరీరానికి అదనపు పోషకాల మోతాదును అందిస్తుంది. జీర్ణక్రియకు సహాయం: కొంత మందిలో కడుపు యాసిడ్ తక్కువగా ఉంటుంది.. దీనివల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. నిమ్మకాయ నీరు కడుపులో సహజ ఆమ్లతను పెంచడానికి సహాయపడుతుంది. తద్వారా జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అయితే, ఇది పూర్తిస్థాయి వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. వేడి చేయవద్దు: వేడి నిమ్మకాయ నీరు ఆరోగ్యానికి చాలా మంచిదని చాలా మంది నమ్ముతారు. కానీ ఇది నిజం కాదు. వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. నిమ్మరసాన్ని వేడి చేసినప్పుడు, దానిలోని కీలక పోషకమైన విటమిన్ సి దెబ్బ తింటుంది. కాబట్టి నిమ్మరసం కలుపడానికి గోరువెచ్చని నీటిని మాత్రమే ఉపయోగించాలి. దంతాలపై ప్రభావం: నిమ్మ రసంలోని ఆమ్లం దంతాల ఎనామిల్‌ను కాల క్రమేణా దెబ్బతీసే అవకాశం ఉంది. ఈ ప్రభావాన్ని తగ్గించడానికి, నిమ్మకాయ నీటిని స్ట్రా ఉపయోగించి తాగడం మంచిది. తాగిన వెంటనే శుభ్రమైన నీటితో నోటిని పుక్కిలించడం తప్పనిసరి. డిటాక్స్ గురించి అపోహ: నిమ్మకాయనీరు శరీరం నుండి విషాలను తొలగిస్తుందని ప్రబలంగా ఉన్న నమ్మకం నిజం కాదు. నిపుణుల ప్రకారం కాలేయం, కిడ్నీలు సహజంగానే శుభ్రపరిచే పనిని చేస్తాయి. నిమ్మకాయ నీరు కేవలం ఎక్కువ నీటిని అందించి జీర్ణక్రియకు సహాయపడుతుంది తప్ప, విషాన్ని నేరుగా తొలగించదు. ప్రతిరోజూ ఉదయం ఒక గ్లాసు నిమ్మకాయ నీటితో రోజును ప్రారంభించడం వలన శరీరం ఉత్తేజితమై, పనులను చురుకుగా చేయడానికి సంకేతాన్ని ఇస్తుంది.

## ఆరోగ్యానికి మేలైన ప్రత్యామ్నాయాలు!



లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ ఉన్నవారు సాధారణంగా పాలలో ఉండే లాక్టోజ్ అనే చక్కెరను జీర్ణించుకోలేరు. కారణం వారి శరీరంలో లాక్టేజ్ అనే ఎంజైమ్ తక్కువగా ఉత్పత్తి కావడం. దీని ఫలితంగా పాలు లేదా పాల పదార్థాలు తాగిన తర్వాత కడుపునొప్పి, గాలి ఉబ్బరం, ఎసిడిటీ, వాంతులు, విరేచనాలు వంటి ఇబ్బందులు తలెత్తుతాయి. ఈ సమస్యలు రోజువారీ జీవితాన్ని కూడా ప్రభావితం చేసే స్థాయిలో ఉంటాయి. అలాంటి వారికి కూడా పాలు అవసరమయ్యే పోషకాలు అందేలా కొన్ని సహజ ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. రాగిని నానబెట్టి రుబ్బి తీసిన రాగి పాలు, రాగిజావ లేదా రాగి మాల్ట్ వంటి పదార్థాలు శరీరానికి శక్తినిస్తాయి. ఇవి లాక్టోజ్ లేకుండా కూడా పాలు ఇచ్చే పోషణను అందిస్తాయి. అదనంగా, ఓట్ మిల్క్, సోయా పాలు వంటి ప్లాంట్-బేస్డ్ పాలు కూడా మంచి ఆప్షన్లు. ఈ పాలు ప్రత్యామ్నాయాలు కేవలం జీర్ణ సమస్యలు తగ్గించడమే కాకుండా, ప్రోటీన్లు, ఫైబర్, ఖనిజ లవణాలు సమృద్ధిగా అందిస్తాయి. ముఖ్యంగా సోయా పాలు కేల్షియం, ఐరన్, విటమిన్ డి తో నిండి ఉండి ఎముకల బలాన్ని పెంచుతాయి. ఓట్ మిల్క్ మాత్రం హార్ట్ హెల్త్‌కి మంచి మిత్రుడు, అలాగే కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ ఉన్నవారు ఆహారంలో ఆకుకూరలు, చేపలు, బోన్ సూప్ లాంటి కేల్షియం సమృద్ధి ఆహారాలను చేర్చుకోవడం మంచిది. ఇవి ఎముకలకు బలం ఇవ్వడంతో పాటు మొత్తం శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. పాలు తాగకపోయినా సరే, ఈ సహజ ఆహార మార్పులతో ఆరోగ్యంగా జీవించవచ్చు.

## ఎబిసి జ్యూస్.. ఆరోగ్యానికి అద్భుత సూత్రం

ఎబిసి జ్యూస్ యాపిల్, బీట్‌రూట్, క్యారెట్‌ల మిశ్రమంతో తయారైన ఈ జ్యూస్ ఆరోగ్య ప్రియులకు వరం. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో తాగితే శరీరంలోని వ్యర్థాలు తొలగిపోతాయి. రక్తం లో హిమోగ్లోబిన్ స్థాయిలు పెరిగి, రక్తప్రవాహం మెరుగుపడుతుంది. ఈ జ్యూస్‌లో కేలరీలు తక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునేవారికి ఇది గొప్ప ఎంపిక. 100 మి.లీ. జ్యూస్‌లో 45-50 కేలరీలు, 10-12 గ్రా. కార్బోహైడ్రేట్లు, 0.5 గ్రా. ప్రొటీన్




లభిస్తాయి. షుగర్ సహజంగా లభించేందుకు రుచికరమైన ఈ డ్రింక్ శక్తిని అందిస్తుంది. రోజంతా చురుకుగా ఉండేందుకు ఇది సహాయపడుతుంది. ఎబిసి జ్యూస్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది మరియు గట్ ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. బీట్‌రూట్‌లోని నైట్రేట్లు రక్తనాళాలను సడలించి, రక్తపోటును నియంత్రిస్తాయి. క్యారెట్‌లోని బీటా-కెరోటిన్ కంటి ఆరోగ్యాన్ని, చర్మఆరోగ్యాన్ని రక్షిస్తుంది. యాపిల్‌లోని ఫైబర్ జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఈ జ్యూస్ చర్మాన్ని యవ్వనంగా, మెరిసేలా చేస్తుంది. రోజువారీ డైట్‌లో భాగంగా చేర్చుకుంటే శరీరం లోపల, బయట శుభ్రంగా మారుతుంది. రుచికరమైన ఈ డ్రింక్‌ను ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు. ఆరోగ్యకరమైన జీవనశైలికి ఎబిసి జ్యూస్ ఒక చక్కటి అలవాటు!

వుదయం





# సినిమా



## ఇలాంటివి చేస్తారని ఇంటర్వ్యూలకి రావాలంటేనే భయమేస్తుంది

నేషనల్ క్రష్ రష్మిక ఇటీవల 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమాతో ప్రేక్షకులను కన్నీరు పెట్టుకునేలా చేసింది.ఆమె నటనకు అమ్మాయిలతో పాటు సినీ సెలబ్రిటీలు సైతం ఫిదా అయిపోయారు. కానీ గత కొద్ది రోజులుగా ఆమెను నెటిజన్లు దారుణంగా ట్రోల్స్ చేస్తున్నారు. ఇటీవల చేసిన కామెంట్స్ కాస్త వివాదాస్పదమవ్వగా.. అమ్మడుని ఆడేసుకుంటున్నారు. అసలేం జరిగిందంటే.. రష్మిక 'ది గర్ల్ ఫ్రెండ్' మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా జగపతి బాబు హోస్ట్ చేస్తున్న జయమ్ము నిశ్చయమ్ము టాక్ షోలో పాల్గొని పలు కామెంట్లు చేసింది. కానీ ఇందులో మరీ ముఖ్యంగా.. అబ్బాయిలకు పీరియడ్స్ వస్తే ఆ బాధ వాళ్లకు తెలిసేది అని చెప్పింది. ఇక వాటిని కాస్త తప్పుగా అర్థం చేసుకున్న జనాలు ఫైర్ అవుతున్నారు. మగవాళ్లు ఎంత కష్టపడుతున్నారో చూడు.. కుటుంబాన్ని మొత్తం పోషించేది మగవారే అని మండిపడుతున్నారు. అలాంటిది మగవారిని చులకనగా మాట్లాడుతావా? అని తిడుతున్నారు. తాజాగా, ఈ విషయంపై రష్మిక స్పందిస్తూ.. "నేను అందుకే ఇంటర్వ్యూలకు రాను. ఒకవేళ వస్తే ఏదో ఒకటి అడుగుతారు. ఆ ప్రశ్నలకు నేను చెప్పిన సమాధానాలను తప్పుగా అర్థం చేసుకుని నా మీద ట్రోల్స్ చేస్తారు. ఇటీవల మగవారికి పీరియడ్స్ రావాలన్న ఉద్దేశం వేరు. కానీ వాళ్లు అర్థం చేసుకున్నది వేరే. నా కామెంట్స్‌ను కొందరు తప్పుగా ప్రచారం చేస్తున్నారు. కానీ ఎలాంటి దురుద్దేశం లేదు. ఇలాంటివి చూసినప్పుడు ఇంటర్వ్యూలకు రావాలంటేనే భయం వేస్తోంది" అని చెప్పుకొచ్చింది. కాగా.. రష్మిక త్వరలో 'మైసా' అనే పాన్ ఇండియా సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.



## బుచ్చిబాబు మామూలోడు కాదు..

టాలీవుడ్ కొత్త దర్శకుడు బుచ్చిబాబు గురించి తెలియని వారు ఉండరు. ఉప్పెన సినిమాతో 2021 లోనే సినిమా తీసి బంపర్ హిట్ అందుకున్నారు బుచ్చిబాబు. తొలి సినిమాతోనే ఇండస్ట్రీని షేక్ చేశారు. అయితే అలాంటి బుచ్చిబాబుకు మరో బంపర్ ఆఫర్ తగిలినట్లు టాలీవుడ్ సర్కిల్స్ లో చర్చ జరుగుతోంది. బాలీవుడ్ కింగ్ షారూఖ్ ఖాన్ తో సినిమా చేసే అవకాశం దర్శకుడు బుచ్చిబాబుకు వచ్చిందట. అది కూడా మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ లో ఈ సినిమా రాబోతున్నట్లు ఓ న్యూస్ వైరల్ గా మారింది.దీంతో బుచ్చి బాబుకు బంపర్ ఆఫర్ తగిలినట్లు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. అయితే ప్రస్తుతం రాంచరణ్ తో పెద్ది సినిమా చేస్తున్నాడు బుచ్చిబాబు. ఈ సినిమా 2026 మార్చిలో రిలీజ్ కానుంది. ఈ సినిమా రిలీజ్ అయిన తర్వాత మంచి టాక్ తెచ్చుకుంటే, బుచ్చిబాబు తలరాత



మారనుందట. షారూఖ్ ఖాన్ తో సినిమా చేసే అవకాశాన్ని దక్కించుకోబోతున్నాడట. ఈ దిశగా మైత్రి మూవీ మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు కథనాలు వస్తున్నాయి. ఇప్పటికే రామ్ చరణ్, బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ నటిస్తున్న పెద్ది సినిమా నుంచి రిలీజ్ అయిన చికిరి చికిరి పాటకు సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ పాటకు అందరూ రీల్స్ కూడా చేస్తున్నారు. దీంతో పెద్ది సినిమా బంపర్ హిట్ అవుతుందని అంటున్నారు. అదే జరిగితే, బుచ్చిబాబు నక్కతోక తొక్కినట్లే అని అంటున్నారు.




## డివైన్ మూవీగా 'అనంత'

టాలీవుడ్ అగ్ర నటుడు జగపతిబాబు అలాగే సుహాసిని ప్రధాన పాత్రల్లో చేసిన డివైన్ ఫిలిం అనంత. పుట్టపర్తి సాయిబాబా ప్రేమతత్వం నేపథ్యంలో ఈ సినిమా వస్తోంది. దర్శకుడు సురేష్ కృష్ణ రూపొందించిన ఈ సినిమాను ఇన్నర్ వ్యూ బ్యానర్ పై గిరీష్ కృష్ణమూర్తి నిర్మించారు. అయితే, తాజాగా ఈ సినిమా ఆడియో అలాగే టీజర్ లాంచ్ జరిగింది. ఈ సందర్భంగా దర్శకుడు సురేష్ కృష్ణ మాట్లాడారు. ఒకరోజు గిరీష్ కృష్ణమూర్తి తనకు ఫోన్ చేశారన్నారు. బాబా గారి జీవితం పై సినిమా చేయాలని చెప్పినట్లు గుర్తు చేశారు. బాబా గారి శత జయంతి సందర్భంగా ఈ సినిమా చేయాలని కోరినట్లు తెలిపారు. దాంతో మంచి స్క్రిప్ట్ రెడీ చేసినట్లు వెల్లడించారు. భాష సినిమా లాంటి కమర్షియల్ స్క్రిప్ట్ వచ్చిందని వివరించారు. బాబా గారి గురించి ఒక బయోపిక్ చేయాలనుకున్నప్పుడు ఆయన ఆశ్రమంకు కూడా వెళ్లినట్లు గుర్తు చేశారు. దాంతో మంచి స్క్రిప్ట్ వచ్చిందని తెలిపారు. ఈ సినిమా రిలీజ్ అయిన తర్వాత బాబా గారి ప్రేమ తత్వం మరింత మందికి చేరువవుతుందని కూడా ఈ సందర్భంగా వెల్లడించారు దర్శకులు సురేష్ కృష్ణ. అటు తమ్మారెడ్డి భరద్వాజ్ మాట్లాడుతూ, సాయిబాబా తనను నమ్మిన వాళ్లందరినీ ప్రేమించాడని తెలిపారు. ఈ సినిమా కూడా అందరూ చూడాలని, చూస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. రామ జోగయ్య శాస్త్రి మాట్లాడుతూ, ఈ సినిమా ద్వారా బాబా ప్రేమ సందేశం చాలామందికి చేరువవుతుందని వివరించారు. ఇంత మంచి ప్రాజెక్టులో ఒక ముఖ్యమైన పాట రాసే అవకాశం తనకు రావడం అదృష్టం అని భావిస్తున్నట్లు స్పష్టం చేశారు. బాబా గారి శతజయంతి ఉత్సవాల సందర్భంగా తీసిన ఈ సినిమా తప్పకుండా అందరికీ నచ్చుతుందన్నారు.

## ఆకట్టుకుంటోన్న 'రాజు వెడ్స్ రాంబాయి' ట్రైలర్




'విరాట పర్వం' ఫేమ్ దర్శకుడు వేణు ఉడుగుల నిర్మాతగా.. తన సొంత ప్రొడక్షన్ హౌస్‌లో చేస్తున్న లేటెస్ట్ మూవీ 'రాజు వెడ్స్ రాంబాయి'. 15 ఏళ్ళ క్రితం వరంగల్-ఖమ్మం సరిహద్దు గ్రామాల్లో జరిగిన నిజమైన ప్రేమ కథ ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రం నుంచి తాజాగా ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. ట్రైలర్ గమనించినట్లయితే.. ఎలాంటి కల్మషం లేని ఇద్దరు ప్రేమికుల కథగా ఇది తెలుస్తుంది. సున్నితమైన హాస్యం, మనసును తడిపే ప్రేమ, ఆలోచింపజేసే మాటలు, గుర్తుండిపోయే పాత్రలతో ట్రైలర్ అంతా ఆసక్తికరంగా సాగింది. ట్రైలర్‌లోనే దాదాపు కథ మొత్తం చెప్పారు దర్శక నిర్మాతలు. చాలా సున్నితమైన కథాంశాన్ని ఇందులో చూపించబోతున్నట్లు ట్రైలర్‌తోనే హింట్ ఇచ్చేశారు దర్శక. ఇక క్లైమాక్స్ అయితే గుండెలకు హత్తుకునేలా ఉండబోతుందని తెలుస్తుంది. కాగా.. సాయిలు కంపాటి దర్శకత్వంలో అఖిల్, తేజస్వి రావ్ జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని దోలముఖి సబాల్టర్న్ ఫిల్మ్స్, మాన్సూన్స్ టేల్స్ బ్యానర్లపై రాహుల్ మోపిదేవి నిర్మించారు. శివాజీ రాజా, చైతు జొన్నలగడ్డ, అనిత చౌదరి, కవిత శ్రీరంగం తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీ నవంబర్ 21న విడుదల కాబోతుంది.


## సినిమాపై కాన్ఫిడెంట్‌గా ఉన్నాం

విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటిస్తున్న 'సంతాన ప్రాప్తిరస్తు' మూవీ భారీ అంచనాల మధ్య రేపు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. సంజీవ్ రెడ్డి దర్శకత్వంలో మధుర ఎంటర్‌టైన్మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. రిలీజ్ సందర్భంగా తాజాగా మీడియాతో ముచ్చటించి మరిన్ని ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకున్నారు. నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఏ సినిమా చేసినా అందులో పర్పస్ ఉండాలని కోరుకునే దర్శక నిర్మాతను నేను. సినిమాలో వినోదంతో పాటు ఒక చిన్న మెసేజ్ ఏదైనా ఉండాలని ప్రయత్నిస్తాను. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను కూడా అలాగే ఫన్, మెసేజ్‌తో నిజాయితీగా ప్రయత్నం చేశాం. ఈ సినిమాకు ప్రీమియర్స్ ద్వారా వస్తున్న రెస్పాన్స్‌తో సంతృప్తిగా ఉన్నాం. ఇదే రెస్పాన్స్ రేపు థియేట్రికల్‌గా వస్తే ఇంకా సంతోషిస్తాం. సినిమా విజయంపై మా టీమ్ అంతా కాన్ఫిడెంట్‌గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో మంచి రిలీజ్‌తో పాటు కొన్ని సౌత్ స్టేట్స్‌లోనూ సినిమా విడుదలవుతోంది. మన దగ్గర వచ్చే టాక్ ను బట్టి పాన్ ఇండియా స్థాయిలో సినిమాకు డిమాండ్ వస్తుందని నమ్ముతున్నాం. యూఎస్‌లో నెంబరాఫ్ లొకేషన్స్ దొరికాయి. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ విశ్వప్రసాద్ యూఎస్‌లో రిలీజ్ చేస్తున్నారు. ఫ్యామిలీతో కలిసి మా సినిమాను ఎంజాయ్ చేయొచ్చు.. నిజాయితీగా మేము చేసిన ప్రయత్నాన్ని క్రిటిక్స్ కూడా సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాం. సినిమా రిలీజ్ తర్వాత థియేటర్స్ విజిట్, సక్సెస్ టూర్స్ ప్లాన్ చేస్తున్నాం' అన్నారు.



హీరో విక్రాంత్ మాట్లాడుతూ.. 'సంతాన ప్రాప్తిరస్తు స్క్రిప్ట్.. స్పెర్మ్ కౌంట్ తక్కువగా ఉండే హీరో కథ. మన తెలుగు ఆడియెన్స్‌కు నచ్చుతుందా అనే సందేహం ఉండేది. అయితే స్క్రిప్ట్ కంప్లీట్‌గా చదివాక ఎక్కడా లైన్ క్రాస్ కాకుండా, అసభ్యత లేకుండా చిన్నపిల్లల నుంచి పెద్ద వాళ్ల వరకు అందరూ చూసేలా కథ ఉంది. దాంతో ఈ సినిమా అందరికీ నచ్చుతుందనే నమ్మకం కలిగింది. పెద్ద హీరోలు ఇలాంటి మూవీస్ చేయరు. వారికి ఇమేజ్ అడ్డు వస్తుంది. నాలాంటి కొత్త వాళ్లే ఇలాంటి డిఫరెంట్ ప్రయత్నాలు చేయాలి. పైగా కొత్త జానర్, కొత్త కథలు ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. నాలాంటి కొత్త హీరోలు రెగ్యులర్ ఫార్మేట్ మూవీస్ చేస్తే ఎవరికీ నచ్చదు. డిఫరెంట్ మూవీస్ చేయాలి, అందరికీ రిలేట్ అయ్యేలా ఉండాలి అనుకున్నా. 'సంతాన ప్రాప్తిరస్తు'లో కథ ఇన్ ఫెర్టిలిటీ అనే ఒక సెన్సిటివ్ ఇష్యూను తీసుకుని దానికి ఎంటర్‌టైన్మెంట్ యాడ్ చేశాం. సినిమా మూడొంతులు ఎంటర్‌టైన్మెంట్‌తో సాగుతుంది. చివరలో మంచి ఎమోషన్‌తో, మెసేజ్‌తో ఆడియన్స్ థియేటర్స్ నుంచి బయటకు వెళ్తారు' అని చెప్పుకొచ్చాడు.

## ఫ్లాపుల ప్రవాహానికి బ్రేక్ పడుతుందా!



ఏడేళ్ల క్రితం మహానటి చూశాక కీర్తి సురేష్ రేంజ్ ఎక్కడికో వెళ్ళిపోతుందని అందరూ అనుకున్నారు. అందులో నటనని మరో హీరోయిన్ ఎవరూ మ్యాచ్ చేయలేరన్నది వాస్తవం. అంత ఫేమ్ తెచ్చుకున్న కీర్తి ఆ తర్వాత మహేష్ బాబు లాంటి స్టార్ హీరోతో నటించినా ఆశించిన ఫలితం అందుకోలేకపోయింది. నితిన్ లాంటి టయర్ 2 హీరోలతో నటించినా మిస్ ఇండియా అంటూ తను మాత్రమే ఉండే టైటిల్ రోల్స్ చేసినా అన్నీ దారుణంగా పోయాయి. ఇప్పుడు నెలాఖరు నవంబర్ 28 రివాల్వర్ రీటాగా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఇది చాలా ఆలస్యమై వాయిదాల మీద వాయిదాలు పడుతూ ఇప్పటికి మోక్షం దక్కించుకుంది. తాజాగా రిలీజ్ చేసిన ట్రైలర్ కథేంటో చెప్పేశారు. ఒక పెద్ద మాఫియా డాన్ (సునీల్) తండ్రి కనిపించకుండా పోతాడు. అతన్ని ఎవరో కిడ్నాప్ చేశారని అందరూ భావిస్తుండగా రీటా (కీర్తి సురేష్) ఇంట్లో శవమై ఉంటాడు. ఈ విషయం బయటికి పొక్కకుండా కుటుంబం మొత్తం చాలా జాగ్రత్త పడుతుంది. తల్లి (రాధికా) సహాయంతో శవం మాయం చేయాలని ప్లాన్ చేసుకుంటుంది రీటా. ఇంకోపక్క నాన్న ఏమయ్యాడో తెలియక సదరు డాన్ పిచ్చిపట్టిన వాడిలా అనుమానం వచ్చిన వాడినల్లా చంపుకుంటూ పోతాడు. చివరికి ఏమయ్యిందనేది తెరమీద చూడమంటున్నారు దర్శకుడు జెకె చంద్రు. టేకింగ్ గట్రా చూస్తుంటే మరీ కొత్తగా ఏం లేదు. నయనతార కోకో కోకిలతో మొదలుపెట్టి తరుణ్ భాస్కర్ కీడా కోలా దాకా ఇలాంటి డార్క్ కామెడీ సినిమాలు చూసిన జనాలకు రివాల్వర్ రీటా అంత కొత్తగా ఏం చూపిస్తుందో చూడాలి.

## ఎలాంటి సమాజంలో జీవిస్తున్నామో ఇప్పుడే అర్థమైంది..

షార్ట్ ఫిలిమ్స్ ద్వారా ఫుల్ పాపులారిటీ దక్కించుకుని నటనపై ఆసక్తితో హీరోయిన్‌గా ఇండస్ట్రీలో కొనసాగుతోంది చాందినీ చౌదరి. 'కలర్ ఫోటో' చిత్రంలో వచ్చి మొదటి సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. అప్పటినుంచి పలు చిత్రాల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రస్తుతం 'సంతాన ప్రాప్తిరస్తు' సినిమాతో బిజీగా ఉంది. ఈ మూవీ నేడు గ్రాండ్‌గా విడుదలై.. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇదిలా ఉంటే.. తాజాగా, చాందినీ చౌదరి సోషల్ మీడియా ద్వారా ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. ఓ కార్ షోరూం వద్ద కొంద రు వీధి కుక్క లను పట్టుకుని తీసుకువెళుతున్నారు. అయితే ఆ కుక్కను బంధించి ట్రాలీలో ఎక్కిస్తున్న క్రమంలో దాన్ని కింద నుంచి పైకి విసురుతున్నట్లుగా ఉంది. అందులో పట్టకపోవడంతో కుక్క కిందపడిపోతుంది. బ్రతికి ఉన్న కుక్కను వస్తువులా ట్రీట్ చేస్తూ నిర్లక్ష్యంగా దాన్ని పైకి విసరడం చేస్తున్న వీడియోను షేర్ చేస్తూ ఫైర్ అయింది. "నోరులేని జీవాల పట్ల ఇంతటి అమానుషమా. అవి కూడా మనలాగే ప్రాణులనే విషయాన్ని చాలామంది మర్చిపోయారు. వాటిని అలా విసరడం ఎంత ఘోరమైన చర్య. వాటికి హాని కలుగుతుందనే కనీస ఆలోచన లేకుండా విచక్షణా రహితంగా ప్రవర్తిస్తున్నారు. కనీసం జంతువుల పట్ల జాలీ, దయలేని సమాజంలో మనం జీవిస్తున్నాం అని ఈ సంఘటతో అర్థమైంది" అని రాసుకొచ్చింది. ఇక ఈ ఘటన విశాఖపట్నంలోని వరుణ్ మోటార్ ముందు జరిగినట్లు తెలపడంతో పాటు మున్సిపాలిటి అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.



# అయ్యప్ప స్వామి ఆలయంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**-అన్నదాన కార్యక్రమానికి లక్ష రూపాయలు విరాళం అందించిన మాదారపు చంద్రశేఖర్ గుప్తా.**
**-భక్తులు అన్నదానికి చేయుత నివ్వండి. ఆలయ ట్రస్ట్ సింగిరికొండ మాధవ శంకర్ గుప్త.**



అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్న జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు.

నర్సంపేట నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో శుక్రవారం 25 వ మండల పూజ మహోత్సవ రజతోత్సవ వేడుకలలో భాగంగా నిర్వహిస్తున్న మహా అన్నదాన కార్యక్రమం వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. జిల్లా అధ్యక్షులు గోనెల రవీందర్, కార్యదర్శి బూరల సత్యనారాయణ కోశాధికారి ఇరుకు కోటేశ్వర రావు రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవునూరి అంజయ్య హాజరై ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. జిల్లా అధ్యక్షుడు గోనెల రవీందర్ మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా అన్నదాన కార్యక్రమానికి 11 క్వింటాల బియ్యాన్ని అందిస్తున్నట్లు ప్రకటించారు. మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ సభ్యులు, దేవాలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షులు మాదారపు చంద్రశేఖర్ గుప్తా ఒక లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాలలో ట్రస్ట్ అధ్యక్షులు సైఫా సురేష్, కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, ఉపాధ్యక్షులు ఇరుకు కోటేశ్వర్ రావు, నర్సంపేట డివిజన్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గంధం నరేందర్, కోశాధికారి కురంగండ్ల రవి, పబ్బా రమేష్, శ్రీరామ్ కిరణ్, అనంతుల రాంనారాయణ, శ్రీరాముల శంకరయ్య, చకిలం కృష్ణమూర్తి పాలకుర్తి శ్రీనివాస్, వజినపల్లి శ్రీనివాస్, బొద్దుల దివాకర్, తక్కల్లపల్లి యుగంధర్ రావు, బండారిపల్లి చెంచారావు, కోమండ్ల గోపాల్ రావు,గందు రవి, దొడ్డ వేణు, మల్యాల రాజు, మల్యాల ప్రవీణ్, ప్రతాపని శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# బాలల భద్రత భరోసా సెంటర్ లక్ష్యం




జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 14(వుదయం ప్రతినిధి): జిల్లాలో బాలల భద్రత భరోసా సెంటర్ లక్ష్యం అని భరోసా సెంటర్ సహాయకులు ఎం రమ్య తులసి, ఎస్ సుజాత లు అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ లో భరోసా సెంటర్ అందించే సేవలపై వారు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రకాల హింసలకు, వేధింపులకు గురైనప్పుడు భరోసా సేవల కోసం భయపడకుండా భరోసా సెంటర్ కు లేదా 100కు సమాచారం అందించాలని తెలిపారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. అట్లాగే సోషల్ మీడియా, మొబైల్ ఫోన్ దుష్ప్రభావాలు విద్యార్థులపై పడుతున్నాయని, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల్లో విద్య మానసిక ఆరోగ్యం పై వివరిస్తూ విద్య అనేది మన భవిష్యత్తును తీర్చిదిద్దుతుందని అన్నారు. ఈ సందర్భంగా టి సేఫ్ యాప్, భరోసా సెంటర్ సేవలపై గురించి విద్యార్థులకు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దుర్గం గొల్లగూడెం పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



దమ్మపేట నవంబర్ 14 (వుదయం ప్రతినిధి):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దుర్గం గొల్లగూడెం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల, నందు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని సెల్ఫ్ గవర్నమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రారంభంలో భారత తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులు అర్పించారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి.జి. హెచ్. చంద్రకళ, అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠశాల విద్యా బోధనను నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ , అలాగే దమ్మపేట మండల ఎంపీడీవో శ్రీ రవీందర్ రెడ్డి, ప్రత్యేకంగా విచ్చేసి విద్యార్థులకు అమూల్యమైన సూచనలు, సలహాలు అందించారు. సెల్ఫ్ గవర్నమెంట్‌లో ఉపాధ్యాయుల పాత్ర పోషించిన విద్యార్థులను గుర్తించి వారికి బహుమతులు అందజేశారు. అనంతరం పిల్లలందరికీ స్వీట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# బీహార్ ఎన్డీయే విజయం పట్ల మధిరలో బిజెపి నాయకులు సంబరాలు



మదిర,నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణ అధ్యక్షుడు శివరాజ్ సుమంత్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించిన సందర్భంగా బిజెపి నాయకుల ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి మిఠాయి పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ బీహార్ ఎన్నికల్లో ప్రజల అద్భుత తీర్పు మూడ్ ఆఫ్ ది నేషన్ కు ప్రతిబింబం. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ గారు సమర్థ నాయకత్వం, ఎన్డీయే పట్ల నిరంతరం పెరుగుతున్న ప్రజాదరణకు బీహార్ తీర్పు అద్దం పడుతుందని అభివృద్ధి,సంక్షేమంతో దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ప్రధాని మోదీ గారికే తమ మద్దతు అని బీహార్ ప్రజలు మరోసారి స్పష్టం చేశారని అన్నారు. తెలంగాణలో కూడా రాబోయే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం ప్రజల మద్దతుతో ఏర్పడుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మధిర ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి పెరుమాళ్ళపల్లి విజయరాజు,జిల్లా కార్యదర్శులు రామిశెట్టి నాగేశ్వరరావు, కుంచం కృష్ణా రావు , డి వి ఎ న్ సోమేశ్వరరావు,గుండా చంద్రశేఖర్ రెడ్డి, చిలివేరు సాంబశివరావు,పాపట్ల రమేష్, మర్సకట్ల స్వర్ణాకర్, మండల నాయకులు, బియ్యపు రామకృష్ణ,మాదిరాజు సాయిరాం, పగడాల నాగేంద్రబాబు,ఎండిగౌస్ ఉద్దీన్, దోర్నాల దినకర్, దార్ల ప్రభుదాస్,రఘురాం తదితరులు పాల్గొన్నారు.

# జనం మదిలో కాంగ్రెస్ పార్టీ నిదర్శనం నవీన్ యాదవ్ గెలుపు



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 14(వుదయం ప్రతినిధి): జనం మదిలో కాంగ్రెస్ పార్టీ ఉందని దానికి నిదర్శనమే జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు అని అన్నారం గ్రామం మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మంచినీళ్ల దుర్గయ్య అన్నారు శుక్రవారం ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్ అత్యధిక మెజారిటీతో గెలువడానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిదర్శనం అని అన్నారు గతంలో పది సంవత్సరాలు పరిపాలన చేసినటువంటి బిఆరెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఒకటి కూడా నెరవేర్చలేదు అని ఆరోపించారు కాంగ్రెస్ పార్టీ ప్రజల మదిలో ఉండడం వల్ల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు గత రెండు సంవత్సరాల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం గృహలక్ష్మి మరియు మహిళలకు ఫ్రీ బస్ , గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ , రైతు రుణమాఫీ , కొత్త రేషన్ కార్డు, నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ ఇంకెన్నో సంక్షేమ పథకాలు అమలుపరిచి సంక్షేమ పథకాలు బీద ప్రజలకు అందే విధంగా కృషి చేస్తుందని అన్నారు జూబ్లీహిల్స్ లోని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పొందాలనే ఉద్దేశంతోనే ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ ను గెలిపించారని అన్నారు రాబోయే కాలంలో మళ్ళీ ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు జూబ్లీహిల్స్ ఎలెక్షన్లో అత్యధిక మెజారిటీతో గెలిపించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి మంత్రులకు మరియు ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ క్యాడరకు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయస్థాయి అడ్వెంచర్ క్యాంపుకు ఎంపీకైనా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థి



నర్సంపేట నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో బీకాం చదువుతున్న ఎన్ఎస్ఎస్ విభాగానికి చెందిన విద్యార్థి జన్ను శ్రీతేజ అరుణచల్ ప్రదేశ్ లోనీ ధర్మశాల లో జరగబోయే జాతీయ స్థాయి అడ్వెంచర్ క్యాంపుకు ఎంపికైనందుకు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మరియు జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.రాంబాబు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డి. సంధ్య విద్యార్థిని అభినందించారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ కళాశాల పేరును ఉన్నత స్థానంలో ఉంచాలని మిగిలిన వాలంటరీలకు ఆదర్శంగా ఉండి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కాకతీయ యూనివర్సిటీ తరఫున కేవలం ఐదుగురు విద్యార్థులు ఎన్నికయ్యారని అందులో మన కళాశాలకు చెందిన విద్యార్థి ఉండడం గర్వకారణమని మిగిలిన విద్యార్థులు కూడా ఇలాంటి విజయాల పట్ల స్ఫూర్తి పొందాలని వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకొని ముందుకు సాగాలని సూచించారు. అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ, వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎమ్. సోమయ్య, స్టాఫ్ సెక్రటరీ ఎంఎంకె రహిముద్దీన్, ఎన్ సి సి కేర్ టేకర్ డాక్టర్ రాజీరు తదితరులు పాల్గొనారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించుటకు నేటి యువత ముందుకు రావాలి

**-అంబేద్కర్ సంఘం సమావేశం ఆడాహక్ మండల కమిటీ ఎన్నిక.**
**-రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య.**



భూపాలపల్లి ,నవంబర్ 14 (వుదయం ప్రతినిధి):జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నూతనంగా ఏర్పడిన గోరి కొత్తపల్లి మండలం లో అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీని ఏర్పాటు చేయడం కోసం ఏ వై ఎస్ జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్నే యుగంధర్ అధ్యక్షతన సంఘం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య విచ్చేసి మాట్లాడుతూ... రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలను కొనసాగించుటకు నేటి యువత ఎందుకు రావాలన్నారు . అలాగే అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను ఆలోచనలు భావజాలన్ని గ్రామాలలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ ద్వారా అనేక హక్కులను పొందగలుగుతున్నామన్నారు. కుల మతాలకు అతీతంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును రాజ్యాంగంలో కల్పించారని తెలిపారు . సామాన్య మానవుని మొదలుకొని రాష్ట్రపతి తో సహా అత్యున్నత పదవులలో ఉన్నా ఆఅధికారులను, ఇతరులను కులం పేరుతో దూషిస్తూ అవమాన పరుస్తూ దాడులు దౌర్జన్యాలు చేసిన పట్టించుకునే వారు లేరన్నారు . రాష్ట్ర కమిటీ మేరకు అంబేద్కర్ యువజన సంఘాలను గ్రామస్థాయి నుండి బలోపేతం చేస్తూ దళిత ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలను ఏకం చేయాలని ,రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఆడహక్ కమిటి కన్వీనర్ ఎన్నిక. బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీమైనార్టీ కులాలను చైతన్య పంతులను చేయడానికి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలలో మండల్లో అంబేద్కర్ సంఘాలను బలోపేతం చేయాలని అన్నారు మండల కన్వీనర్ గా ఈర్ల యాకూబ్ బాబు కో కన్వీనర్లు మిద్దెపాక సుమన్, గజ్జి మొగిలి ,రేణికుంట్ల రాజేందర్ , బొమ్మకంటీఅజయ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందనీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య తెలిపారు ఈ సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం . రేగొండ మండల అధ్యక్షులు మైస సంజీవ్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బట్టు శ్రీనివాస్ ఈర్ల రాంబాబు జిల్లా నాయకులు మల్యల సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్పీ జిల్లా అధ్యక్షుడిగా కాసిపేట ఉదయ్ నియామకం

**-జిల్లా ప్రధాన కార్యదర్శిగా చల్ల సాయి కృష్ణ**



పెద్దపల్లి నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాజ్యాధికార పార్టీ పెద్దపల్లి జిల్లా నూతన కమిటీని శుక్రవారం ప్రకటించింది. పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న జారీ చేసిన ఉత్తర్వుల మేరకు,మంథని ఉప్పట్ల గ్రామానికి చెందిన కాసిపేట ఉదయ్ ని జిల్లా అధ్యక్షుడిగా,సుల్తానాబాద్ పట్టణానికి చెందిన చల్ల సాయి కృష్ణను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు పార్టీ ప్రకటించింది. గతంలో తీన్మార్ మల్లన్న టీమ్‌లో జిల్లా ఉపాధ్యక్షుడిగా విస్తృత కార్యక్రమాలు,పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన అనుభవం ఉదయ్‌కి ఉంది. ఆయనకు ఈ కీలక పదవి కట్టబెట్టడం ద్వారా జిల్లాలో పార్టీ కార్యకలాపాలు మరింత ఊపందుకుంటాయని పార్టీ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి. ఈ సందర్భంగా మాట్లాడిన కాసిపేట ఉదయ్,తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన టి.ఆర్.పి వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్నకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రత్యేక కార్యాచరణతో జిల్లాలో పార్టీని ముందుకు తీసుకెళ్తానని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ సత్తా చాటే విధంగా మండల స్థాయి కమిటీలతో పాటు సభలు,సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లపై ఉద్యమిస్తామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులను తెలంగాణ రాజ్యాధికార పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గుండావేణ స్వామి,అడ్లూరి గంగారం,శివ దాస్,పోల్ దాసరి రాజయ్య, పూరెల్ల శ్రీనివాన్ గౌడ్,భూపెల్లి ప్రసాద్,బెజ్జంకి రమేష్,కందికట్ల రమేష్,మారుతి,మురళి, సాయి,ప్రవీణ్,నర్ల శ్రీనివాస్,నర్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# భవాని మెస్ ను ప్రారంభించిన అఖిలపక్షం నేతలు అధికారులు

**-అభినందనలు తెలిపిన మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ సభ్యులు.**





మధిర,నవంబర్14(వుదయం ప్రతినిధి): మధిర మార్కెట్ యార్డ్ ఎదురుగా విజయవాడ రోడ్డులో వేములకొండ రాముచే నూతనంగా ఏర్పాటు చేసిన భవాని మెస్ ను శుక్రవారం నాడు మండల అధికారులు వివిధ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్,సిపిఎం,సిపిఐ నేతలతో పాటుగా జర్నలిస్ట్ లు పాల్గొన్నారు. కొత్తగా ప్రారంభమైన శ్రీ భవాని మెస్ ప్రజాదరణ పొందాలని కోరుకుంటున్నట్లు నాయకులు తెలిపారు. మెస్ నిర్వాహకులు రాముమాట్లాడుతూ,శుభ్రత,రుచి,నాణ్యత అంశాల్లో ఎలాంటి రాజీ లేకుండా సేవలు అందిస్తామన్నారు. వెజ్,నాన్ వెజ్ వంటకాలతో ప్రత్యేక మెను ఉంటుందన్నారు. కుటుంబ సభ్యులతో రావడానికి అనువైన వాతావరణం ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈకార్యక్రమానికిస్థానికులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# కోర్టు నిర్మాణ భవనం విషయాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



మధిర,నవంబర్ 14,(వుదయం ప్రతినిధి): భవన నిర్మాణంలో తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని వరంగల్ సర్కిల్ క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ మనోహర్, ఈఈ రమాదేవి తెలిపారు. రూ 24 కోట్లతో నిర్మిస్తున్న మధిర కోర్టు భవనముల సముదాయాన్ని గురువారం వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగామ్యాపును పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ అధికారులుభవన నిర్మాణ మ్యాపును,రికార్డులను పరిశీలించారు. నిర్దేశించిన సమయంలో నాణ్యతతో నిర్మించాలని కాంట్రాక్టర్ కు తెలిపారు. క్యూరింగ్ తప్పనిసరిగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ ఖమ్మం సబ్ డివిజన్ డీఈ సూరిబాబు, పద్మావతి సత్తుపల్లి ఏఈఈ ఆర్ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి1 ఈఈ తానేశ్వర్,డీఈఈ శంకర్ రావు, ఏఈఈ రాంబాబు తదితరులు ఉన్నారు.

# శ్రీచైతన్య స్కూల్, మామిల్లగూడెం బ్రాంచ్‌లో ఘనంగా పిల్లల దినోత్సవ వేడుకలు



ఖమ్మం ,నవంబర్ 14 (వుదయం ప్రతినిధి):శ్రీ చైతన్య స్కూల్, మామిల్లగూడెం బ్రాంచ్‌లో పిల్లల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నెహ్రూ గారి చిత్రపటానికి నివాళులు అర్పించి కార్యక్రమాలు ప్రారంభించారు. పిల్లలు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందర్నీ అలరించాయి. ప్రీ ప్రైమరీ విద్యార్థులు ఫ్యాన్సీ డ్రెస్సెస్‌లో అందరినీ ఆకర్షించారు. ప్రైమరీ విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థుల కోసం వివిధ రకాల ఆటలను నిర్వహించగా, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువైన సందేశాలు అందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపాల్ నీరజ, హై స్కూల్ డీన్ ఉమా, ప్రైమరీ ఇన్‌ఛార్జ్ రేణుక, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జ్ గీత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడల్లో యువత రాణించి జాతీయ స్థాయికి ఎదగాలి

**50,000 ఆర్థిక సాయం పిఎసిఎస్ చైర్మన్ జూపల్లి భాస్కరరావు కల్వకుర్తి**



నవంబర్ 14 (వు దయం ప్రతినిధి) కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న అత్యా పత్య క్రీడా పోటీలకు వెల్దండ ఉమ్మడి మండల సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు వ్యక్తిగతంగా 50 వేల రూపాయల నగదు ఆర్థిక సాయాన్ని శుక్రవారం నిర్వాహకులకు అందజేశారు.. ఈనెల 14,15 తేదీలలో ఎనిమిది రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొంటున్నారు. ఈ పోటీల నిర్వహణ, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గాను తనవంతుగా సింగిల్ విండో చైర్మన్ ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, నాయకులు సూర్య ప్రకాష్ రావు, భావండ్ల మధు, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు..

వుదయం

శనివారం, నవంబర్ 15 , 2025

# తపాలా శాఖ కీలక నిర్ణయం

## ♦ ప్రతి గ్రామంలో ఒక బ్యాంకు ఏర్పాటులి

అమరావతి నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): తపాలా శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఒక బ్యాంకు ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. దీని ద్వారా ప్రజలకు బ్యాంకు సేవలు మరింత చేరువ అవుతాయని తపాల శాఖ భావిస్తోంది. పోస్టల్ డిపార్ట్‌మెంట్ స్థాపించబోయేది ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్(ఐపీపీబీ)లు. వీటి ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు తపాల బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురానుంది. ఇప్పటికే పలు పట్టణాల్లోని ప్రధాన పోస్టాఫీసుల్లో, గ్రామాల్లోని సబ్, బ్రాంచి పోస్టాఫీసుల్లో బ్యాంకుల మాదిరి సేవలు అందిస్తోన్న సంగతి తెలిసిందే. అయితే త్వరలోనే వీటిని అన్ని గ్రామాలకు విస్తరించాలని నిర్ణయించుకుంది. అందుకే ప్రతి గ్రామంలో ఒక బ్యాంకు ఏర్పాటు చేసేందుకు రెడీ అయ్యింది. పోస్టాఫీస్ బ్యాంకులో మీకు అకౌంట్ కావాలంటే.. మీరు సమీపంలోని పోస్టాఫీస్‌కు వెళ్లి.. మీ ఆధార్ కార్డ్, మొబైల్ నంబర్ చెప్పి.. రూ.250 చెల్లిస్తే బ్యాంకు తాఖా తెరుస్తారు. ఆ తర్వాత మీకు ఒక క్యూఆర్ కార్డు ఇస్తారు. మీకు అవసరమైనప్పుడు పోస్టాఫీసుకు వెళ్లి ఈ క్యూఆర్ కార్డును వినియోగించి నగదు లావాదేవీలు చేసుకోవచ్చు. దీనిపై మీరు మొబైల్ బ్యాంకింగ్ సేవలు కూడా పొందవచ్చు. ఇందుకోసం మీరు మీ మొబైల్లో.. అకౌంట్ నంబర్, కస్టమర్ ఐడీ, ఫోన్ నంబరు, నాలుగు అంకెల పిన్‌ను ఎంటర్ చేసి.. మొబైల్ బ్యాంకింగ్ సేవలను కూడా పొందవచ్చు. పోస్టల్ బ్యాంకులు అందిస్తోన్న సేవలు. ఐపీపీబీ అనేది పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సేవలందిస్తోన్న ప్రభుత్వ యాజమాన్య పేమెంట్స్ బ్యాంకు. దీనిలో ఖాతా తెరవడం ద్వారా.. మిగత ప్రభుత్వ బ్యాంకుల మాదిరే.. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలను పొందవచ్చు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తోన్న తల్లికి వందనం, వాహన మిత్ర, అన్నదాత సుఖీభవ వంటి సంక్షేమ పథకాలతో పాటుగా డిజిటల్ ఆర్థిక సేవలను కూడా సులభంగా పొందవచ్చు. ఈ బ్యాంకులో ఖాతా తెరవడం ద్వారా డబ్బును జమచేయడం లేదా విత్ డ్రా చేయడం కూడా చేయవచ్చు. అలానే ప్రధాన తపాల శాఖలు, సబ్ పోస్టాఫీసుల్లో రోజుకు రూ.2 లక్షల వరకు అలానే తపాలా కార్యాలయాల్లో రూ.25 వేల వరకు లావాదేవీలు నిర్వహించవచ్చు. అలానే ఈ ఐపీపీబీ అకౌంట్‌ను పోస్టాఫీస్ సేవింగ్స్ ఖాతాకు లింకప్ చేసుకుంటే ఇంటి వద్ద నుంచే అన్న సేవలు పొందవచ్చు. డబ్బులు డ్రా చేసుకోవాలంటే.. మీకు సమీపంలోని పోస్టాఫీసుకు వెళ్లాల్సి ఉంటుంది. ఈ బ్యాంకు ఖాతా ద్వారా మీరు కరెంట్, గ్యాస్, నీటి బిల్లులు చెల్లిండమే కాక.. మొబైల్ రీఛార్జి, డీటీహెచ్ బిల్లు, ఇన్సూరెన్స్ ప్రీమియం కూడా చెల్లించవచ్చు. అదే పింఛన్ తీసుకునే వారు అయితే ప్రతి సంవత్సరం లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాల్సి ఉంటుంది. దీని ద్వారా వేరే బ్యాంకుల్లో ఉన్న నగదును కూడా రోజుకు రూ.10 వేల చొప్పున తీసుకోవచ్చు.

# రాచమల్లు ఆధ్వర్యంలో 9వ రోజురిలే నిరాహార దీక్షలు



ప్రొద్దుటూరు, నవంబర్ 14, (వుదయం ప్రతినిధి): ప్రొద్దుటూరు మున్సిపల్ ఎగ్జిబిషన్ కు సంబంధించి తెలుగుదేశం పార్టీ కి చెందిన గుత్తేదారుడు సుమారు 1 కోటి రూపాయలు ఎగవేసిన నేపథ్యంలో, తిరిగి ఆ డబ్బును మునిసిపల్ ఖజానాకు చెల్లించేవరకు చేస్తున్న దీక్షల్లో భాగంగా శుక్రవారం నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు చౌదూరు మహబూబ్ భాష , మరియు 3 వ వార్డు నాయకుల ఆధ్వర్యంలో కేకే ప్రసాద్ రెడ్డి , ఉమామహేశ్వరెడ్డి, ఎకాంజీ, కిషోర్ , ఓబులేసు, ప్రేమ, శివ , ఆసిఫ్ , రఫీ శుక్రవారం 9వ రోజు మునిసిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షికు సంఘీభావంగా వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డిగ పలువురు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్ సి కమిషన్ సభ్యులు శ్రీపతి బాబుకు ఘన సన్మానం



నాయుడుపేట, నవంబర్ 14, (వుదయంప్రతినిధి):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యులు శ్రీపతి బాబును శుక్రవారం తిరుపతి జిల్లా నాయుడుపేటలో ఘనంగా సత్కరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన నామినేటెడ్ పదవులలో శ్రీపతి బాబును షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా శ్రీపతి బాబు చిన్ననాటి స్నేహితులు మేర్లపాక కిషోర్ కుమార్ శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ శ్రీపతి బాబు విద్యార్థి దశ నుంచే తెలుగుదేశం పార్టీలో పని చేశారని అన్నారు. ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీలో ఎనలేని సేవలు అందిస్తూ పార్టీ అధినేతకు వీర విధేయులుగా ఉన్నారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీలో శ్రీపతి బాబు సేవలను గుర్తించిన అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలకమైన షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యులుగా నియమించడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు శ్రీపతి బాబు అధిరోహించాలని కిషోర్ కుమార్ ఆకాంక్షించారు.

# జిల్లా సహకార అభివృద్ధి కార్యకలాపాలపై సమీక్ష జరిపిన కలెక్టర్ కృతిక శుక్లా



పల్నాడు ,నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): సహకార శాఖ కార్యకలాపాల పై సమీక్షా సమావేశం నిర్వహించిన పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సహకార అభివృద్ధి కమిటి అద్వర్యంలో పలువిషయాలు చర్చించటం జరిగింది. దానిలో బాగంగా బహుళ ప్రయోజన సౌకర్యాల కేంద్రం (ఎంపిఎఫ్సి) గోడౌన్లు, ప్రాథమిక వ్యవసాయ సంఘాలు కంప్యూటరీకరణ, ప్రాథమిక వ్యవసాయ సంఘాలు ద్వారా పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్లు ఏర్పాట్లు, పల్నాడు జిల్లా అభివృద్ధి మరియు ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా కోల్డ్ స్టోరేజీల నిర్మాణం కోసం ప్రతిపాదిత 5 సంవత్సరాల కార్యాచరణ ప్రణాళిక, ప్రధాన మంత్రి జన ఔషధి కేంద్రాల ఏర్పాటు, సాధారణ సేవా కేంద్రాలు మరియు ప్రతి సంఘములో మృత్తిక పరీక్షా కేంద్రముల (సోయిల్ టెస్టింగ్ సెంటర్స్) ఏర్పాటు, ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా పనిచేయడానికి గ్యాస్ ఏజెన్సీ, ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన అమలు, కారుమంచి ప్రాథమిక వ్యవసాయ సంఘ0 ధాన్యం నిల్వ గోడౌన్, బహుళార్ధసాధక సౌకర్యాల సేవా కేంద్రాల గోడౌన్లను, జాతీయ సహకార డేటాబేస్‌లో డేటాను అప్‌లోడ్ చేయడం, వ్యవసాయ మరియు వ్యవసాయేతర రుణాలు, ఆడిట్ స్థితి మరియు శాఖాపరమైన కార్యక్రమాలు పై చర్చించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా సహకార అధికారి ఎం.నాగరాజు, డివిజనల్ కోపరేటివ్ ఆఫీసర్ తిరుపతయ్య, జిల్లా పశుసంవర్ధక మరియు పాడి పరిశ్రమ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వర్ నాయక్, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్.ఈ, పంచాయత్ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, జిల్లా అభివృద్ధి మేనేజర్ (డిడిఎం), నాబార్డ్, గుంటూరు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, జిడిసిసి బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, ఏడి మార్కెటింగ్ మరియు డి.ఆర్.డి.ఏ పిడి ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

# భర్త ఇంటి ముందు భార్య నిరసన



ప్రొద్దుటూరు, నవంబర్ 14, (వుదయం ప్రతినిధి): ప్రొద్దుటూరుకు చెందిన మధు అనే పురుషునికి బద్వేల్ కు చెందిన వెంకట రమణి జూన్ 8వ తేదీన వివాహము పెద్దలు చేశారు. అయితే పెళ్లి అయిన 1 గంటకే ఓ విషయంలో గొడవపడ్డారు. పెద్దల సమక్షంలో పంచాయతీ చేసుకొని అమ్మాయిని తీసుకెళ్తామని చెప్పిన మధు మరియు తల్లిదండ్రులు. ఆరు నెలలు గడుస్తున్న తమ కూతురిని సంసారానికి తీసుకెళ్లలేదని రమణి మరియు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరిచారు. రమణి మరియు తల్లిదండ్రులు, బంధువులు శుక్రవారం మధు ఇంటి దగ్గర మిఠాయించి మాకు న్యాయం చేయాలంటూ నిరసన చేశారు.

# మాజీ మంత్రి ఆదిమూలం కి అందజేసిన కోటి సంతకాల ప్రతులు



కావలి, ,నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): వైసిపి రాష్ట్ర మేధావుల ఫోరం ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు దామిశెట్టి సుధీర్ నాయుడు ఆధ్వర్యంలో కావలిలో కోటి సంతకాల సేకరణ పూర్తి అయినవిషయం విదితమే. శుక్రవారం వైస్సార్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మరియు కావలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కావలి నియోజకవర్గ వైస్సార్సీపీ ఇన్చార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సూచనలతో కావలి పట్టణ 37వ వార్డ్ నందు ప్రభుత్వ మెడికల్ కాలేజిలు ప్రేవేటీకరణ చేయకూడదని, వైఎస్సార్సీపీ రాష్ట్ర మేధావులు ఫోరం ప్రధాకార్యదర్శి దామిశెట్టి సుధీర్ నాయుడు ఆధ్వర్యంలో కోటిసంతకాల సెకరణ పూర్తి చేసి వాటిని మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి సమక్షంలో మాజీ మంత్రి వర్యులు అదిములపు సురేష్ మరియు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేకర్ రెడ్డి లకు అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి, నియోజక మహిళా అధ్యక్షురాలు నందన వనం సీతమ్మ, పట్టణ కార్యదర్శి ఆవుల సురేష్ రెడ్డి, 37వ వార్డ్ వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు

# విశాఖపట్నం సీఐఐ సమ్మిట్ సక్సెస్ పై మంత్రి కందుల దుర్గేష్ హర్షం

## –విశాఖపట్నం సీఐఐ సమ్మిట్ లో టూరిజం స్టాల్ ను సందర్శించి ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్



విశాఖపట్నం నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): విశాఖ సీఐఐ సమ్మిట్ కు అద్భుత స్పందన వచ్చిందని, కూటమి ప్రభుత్వంపై పూర్తి విశ్వాసంతో దాదాపు 70కి పైగా దేశాల నుండి ప్రతినిధులు వచ్చారని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా సీఐఐ సమ్మిట్ సక్సెస్ పై హర్షం వ్యక్తం చేశారు. సీఐఐ సదస్సు ద్వారా విశాఖ, అమరావతి, తిరుపతిలో పర్యాటక రంగంలో పెట్టుబడులు రానున్నాయని, పర్యాటక రంగంలో దాదాపు 100 అవగాహన ఒప్పందాలు చేసుకుంటున్నామని వెల్లడించారు. సీఐఐ సమ్మిట్ లో భాగంగా టూరిజం స్టాల్ ను మంత్రి కందుల దుర్గేష్ సందర్శించి ప్రారంభించారు. ఈ సందర్భంగా టూరిజం స్టాళ్ల వివరాలను స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ ఆమ్రపాలి, టూరిజం అధికారులు మంత్రి దుర్గేష్ కి వివరించారు. రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఏయే పర్యాటక ప్రాంతాలున్నాయో తెలుసుకునేలా టచ్ క్యూయోస్ మెషిన్ ను మంత్రి దుర్గేష్ ప్రారంభించారు. టెక్నాలజీ ద్వారా పర్యాటకులకు అరకు, గండికోట తదితర పర్యాటక గమ్యస్థానాల అనుభవాలను, సాహస పర్యాటక అనుభవాలను అందించే మెషిన్ ను ప్రారంభించారు. లేపాక్షి హస్త కళలు, ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలతో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఏపీ క్రాఫ్ట్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన ఖాదీ వస్త్రాలను పరిశీలించి తయారీ విధానం తెలుసుకున్నారు. అరకు కాఫీని టేస్ట్ చేసి అద్భుతంగా ఉందని ప్రశంసించారు. అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా ప్రమోషన్స్ కల్పిస్తున్నామని వెల్లడించారు. బీన్ బోర్డు నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఇండియన్ ఫస్ట్ రోబోటిక్ కేఫ్ ను పరిశీలించి, రోబో పనితీరు అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ట్రీ టూ బార్ చాక్లెట్, ఇంటర్నేషనల్ చాక్లెట్ సెలూన్, కోకోనట్ కేఫ్ సందర్శించి కొబ్బరితో తయారైన సంబంధిత తిను బండారాలను టేస్ట్ చేసారు. మంగళగిరి, పెడన, వెంకటగిరి, ఉప్పాడ, ధర్మవరం, చీరాల తదితర 34 చేనేత వస్త్రాలను పొందుపరిచిన స్టాల్ సందర్శించారు. విభిన్న పర్యాటక ప్రక్రియలను పరిచయం చేస్తూ అన్ని పర్యాటక విభాగాలను సద్వినియోగం చేసుకుంటున్నామని, అన్ని వర్గాల వారికి అందుబాటులో పర్యాటకం ఉంటుందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. పర్యాటక రంగం బాగుంటే ఆర్థిక పురోభివృద్ధి, ఉపాధి కల్పన, సాంస్కృతిక మార్పిడి జరుగుతుందన్నారు. కైలాసగిరి పై త్రిశూల్ ప్రాజెక్టును త్వరలోనే అందుబాటులో తీసుకొస్తామని, దేశంలోనే అతి పొడవైన గ్లాస్ బ్రిడ్జి ని త్వరలోనే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. గత ప్రభుత్వం పర్యాటక రంగాన్ని కుదేలు చేస్తే తాము తిరిగి పునరుద్ధరిస్తున్నామన్నారు. విశాఖ సిఐఐ సమ్మిట్ పర్యాటక రంగానికి వేలాది కోట్ల పెట్టుబడులు తీసుకొస్తుందని ఆశిస్తున్నమని మంత్రి దుర్గేష్ అన్నారు. గత ప్రభుత్వ తీరుతో నమ్మకం కోల్పోయిన పెట్టుబడిదారుల్లో నమ్మకం కలిగించి పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామన్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదాతో పునరుత్తేజం వచ్చిందని,. నూతన పర్యాటక పాలసీపై ఇన్వెస్టర్స్ ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. త్వరలోనే పర్యాటక రంగం మరింత పురోభివృద్ధి సాధిస్తుందని భావిస్తున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర పర్యాటక రంగానికి కేంద్ర సహకారం, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల ప్రత్యేక శ్రద్ధతో భారీగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు. గడిచిన 15 నెలల కాలంలో పర్యాటక రంగంలో దాదాపు 12 వేల కోట్లు పెట్టుబడులు ఆకర్షించామని వెల్లడించారు. సమ్మిట్ లో భాగంగా మంత్రి దుర్గేష్ కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస్ వర్మలతో పాటు సహచర మంత్రులైన నారా లోకేష్, నాదెండ్ల మనోహర్, అనిత, సవిత, సంధ్యారాణి, భరత్, కొండపల్లి శ్రీనివాస్ తదితరులను కలిశారు.

# వేకనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉద్యోగులకు బీపీ, షుగర్, క్యాన్సర్ పరీక్షలు



అవనిగడ్డ నవంబర్14 (వుదయం ప్రతినిధి): ప్రపంచ డయాబెటిస్ డే సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసినటువంటి అవగాహన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి ఉమారాణి మాట్లాడుతూ విద్యార్థులందరూ భవిష్యత్తులో జీవనశైలి వ్యాధులు బాధపడకుండా ఆహారపు అలవాట్లు శారీరిక వ్యాయామం తప్పనిసరిగా పాటించాలని ఆమె సూచించారు..ఈ సందర్భంగా కళాశాలలోని అధ్యాపకులకు ఆఫీన్ సిబ్బందికి పరీక్షలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో వేకనూరు ప్రాథమిక ఆరోగ్య సూపర్వైజర్ కమ్మిలి తారక రామారావు, ఎం ఎల్ హెచ్ పి ఎం ప్రియాంక, ఏఎన్ఎం పి అరుణ కుమారి, ఆశాలు ఆదిలక్ష్మి, వెంకటలక్ష్మి, విజయ్ కుమారి పాల్గొన్నారు.

# మార్గదర్శి, ప్రణాళికల రూపకర్త నెహ్రూ

## – ఘన నివాళి అర్పించిన కాంగ్రెస్ నేత దేవకుమార్ రెడ్డి



నెల్లూరు ,నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): దేశాభివృద్ధికి బాటలు వేసిన మార్గదర్శి ప్రణాళికల రూపకర్త జవహర్ లాల్ నెహ్రూ అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం నెల్లూరు పట్టణం మద్రాస్ బస్టాండ్ వద్ద నెహ్రూ జయంతి సందర్భం గా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ వారసులుగా ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ దేశ ప్రగతిలో తమదైన ముద్రవేశారన్నారు. దేశం లౌకిక విధానంలో అన్నదమ్ముల కలిసి జీవించేలా నెహ్రూ ప్రోత్సహించారన్నారు. సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ నాయకత్వంలో నెహ్రూ ఆశయాలు కనుగుణంగా కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతుందని, నిరంతరం కాంగ్రెస్ పార్టీ పేదల కన్నీటిని తుడిచేందుకు అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బాల సుధాకర్, ఫయాజ్, సురేష్, కే సంజయ్ కుమార్, సుధీర్, ఇర్ఫాన్ ,మల్లికార్జున్ రెడ్డి, గణేష్ రిజ్వానా, ధనుంజయ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# 30వ సిఐఐ పార్ట్నర్ షిప్ సమ్మిట్ లో విక్కుర్తి శ్రీనివాస్



అవనిగడ్డ నవంబర్14 (వుదయం ప్రతినిధి):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 30వ సిఐఐ పార్ట్నర్ షిప్ సమ్మిట్ లో ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పాల్గొన్నారు. విశాఖపట్నంలో సమ్మిట్ పార్ట్నర్ షిప్ – 2025 ని ఈనెల 14, 15వ తేదీలలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. సుమారు 70 దేశాల నుంచి 4 వేలమంది ప్రముఖ కంపెనీల ప్రతినిధులు, పెట్టుబడిదారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబరిచారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమ్మిట్ లో కూటమి ప్రభుత్వానికి చెందిన మంత్రులు పాల్గొని, పెట్టుబడిదారులకు తాము కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై ఉన్న నమ్మకంతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి వివిధ దేశాల ప్రతినిధులు తరలివస్తున్నట్లు ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాస్ తెలిపారు. పెట్టుబడులు పెట్టడానికి పెద్ద సంఖ్యలో ప్రముఖ కంపెనీల ప్రతినిధులు తరలి వస్తుండడం పట్ల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఇస్రో మాజీ చైర్మన్ ఎస్ సోమనాధన్ ను విక్కుర్తి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన విక్కుర్తి శ్రీనివాస్ అత్యంత ప్రతిష్టాత్మకమైన సమ్మిట్ లో పాల్గొనడంపై నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మృతి చెందిన టీడీపీ క్రియాశీలక సభ్యుని కుటుంబానికి పార్టీ తరపున 5 లక్షల చెక్



ప్రొద్దుటూరు, నవంబర్ 14, (వుదయం ప్రతినిధి): రాజుపాలెం మండలం వెలవలి గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్త మద్దూరు హుస్సేనయ్యకి ఆక్సిడెంట్ అయ్యి ప్రమాదవశాత్తు చనిపోవడం వలన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అభ్యర్థన మేరకు మద్దూరు హుస్సేనయ్య భార్య మద్దూరు లక్ష్మీదేవికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి నుండి అక్షరాల 5 లక్షల రూపాయలు భీమా మంజూరు చేయగా, శుక్రవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో చెక్కును ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఆదేశానుసారం మద్దూరు లక్ష్మీదేవికి 5 లక్షల రూపాయల చెక్కును అందజేసిన టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, వెలవలి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పొన్నపురెడ్డి ప్రతాప్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఈ విషయమై హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ని జీవితాంతం మరవమని తెలిపారు.

# భవిత కేంద్రంలో ఘనంగా బాలల దినోత్సవం



నాగలాపురం, నవంబర్ 14, (వుదయంప్రతినిది):తిరుపతి జిల్లా నాగలాపురం మండల కేంద్రంలో ఉన్న భవిత కేంద్రంలో బాలల దినోత్సవంను ఉపాధ్యాయిని వసంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటపాటలు నిర్వహించి బహుమతులు అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారతదేశ మొదటి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా ఉందన్నారు. జవహర్ లాల్ నెహ్రూకు బాలలు అంటే ఎంతో ఇష్టమని ఈ నేపథ్యంలోనే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవం జరుపుకోవడం సంతోషకరమన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.